S. V. University Oriental Series - No. 19

General Editor : Dr. D. Sridhara Babu, M.A., Ph. D.
Director-in-Charge, S. V. U. O. R. Institute

DESCRIPTIVE CATALOGUE
OF
TELUGU PAPER MANUSCRIPTS

Editors

Dr. K. J. Krishna Moorthy, M.A., Ph.D.,
Reader in Telugu

M. Prabhakara Rao, M.A., B.Lib. Sc.,
Research Assistant in Telugu

SRI VENKATESWARA UNIVERSITY
ORIENTAL RESEARCH INSTITUTE
TIRUPATI
1988

UG3784
R007A04
U.G
3784

యస్. వి. యూనివర్సిటి ఓరియంటల్ సీరీస్-నెం. 19

సాధారణ సంపాదకుడు - డా॥ డి. శ్రీధరబాబు, ఎం. ఏ., పి. హెచ్.డి.,
డైరెక్టర్-ఇన్-చార్జి, యస్.వి.యు. ఓ.ఆర్. ఇన్‌స్టిట్యూట్.

తెలుగు కాగితపు వ్రాతప్రతుల వివరణా సూచిక

సంపాదకులు:

డా॥ కె. జె. కృష్ణమూర్తి, ఎమ్.ఏ., పి.హెచ్.డి.,
రీడర్ ఇన్ తెలుగు

శ్రీ ఎం. ప్రభాకరరావు, ఎమ్. ఏ., బి.లిబ్. ఎస్సీ.,
రీసెర్చ్ అసిస్టెంట్ ఇన్ తెలుగు

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ
ప్రాచ్య పరిశోధన సంస్థ,
తిరుపతి

1988

ప్రథమ ముద్రణ - 1988

ప్రతులు — 1000

© శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము.

తిరుపతి - 517 502

ఆంధ్రప్రదేశ్

This book is printed with the grant in-aid under the Central Government Scheme of Financial Assistance to voluntary organisations, educational institutions, libraries etc., for preservation, listing, cataloging, evaluation, publication of manuscripts.

ముద్రణము

మాస్టర్ ప్రెస్

11, శ్రీరాములవారి ఉత్తరమాడవీథి.

తిరుపతి - 517 507.

విషయానుక్రమణిక

1.	PREFACE	—	Prof. Dr. D. Sridhara Babu
2.	ఉపోద్ఘాతం	—	సంపాదకులు
3.	కృతజ్ఞతలు	—	సంపాదకులు
4.	సంకేతాక్షర వివరణము	—	
5.	అకారాది గ్రంథ సూచిక	—	i—viii
6.	వివరణ సూచిక	—	1_71
7.	అనుబంధము—అముద్రిత గ్రంథ వివరణము		74_164
8.	పట్టిక—1	—	165-172
9.	పట్టిక—2	—	173-174
10.	శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థ ప్రచురణలు		175-178

Tirupati
26-10-1988

Prof. Dr. D. Sridhara Babu.
M. A., Ph. D. (Gottingen, W. Germany)
Professor of Philosophy and
Comparative Religion,
Director-in-Charge,
S. V. U. O. R. Institute.

PREFACE

The Oriental Research Institute, had the Project of bringing out a Descritive catalogues of Manuscripts belonging to our collection, which numbers about 14,000, which include MSS. of four languages Viz., Sanskrit, Telugu, Tamil and Kannada, written in various scripts. The Telugu collection of MSS constitutes an important and vital part of it which is useful for the reseatchers, containing many MSS. of high value. Some of them are unpublished and wait for a masterly handling of resarchers. Some are very precious for the collation work. The collection includes also manuscripts of rare Telugu translations of Sanskrit works, the Telugu prose and poeitcal works of high value dealing with the subjects like Vedantic and different Sastraic traditions, Puranic tales, Mathematics, Astrology, Archery, Medicine etc., One can find the clues of how to refer the descriptive catalogue in the lines written by the editors of this volume of paper MSS. by Dr. K. J. Krishnamoorthy and Sri M. Prabhakara Rao.

This volume was supposed to see the light long back as per schedule but as usual in the case of research publications it became late which is pardonable. The Government of India has provided the necessary funds as a part of its scheme for assisting educational institutions which possess MSS. collections, which kind act we warmly acknowledge,

Further. thanks are due to M/s, Master Press and also to Sriman A. V. Srinivasacharyulu, a former colleague of Oriental Research Institute and Sri T, Anantha Narayana, the present Research Assistant in Sanskrit in our Institute who helped us in many ways for bringing out nicely this volume.

ఉపోద్ఘాతం

శ్లో॥ సంభూష్యం సదపత్యవత్. పరకరాత్ రక్ష్యం చ సుక్షేత్రవత్
సంశోధ్యం వ్రణితాంగవత్, ప్రతిదినం వీక్ష్యం చ సన్మిత్రవత్।
బధ్యం వధ్యవదశ్లథం దృఢగుణైః, స్మర్యం హరేర్నామవత్।
నైవం సీదతి పుస్తకం ఖలు కదాప్యేత ద్గురూణాం వచః॥ 1

ఈ శ్లోకం ఒక తాళపత్రప్రతి చివరలో వ్రాయబడిన ఒక లేఖకుని ప్రార్థన. తాళపత్ర గ్రంథాన్ని ఎలా సంరక్షించుకోవాలో, మన ప్రాచీను లెంతటి జాగ్రత్తను తీసుకొనేవారో ఈ శ్లోకం వివరిస్తోంది.

ఒక లిఖితప్రతిని కన్నబిడ్డవలె అపురూపంగా చూచుకొనవలెను. ప్రియమైన పత్నివలె ఇతరులనుండి రక్షించుకొనవలెను. దెబ్బతగిలిన చేతిని చికిత్సతో జాగ్రత్తగా కాపాడుకొనే విధంగా కాపాడు కొనవలెను. ప్రతిరోజూ చిరునవ్వుతో పలుకరించే మంచి స్నేహితునివలె పరామర్శించ ఒక నేరస్థుని బంధించునట్లుగా గట్టిగా దారంతో కట్టవలెను. అలా రక్షింపబడిన పుస్తకం పేరును హరినామంవలె ఎల్లప్పుడూ జ్ఞాపకముంచుకొనవలెను. అప్పుడే ఒకలిఖితప్రతి నశింపకుండా ఉంటుంది. ఇది మన ప్రాచీనులైన గురువుల ఉపదేశం.

ఆంధ్ర సాహిత్యంలో అధునాతన యుగంలో ఎన్నో గ్రంథాలు ముద్రణ భాగ్యానికి నోచు కొన్నప్పటికీ, అముద్రిత గ్రంథ సంపదయే అత్యధికంగా ఉన్నదని నిశ్చయంగా చెప్పవచ్చు. ఈ అముద్రిత గ్రంథ సంచయం రెండు రూపాలతో కనబడుతున్నది.

1) తాళపత్ర ప్రతులు

2) కాగితపు వ్రాతప్రతులు

తాళపత్రప్రతులు తరతరాలుగా ఒక జాతికి వారసత్వంగా సంక్రమించే తాత ముత్తాతలనాటి నిధినిక్షేపం వంటివి. కాగితపువ్రాతప్రతులు ఆ తాళపత్రప్రతుల మాతృకలకు పుత్రికలు (transcribed copies). అలాగని కాగితపు ప్రతులన్నీ చూచివ్రాసినవేనని చెప్పలేము. కొన్ని మూల

---

1. The wealth of Sanskrit Manuscripts in India and Abroad — Prof. K. T. Pandurangi, Bangalore, 1978. See: Scribe's Appeal (లేఖకప్రార్థనా) Sloka- 5, Page - vii

గ్రంథాలు మౌలికంగా కాగితంపైననే వ్రాయబడినవి ఉన్నాయి. కాగితపు ప్రతులు వచ్చిన తర్వాత కూడా చెదురు మదురుగా తాళపత్రాలపైననే లిఖించేవారూ లేకపోలేదు. సూత్రమున్నపుడు దాని కపవాదం తప్పని సరిగా ఉంటుందికదా!

ఒక తాళపత్రప్రతి మరొక తాళపత్రప్రతికి పుత్రిక కావచ్చు. ఈ పద్ధతి కాగితం వాడుక లోనికి రాకపూర్వం జరుగుతుండేది. ఎప్పుడైతే కాగితం వ్రాతకు ప్రధానోపకరణమయిందో ఆనాటి నుండే, శిథిలమై, ఖిలమైపోతున్న తాళపత్రప్రతులను ఉద్ధరించే నిమిత్తం మాతృకనుచూచి కాగితం పైకిఎత్తి వ్రాయటం ప్రారంభమైనది. దీనినే transcription of manuscripts అంటారు.

ఇలా అనేకానేక తాళపత్ర ప్రతులు పి. పి. బ్రౌన్‌దొరగారి కాలంలో (క్రీ, శ. 1798—1884) కాగితాలపై ఎత్తివ్రాయబడినవి. ఈ బృహత్కార్యానికి ప్రధాన కారకుడు, ప్రేరకుడు తెలుగు భాషపై అభిమానం పెంచుకొని, ఆ భాషోద్ధరణకై తనజీవిత సర్వస్వాన్ని త్యాగంచేసిన ఒకపాశ్చాత్య పండితుడు కావడం ఆశ్చర్యకరమైన అంశమేకాదు; తెలుగుజాతి సర్వదా కృతజ్ఞత చూపవలసిన విషయం.

బ్రౌన్‌దొర చేయించిన మరొక ఘనకార్యం తప్పక స్మరించదగింది. బ్రౌన్‌కంటే పూర్వీకులైన కల్నల్ కాలిన్ మెకంజీ (క్రీ. శ. 1754-1821) కాగితాలపైననే వ్రాయించిన స్థానిక చరిత్రలు (Local Records) కాలక్రమేణ శిథిలమై, పాతబడి సిరారంగు వెలసిపోయి. వాటిని చదవడమే కష్టమైపోతున్న పరిస్థితుల్లో ఇంగ్లండునుండి దిగుమతి చేసిన కాగితాలపై, దేశవాళీ సిరాతో వాటిని ఎత్తి వ్రాయించి జాతికి మహోపకారం చేశారు. దీనినే వ్రాతప్రతుల పునరుద్ధరణ (Restoration of Manuscripts) అంటారు. ఈ సందర్భంలో బ్రౌన్‌దొరవ్రాసిన మాటలనే ఉల్లేఖించడం సముచితంగా ఉంటుంది.

"The Historical Records collected by Mackenzie are chiefly written on flimsy country paper, which the worms are rapidly destroying,, but the country ink, being made with lampblack, never fades. A few volumes are written on English paper, but unluckily, with English ink.. this fades rapidly and the writing in many places is nearly illegible. I therefore caused copies to be made on English paper with country ink. These copies, including many additional papers which I had myself discovered, now fill forty-eight volumes in small quartos of "Local Records."[2]

కాలక్రమేణ తాళపత్రలేఖనం తగ్గిపోయి కాగితపు ప్రతులసంఖ్య పెరగడం ప్రారంభమైంది. ఒకవైపు ప్రతులసంఖ్య పెరిగేకొద్దీ మరోవైపు పాఠాంతరాల సంఖ్యకూడా పెరగసాగింది. ఇది అభ్యుదయపథంలో సంభవించే అనివార్య పరిణామం. పాఠాంతరాలు, అపపాఠాలు, అశుద్ధపాఠాలు,

---

2. Carnatic Chronology — C.P. Brown
Preface, Page - vi, London, 1863

ప్రక్షిప్తాలు, లోపాలు వ్రాయసకాని భ్రమప్రమాదాలవల్ల జరిగినా లేక బుద్ధిపూర్వకంగా చొప్పించ బడినా గ్రంథ పరిష్కరణ కార్యం బహుక్లేశంతో కూడుకొన్నదవుతుంది. బ్రౌన్‌దొర ఈ పరిష్కరణ క్లేశాలన్నీ. సాధక బాధకాలన్నీ స్వయంగా అనుభవించినవాడు.

యాదృశం పుస్తకం దృష్ట్వా తాదృశం లిఖితం మయా।
యది శుద్ధ మశుద్ధం వా మమ దోషో న విద్యతే॥

యాదృశం పుస్తకం దృష్ట్వా తాదృశం లిఖితం మయా।
అబద్ధం వా సుబద్ధం వా మమ దోషో న విద్యతే॥ 3

ఈ శ్లోకంలోని అభిప్రాయాన్నే తెలుగు లేఖకులు ఈ క్రింది పద్యరూపంలో స్వతంత్రంగా మలచుకొన్నారు:

కం॥ ప్రతి జూచి వ్రాసినాడను
అతి శ్రమలు తప్పులన్ని అపశబ్దంబుల్
యతిగణ దోషము లెఱుగను
మతిమంతులు దిద్ది తీర్చి మన్నించరయా।

అని వ్రాయసకాడు తన ఋజువర్తనాన్ని అనూచానంగా గ్రంథాంతంలో వ్రాసినప్పటికీ కంటితోచూచి వ్రాసిన ప్రత్యంతరం ఎంతచక్కని లేఖకుడు వ్రాసినా అది మూలానికి విధేయంగా, అత్యంత సన్నిహితంగా ఉండదనేది సార్వకాలిక సత్యం: అందుచేత ఒక్కొక్క వ్రాయసకాని ప్రతి ఒక్కొక్క ప్రత్యేకతతో, విలక్షణ లక్షణాలతో స్వతంత్ర వ్యక్తిత్వం గలిగివుంటుంది.

కొందరు వ్రాయసకాండ్రు గ్రంథమంతా లిఖించిన తర్వాత పాఠకుల నుదేశించి యిలా వ్రాశారు.

అదృశ్య భావాన్మతివిభ్రమత్వాత్
పదార్థహీనం లిఖితం యదత్ర।
తత్సర్వ మార్యైః పరిశోధనీయం
కోపం న కుర్యాత్ ఖలు లేఖకస్య॥ 4

తెలుగు వ్రాయస కాండ్రు ఈ శ్లోకభావాన్ని యిలా అనువదించుకొన్నారు.

3, 4. The wealth of sanskrit Manuscripts in India and Abroad —
Prof. K. T. Pandurangi, Bangalore, 1978.
See: Scribe's Appeal (లేఖకప్రార్థనా) Page vi, slokas, 2—3.

వ్రాతతప్పు వలన వాచకు లలుగక,
తప్పు గలిగినేని తగిన యెడల
వలయునక్షరములు వర్ణించి దిద్దుడీ!
సుకవులైనవారు సురుచిరముగ.

ఇవికూడా పరిపాటిగా, పరంపరగా వ్రాస్తూ వచ్చిన చర్వితచర్వణమైన విన్నపాలే. చివరికి "కరకృత మపరాధం క్షంతు మర్హంతి సంతః" అని ఒక నమస్కారంచేసి తప్పులు సరిపెట్టుకో మంటుంటారు లేఖకులు. అంతమాత్రంచేత లేఖకుల కష్టనిష్ఠూరాలను వారి వృత్తి, ప్రవృత్తులను కించపరచడం లేదు.

భగ్నపృష్ఠ కటి గ్రీవః స్తబ్ధదృష్టి రధోముఖః।
కష్టేన లిఖితం గ్రంథం యత్నేన పరిపాలయేత్॥

తైలాద్రక్షేత్ జలాద్రక్షేత్ రక్షేత్ శిథిలబంధనాత్।
మూర్ఖహస్తే నదాతవ్యం ఏవం వదతి పుస్తకమ్॥

అవి తమ లేఖన క్లేశాన్ని నివేదించి, లిఖితగ్రంథ విషయమై తీసుకోవలసిన జాగ్రత్తలను పాఠకులకు హెచ్చరించిన లేఖకులు వ్రాతప్రతియొక్క విలువ తెలిపినవారు. అల్పసంతోషులై అనల్ప కార్యాలను నిర్వహించిన ప్రాచీన లేఖకులు పరోపకారపరాయణులని చెప్పవచ్చు.

శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధన సంస్థ స్థాపన—వ్రాతప్రతుల సేకరణ, పునరుద్ధరణలలో మానవల్లి, వేటూరి పండితుల కృషి

భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఒక్కొక్క మహానుభావుడు ఒక్కొక్క మహాకార్యం కోసమే జన్మించినట్లుగా స్పష్టమౌతుంది. ప్రాచీన తాళపత్రప్రతుల సేకరణ, పునరుద్ధరణల్లో ముందంజవేసి దారిచూపినవారు పాశ్చాత్య పండితులైన మెకంజీ, బ్రౌన్‌దొర మొదలైనవారు కాగా వారి అడుగుజాడల్లో నడిచిన దేశీయ పండితులలో కీ॥ శే॥ మానవల్లి రామకృష్ణకవి (క్రీ॥శ॥ 1875-1957), కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రి (క్రీ. శ. 1888—1950) ఈ యిద్దరు మహాపండితులు ఈ ప్రాచ్య పరిశోధన సంస్థ నిర్మాణాభివృద్ధులలో బృహత్తరమైన కృషిచేసి ఉండడం విస్మరింపరాని విషయం.

క్రీ॥ శ॥ 1939 వ సంవత్సరంలో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. సరిగ్గా అదే సంవత్సరం తిరుమల తిరుపతి దేవస్థానాధికారులచే తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధన సంస్థ స్థాపింపబడింది. ఆ మరుసటి సంవత్సరమే (1940) శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మద్రాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో ముప్పదియేండ్లు (1910—40) నిర్వహించిన పండిత పదవినుండి విరమణను పొందగా, తిరుమల తిరుపతి దేవస్థానాధికారులు ఆయనను తిరుపతిలో

క్రొత్తగా స్థాపింపబడిన ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారంలో రీడర్‌పదవిలో పనిచేయటానికి ఆహ్వానించారు. కాని. ఆయనను మొదట తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యవిద్యాకళాశాల (S. V. Oriental College) లో ఆంధ్రోపన్యాసకులుగా నియమితుల్ని చేశారు. ప్రపంచయుద్ధం ప్రకటించబడిన కారణంగా మద్రాసులోని అమూల్యమైన తాళపత్ర గ్రంథాలు ఎక్కడ నష్టమౌతాయోనని ప్రభుత్వంవారు వాటిని తాత్కాలికంగా తిరుపతిలోని సంస్థకు తరలించటం జరిగింది.

శ్రీశాస్త్రిగారు తిరుపతిలోనే పనిచేస్తున్నందువలన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయదలచి, క్రొత్తగా స్థాపింపబడిన తి. తి. దేవస్థాన పుస్తక భాండాగారం కోసం కాగితపు లిఖిత ప్రతుల్ని శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు మొదలైన తమ శిష్యబృందంచేత వ్రాయించి సంస్థలో భద్రపరుప జేశారు, ఈనాటికీ శాస్త్రిగారి శిష్యవర్గం లిఖించిన ఆ కాగితపువ్రాతప్రతులు ఈ సంస్థలో ఉన్నాయి, ఈ కేటలాగు నిర్మాణంలో అవన్నీ సంప్రదించబడినాయి.

ఇది శ్రీ శాస్త్రిగారి నిస్వార్థసేవకు నిదర్శనంగా చెప్పవచ్చు. వారి కార్యదీక్షవల్లనే క్రొత్తగా అనేక తాళపత్ర, కాగితపు వ్రాతప్రతులు కూడా సంపాదింపబడి ఈ గ్రంథాలయానికి చేర్చబడినాయి. శ్రీ శాస్త్రిగారు 1940 నుండి 1950 వరకు ఈ సంస్థలో తెలుగు రీడర్ పదవిలో నియుక్తులై అపారమైన వాఙ్మయసేవ చేశారు. కార్వేటినగరం, శ్రీ కాళహస్తి సంస్థానాలనుండి, చిత్తూరుజిల్లాలోని అనేక గ్రామాలనుండి, ప్రత్యేకవ్యక్తులనుండి. ఎన్నో తాళపత్ర ప్రతులు, కాగితపు వ్రాతప్రతులు. ముద్రిత పుస్తకాలు సంపాదించి ఈ గ్రంథాలయాన్ని అభివృద్ధి పరిచారు. వేలాది రాగిరేకులపై వ్రాయబడిన తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన భాండాగారం అసూర్యంపశ్యగా చీకటిగుహలో పడివుండగా వాటిని వెలుగులోనికి తీసుకువచ్చి పరిశోధక ప్రపంచానికి సంభ్రమాశ్చర్యాలను కల్గించారు. శ్రీ వేంకటేశ్వర మ్యూజియం స్థాపనలో శ్రీ శాస్త్రిగారి కృషి ప్రత్యేకించి పేర్కొనదగినది. వారు తమ ఉద్యోగ కాలంలో ఎన్నో అముద్రితగ్రంథాలు పరిష్కరించి ప్రచురింపజేశారని వేరుగా చెప్పబనిలేదు. శ్రీమాన్ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారు తాళ్ళపాక సంకీర్తనల పరిష్కరణ నిమిత్తం నియమితులై తిరుపతి రావడానికి ప్రోత్సాహకులు వీరే. ఒక్కమాటలో, శ్రీ శాస్త్రిగారే ఒకసంస్థ.

శ్రీ శాస్త్రిగారికంటె ముందుగానే అనగా 1932 నాటికే తిరుపతిలో శ్రీ ప్రయాగదాస్‌జీ మహంత్ వద్ద విద్యాసంబంధమైన శాఖలో ఉద్యోగంచేస్తూ శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు 'తిరుపతి శ్రీ వేంకటేశ్వర' అనే ఆంగ్లమానపత్రికకు సంపాదకత్వం నిర్వహిస్తుండేవారు. 'ఎం. ఆర్. కవి'గా అంతర్జాతీయ విఖ్యాతిని గడించిన బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీమానవల్లివారు. తిరుపతిలో ప్రాచ్య పరిశోధనసంస్థ స్థాపింపబడటంతో అందులో సంస్కృతంలో రీడర్‌గా నియుక్తులైనారు. ప్రాచీన తాళపత్రప్రతుల సేకరణే జీవితధ్యేయంగా గల్గిన మానవల్లివారు సంస్థయొక్క ఆదేశానుసారం అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం (Composite state of Madras) అంతటా పర్యటించి అనేక తాళపత్ర ప్రతులకు కాగితపు వ్రాతప్రతులను సంపాదించారు. ముఖ్యంగా చెంగల్పట్టుజిల్లా. తంద్ర గ్రామంలో మానవల్లివారు సేకరించిన తాళపత్ర ప్రతులకు పుత్రికలైన కాగితపు ప్రతులనేకం ప్రస్తుత

వివరణ సూచికలో ప్రస్తావింపబడి యున్నవి. తాము స్వయంగా సంపాదించిన తాళపత్ర ప్రతులకు కాగితపు ప్రతులు వ్రాయించి సంస్థకు సమర్పించారు మానవల్లిగారు. 1950 లో ప్రచురింపబడిన 'భరతకోశము' అనే నాట్యశాస్త్ర పరిభాషా బృహత్తర నిఘంటువు వీరి కీర్తికి, విద్వత్తుకు విజయ వైజయింతిక.

ఆంధ్ర రాష్ట్రావతరణ — శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయస్థాపన

అవిభక్త మద్రాసురాష్ట్రంనుండి 1953 అక్టోబరు 2 వ తేదీన కర్నూలు రాజధానిగా శ్రీ టంగుటూరు ప్రకాశంపంతులుగారు ముఖ్యమంత్రిగా "ఆంధ్రరాష్ట్రం" అవతరించింది. ఆంధ్ర కేసరి ఆధ్వర్యవంలోనే 1954 ఆగష్టు 5 వ తేదీన తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆవిర్భవించింది.[5] ఆ తర్వాతనే 1955 నవంబరు 1 వ తేదీన హైదరాబాదు రాజధానిగా, నీలం సంజీవ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా, "ఆంధ్రప్రదేశ్" అవతరించింది.

అదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే స్థాపింపబడి నడుపబడుతున్న శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధన సంస్థను ప్రభుత్వం వారి కోరికమేరకు క్రొత్తగా స్థాపింపబడిన విశ్వవిద్యాలయానికి 1956 లో అప్పగించడం జరిగింది. దేవస్థానంవారు విశ్వవిద్యాలయానికి అప్పగించిన అముద్రిత వ్రాతప్రతుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.[6]

క్రమసంఖ్య	భాష	ప్రతులు	ప్రతులసంఖ్య
1.	సంస్కృతము	తాళపత్ర ప్రతులు	8070
2.	సంస్కృతము	కాగితపు వ్రాతప్రతులు	882
3.	తెలుగు	తాళపత్ర ప్రతులు	428
4.	తెలుగు	కాగితపు వ్రాతప్రతులు	111
5.	తమిళము	తాళపత్ర ప్రతులు	1181
		మొత్తం ప్రతుల సంఖ్య —	10,672

---

5. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రారంభోత్సవ సంచిక — 2-9-1954 వ తేదీన ఆంధ్ర ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టరుచే ప్రకటితము, కర్నూలు. ప్రచురణ సంఖ్య.—21

6. An Alphabetical Index of Sanskrit, Telugu, and Tamil Manuscripts (Palm-leaf and paper) Published by the T. T. D., Tirupati, 1956.

మద్రాసు ప్రభుత్వంవారు 1953 లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు వాటాగా, మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం నుండి 21—10—1960 వ తేదీనాడు ఈ క్రింది వ్రాతప్రతులను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థకు పంపడం జరిగింది. ఆ వ్రాతప్రతుల వివరాలివి.

క్రమసంఖ్య	భాష	ప్రతులు	ప్రతులసంఖ్య
1.	తెలుగు	D తాళపత్ర ప్రతులు	1506
2.	తెలుగు	D కాగితపు ప్రతులు	21
3.	తెలుగు	R తాళపత్ర ప్రతులు	763
4.	తెలుగు	R కాగితపు ప్రతులు	1045
		మొత్తం ప్రతుల సంఖ్య	3335

1975 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు హైదరాబాద్‌లో ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించడం జరిగింది. 19—5—1977 వ తేదీన ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ (హైదరాబాద్) వారికి, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థనుండి ఈ క్రింది వ్రాత ప్రతులు బదిలీ చేయబడినవి. 7

క్రమసంఖ్య	భాష	ప్రతులు	ప్రతులసంఖ్య
1.	సంస్కృతము	కాగితపు వ్రాతప్రతులు	333
2.	తెలుగు	R కాగితపు వ్రాతప్రతులు	53
3.	తెలుగు	R 21 D 12 తాళపత్ర ప్రతులు	33
		మొత్తం ప్రతుల సంఖ్య	419

---

7. విజ్ఞాన సరస్వతి (A Querterly Journal of A.P.G.O.M.L.& Research Institute, Hyderabad) vol. I, No. 1, Jan 1984, P-49. పై పత్రికలోని వివరాలు చూచిన పిమ్మట ప్రస్తుత సంపాదకులు కోరిన మేరకు (మాలేఖ—28—12—87) రెండు విడతలుగా 22—2—88, 28—4—88 తేదీలలో 419 వ్రాతప్రతులేవేవియో సమగ్రంగా పట్టికలు పైపు చేయించి పంపిన డైరెక్టర్‌గారు డా॥ వి. వి. యల్. నరసింహారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు.

హైదరాబాదు ప్రభుత్వ సంస్థకు బదిలీ చేయబడిన 333 కాగితపు వ్రాతప్రతుల్లో టి. టి. డి. సంస్థనుండి విశ్వవిద్యాలయానికి వచ్చిన శ్రీమాన్ పరవస్తు వేంకట రంగనాథాచార్యార్యవరగురువుగారి లఘుశబ్దార్థ సర్వస్వమనే 100 సంపుటాలే (Acc. Nos. 4361 to 4460) గాక, టి. టి. డి. అధ్వర్యవంలో సేకరింపబడిన 233 సంస్కృత కాగితపు వ్రాతప్రతులుకూడా ఉండటం విశేషించి గమనింపదగిన అంశం. మద్రాసునుండి తిరుపతికివచ్చిన R. D. నెంబర్లుగల తెలుగు తాళపత్ర, కాగితపు వ్రాతప్రతుల్లో 86 మాత్రమే వారిచే కొనిపోబడినవి.

ఇక, మెకంజీ లోకల్ రికార్డులు 100, మద్రాసునుండి తిరుపతికి వచ్చినట్లు పట్టికలవలన తెలియవస్తున్నది. కాని, అటుపిమ్మట అవి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కైవ్స్ డిపార్టుమెంట్, (హైదరాబాదు) వారికి బదిలీ చేయబడినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుత వివరణ సూచికా నిర్మాణంలో పాటించిన పద్ధతులూ, నియమాలూ

1. 'అల్పారంభః క్షేమకరః' అనే సూక్తిని పాటించి మొట్టమొదట శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థ పుస్తక భాండాగారంలోని తెలుగు కాగితపు వ్రాతప్రతుల వివరణ సూచిక (A Descriptive Catalogue of Telugu Paper Manuscripts ను తయారు చేయడానికి ప్రస్తుత సంపాదకు లిద్దరు 1984 లోనే పూనుకోవడం జరిగింది. 1985 నాటికి ప్రెస్‌కాపీ సిద్ధం చేయబడింది.

2. ఇది 1956 లో తిరుమల తిరుపతి దేవస్థానాధికారుల ఉత్తర్వున శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యశాస్త్రి (క్యూరేటర్) గారిచే తయారు చేయబడి. టి. టి. డి. యాజమాన్యమున ముద్రింపబడిన (An Alphabetical Index of Sanskrit, Telugu and Tamil Manuscripts (Palm leaf and Paper) అనే గ్రంథం (పుటలు 322-326) లోని తెలుగు కాగితపు వ్రాతప్రతులకు వివరణ సూచిక. 1956 తర్వాత విశ్వవిద్యాలయం వారిచే సేకరింపబడిన మరికొన్ని కాగితపు వ్రాతప్రతుల వివరణలు కూడా ఇందులో చేర్చబడినవి.

3. ప్రస్తుత 'వివరణ సూచిక' రెండు భాగాలుగా విభజింపబడింది.

మొదటిభాగము — వ్రాతప్రతుల వివరణ పట్టిక

రెండవభాగము — అనుబంధము.

అముద్రిత గ్రంథ వివరణ.

మొదటిభాగంలో వ్రాతప్రతుల బాహ్యస్వరూపం వివరించబడింది. ఇందులో 22 అంశాలు (columns) ఉన్నాయి. ప్రతి అంశమూ ప్రధానమైనదే. ఇందులో 9 వ అంశం గ్రంథం సమగ్రమో

అసమగ్రమో తెల్పగా' 11 వ అంశం అసలుగ్రంథం ముద్రితమో. అముద్రితమో తెలియబరుస్తుంది. చిట్టచివరిదైన 12 వ అంశం పరిశోధకులకు కరదీపికవంటిది. అందులో కాగితపు ప్రతికి మాతృకయైన తాళపత్రప్రతిసంఖ్య, ఇతరప్రతులు, కవికాలము, దేశము, తల్లి తండ్రులు, కులగోత్రాదులు, ఇతర రచనలు, ప్రస్తుత వ్రాతప్రతికాలము, అది లభించిన స్థలము, ముద్రితగ్రంథమైనచో ముద్రణాలయము పేరు, ముద్రణ సంవత్సరము ఇత్యాది విశేషాలు సాధ్యమైనంతవరకు Additional Particulars క్రింద పొందుపరుపబడినవి.

4. ఇక, రెండవభాగమైన అనుబంధం — అముద్రిత గ్రంథవివరణం. దీనిలో, ఒకగ్రంథ మింత వరకు అముద్రితముగానే ఉండినచో దానియొక్క ప్రారంభాంత్యభాగాలు(Beginning and Ending) గ్రంథాంతగద్య (Colophon) యథాతథంగా ఉద్ధరించి చూపబడినవి. ఈ భాగంలో ప్రతి అముద్రిత వ్రాతప్రతి వివరణ ఒక సంగ్రహ ప్రస్తావనతో సమకూర్చబడింది.

5. ఒక గ్రంథం పెద్దదైతే వివరణకూడా దాని కనుగుణంగా విస్తరించి పేర్కొనబడింది.

ఉదాహరణకు:— i) సి. పి. బ్రౌన్ ఆదేశానుసారం బెల్లంకొండ రాఘవాచార్యులచే 1852 లో వ్రాయబడిన హితోపదేశము టీక (పుటలు—149—152)

ii) కోడూరి వేంకటాచలకవికృత శివరహస్య ఖండము (పుటలు 156-161)

6. అకారాది గ్రంథసూచిక:- ఇది యీగ్రంథానికి 'విషయసూచిక' వంటిది. ఇందులో ప్రతిపేరు' కవిపేరు, ప్రక్రియ, పుటలు అనే నాలుగంశాలు ఉన్నాయి. అకారాదిక్రమంలో ఉండడంవల్ల పరిశోధక పాఠకుడు తాను చూడదలచుకొన్న ప్రతిని, తదనుగుణంగా కవిని, ప్రక్రియను సులువుగా నిర్ణయించుకోగలడు. అటుపిమ్మట ఆప్రక్కనే నాలుగవ అంశంలో రెండుజతలుగా పుటలసంఖ్యలు ఇవ్వబడి ఉన్నాయి. వాటిలో మొదటిజత పుటలు ఆయాప్రతుల బాహ్యస్వరూప వివరణతో కూడు కొన్న ప్రథమభాగానికి (పుటలు 1-71) చెందినవి; రెండవజత పుటలు అముద్రితగ్రంథ వివరణాత్మకమైన ద్వితీయభాగానికి అనగా 'అనుబంధము' (పుటలు 73-164) నకు సంబంధించినవి. కాబట్టి రెండుపిథాలైన ఈ పుటలసంఖ్యల ఆధారంతో ఇందలి రెండు భాగాల్లోనుండి ఆయా ప్రతులనుగూర్చిన వివరాలను సుగమంగా సేకరింప వచ్చును.

7. ఈసంస్థలో ఇంతకుపూర్వం సహాయాంధ్ర పరిశోధకుడుగా ఉద్యోగించిన శ్రీమాన్ ఎ. పి. వెంకట శేషాచార్యులుగారు ఈ కాగితపు వ్రాతప్రతులకు, మద్రాసుప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం వారు ప్రచురించిన కేటలాగుల పద్ధతిలో నమూనా చిట్టాలను తయారుచేసి యున్నారు. కాని, ఆపద్ధతి ఇప్పటికి 'డిస్క్రిప్టివ్ కేటలాగు' లలో పాటింపబడక పోవుటచే, అంతర్జాతీయంగా పేరెన్నికగన్న మదరాసులోని అడయార్ లైబ్రరీ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌వారు ప్రచురించిన కేటలాగులలోని నమూనానుకి ప్రామాణికంగా గ్రహించి తదనుసారంగా పైచిట్టాలతోపాటు.

---

8. అడయార్ లైబ్రరీ (మద్రాసు) వారి కేటలాగుల నమూనాను భారత ప్రభుత్వం కూడా ప్రామాణికమైనదిగా ఆమోదించిందనే విషయం ఈ సందర్భంలో ప్రత్యేకంగా పేర్కొనదగింది.

మరలా ఒకసారి కాగితపు వ్రాతప్రతుల నన్నింటినీ పునః పరిశీలనచేసి, పర్యవేక్షించిన మీదటనే మాచే ఈ వివరణ సూచిక సిద్ధం చేయబడింది.

ముఖ్యసవరణలు

ఈ 'వివరణసూచిక' ముద్రితమవుతున్నప్పుడు ఇందలి కొన్ని పుటల్లో అకారాది అక్షర క్రమంలో కొంత వ్యతిక్రమం (ముందువెనుకల తార్మాఱు) వాటిల్లినది. అయితే ఈ వ్యతిక్రమాల నన్నిటిని గ్రంథంమొదట్లో ఉన్న 'అకారాదిగ్రంథసూచిక'లో సరిచేయడం జరిగింది. ఉదాహరణకు—

ఎ) 14 వ పుటలో — చంద్రరేఖాపరిణయము, చంద్రహాస విలాసము.
12 వ పుటలోని 'కృష్ణాభ్యుదయము' నకు అనంతరమే రావలసివుండగా, పొరపాటున 14 వ పుటలో అచ్చైనాయి. ఈ 'వ్యతిక్రమం' అకారాదిగ్రంథసూచిక'లో సవరింపబడింది.

బి) 32 వ పుటలోని — ప్రసంగరత్నావళి.
28 వ పుటలోని - 'ప్రద్యుమ్నచరిత్రము'నకు పిమ్మట రావలసియున్నది. అలాగే—'భక్త జనపారిజాతము' బాలభాగవతమునకు వెనువెంటనే రావలసియున్నది. 'అకారాదిగ్రంథ సూచిక'లో ఇవి సవరింప బడినవి.

సి) 30 వ పుటలోని - 'భేతాళపంచవింశతి' అదేపుటలో 'భాగవతము'నకు తర్వాత ఉండవలసి యున్నది. ఇదేపుటలో - 'భారతము — విరాటపర్వము' అని అచ్చుకావలసియుండగా 'విరాటపర్వము' అని అచ్చైనది. 'అకారాది గ్రంథ సూచిక'లో ఇది 'భారతము' అని చేర్చి సవరింపబడినది. (చూ.పుట-iv)

డి) ఈ గ్రంథముద్రణ దాదాపు పూర్తిఅవుతూవున్న దశలో మఱికొన్ని కాగితపు వ్రాతప్రతులు లభించడంతో వాటిని చివర చేర్చడం జరిగింది. అవి 149 వ పుటనుండి 164 వ పుటవరకు విస్తరించివున్నాయి. ఈ పుటల్లోని శీర్షికలు (ప్రతులపేర్లు) కూడా వివిధంగా ఉండటంచేత వాటినికూడా 'అకారాదిగ్రంథసూచిక'లో ఆయాచోట్ల సమకూర్చి క్రమబద్ధం చేయటం జరిగింది.

కాబట్టి, పరిశోధకపాఠకులు నిర్దుష్టమైన 'అకారాదిగ్రంథసూచిక' ను తొలుత తిలకించ వలసినదిగా కోరుచున్నాము.

కాగితపు వ్రాతప్రతుల పునరుద్ధరణకై ఈ పరిశోధన సంస్థ పాటిస్తున్న ఆధునిక వైజ్ఞానిక పద్ధతులు

తిరుమల తిరుపతి దేవస్థానం వారినుండి 1956 లో సంస్థ విశ్వవిద్యాలయాధికారుల పర్యవేక్షణ క్రింద వచ్చిన తర్వాత కూడా తాళపత్రప్రతులనుండి కాగితాలపైకి ఎత్తివ్రాసే పద్ధతియే అనుసరింప బడుతూ వచ్చింది. ఈ సంస్థ స్థాపించిన నాటినుండి ఇటీవలి కాలంవరకూ తెలుగు కాగితపు వ్రాత

ప్రతుల్ని తయారుచేసిన వారిలో ప్రముఖులు ఈ సంస్థలో సహాయాంధ్రపరిశోధకులుగా పనిచేసిన శ్రీ పంగనామాల బాలకృష్ణమూర్తి, శ్రీమాన్ ఎ. వి. శ్రీనివాసాచార్యులు, శ్రీమాన్ ఎ. పి. వెంకటశేషాచార్యులు కాగా, సంస్కృత కాగితపు వ్రాతప్రతుల్ని తయారు చేసినవారిలో కీ॥ శే॥ సుస్వరం వెంకటరమణభాస్కర్, కీ॥ శే॥ కడాంబి శ్రీనివాసవరదన్ పేర్కొనదగినవారు.

వ్రాతప్రతుల పునరుద్ధరణ కార్యక్రమంలో ఇటీవలి కాలంవరకు పై పద్ధతియే అనుసరింపబడుతూ వచ్చింది. కాని, ఆధునిక పాశ్చాత్య సాంకేతిక విజ్ఞానం కాలయాపనతో కూడిన ఈచూచి వ్రాతపద్ధతికి స్వస్తిచెప్పింది. మా సంస్థ 1979 లో కాగితపు వ్రాతప్రతుల్ని జిరాక్స్ తీయడానికి కోరెస్ కంపెనీ వారి మాన్యువల్ జిరాక్స్ మిషన్‌ను కొనడం జరిగింది. కాని, అత్యాధునికంగా దేశమంతటా ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్ జిరాక్స్ మిషన్లు వచ్చాయి. ఇది మూలప్రతి చెడిపోకుండా అతిత్వరితంగా నకలుతీస్తుంది. ఈ యంత్రంద్వారా చూచివ్రాత (eye copies) లకు బదులుగా యథాతథమైన నకళ్ళు (true Copies) నిమిషానికి నాల్గైదు తయారవుతున్నాయి. కాలాన్నీ, ధనాన్ని పొదుపుచేసే ఈవిధానమే ఇప్పుడు మిక్కిలి ప్రయోజనకరంగా పరిణమించింది. దీనితో చూచివ్రాతలో సంభవించే పాఠాంతరాల ప్రక్షిప్తాల ప్రమాదం ఖచ్చితంగా నివారింపబడుతోంది. ఇది ఈనాటి గ్రంథపరిష్కర్తలు మిక్కిలి హర్షింపదగిన విషయం.

శాసన పరిశోధనారంగంలో క్రొత్తగా చూచివ్రాసిన శాసనం (eye copied inscription) కంటె శాసన ప్రతిబింబానికే (estampage) ప్రామాణికత్వం ఎక్కువైనట్లు, వ్రాతప్రతుల పరిష్కరణలో, పరిశోధనలో చూచివ్రాసిన ప్రతి (transcribed copy) కంటె యథాతథమైన నకలుకే (xerox Copy) ప్రామాణికత సిద్ధిస్తోంది. దీనినివ్రాతప్రతుల పరిశోధనారంగంలో (Research in Manuscriptology and Textual criticism) క్రమబద్ధమైన ఆధునీకీకరణను సాధించడంలో విజ్ఞానశాస్త్రం వేసిన ముందడుగుగా అభివర్ణించవచ్చు.

ఈ పరిశోధన సంస్థలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారి ఆర్థికసహాయంతో 1986–87వ సంవత్సరంలో మొత్తం 117 కాగితపు వ్రాతప్రతులు జిరాక్స్ చేయింపబడినాయి. అందులో 62 తెలుగు కాగితపు వ్రాతప్రతులు; తక్కినవి 55 సంస్కృత కాగితపు వ్రాతప్రతులు. ఏయే తెలుగు కాగితపు వ్రాతప్రతులు జిరాక్స్ చేయబడినవో ఈ వివరణసూచిక చివరలో పొందుపరచడం జరిగింది.

ప్రస్తుత 'వివరణసూచిక' (Descrptive Catalogue) చివరపట్టిక-1 (పుటలు 165-172)లో

1) చూచివ్రాతప్రతులు (transcribed copies)
2) జిరాక్స్ ప్రతులు (xerox copies)

ఈ రెండింటినీ 'క్రొత్తపాతల మేలుకలయిక'గా పరిశోధకుల సౌకర్యార్థమై వరుసగా ఒకచోట చేర్చి యివ్వడం జరిగింది.

వ్రాతప్రతుల పునరుద్ధరణ (Restoration) లో పరిరక్షణ (Preservation) కూడా ఒక అంతర్భాగం. అందువల్ల గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు అందించిన ఆర్థికసాహాయ్యంతో 1985-86 లలో ఈ సంస్థలోగల కాగితపు వ్రాతప్రతులన్నింటికీ 'రెడ్ బెన్నీక్లాత్‌తో' కవర్లు తయారుచేయించి వ్రాతప్రతుల్ని ధూళి ధూసరితం కాకుండా పరిరక్షించడం జరిగింది.

భవిష్యత్ప్రణాళికలు

వచ్చే సంవత్సరం – అంటే 1989 లో ఈ ప్రాచ్యపరిశోధన సంస్థ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తవుతాయి. తదనుగుణంగా అర్ధశతాబ్ది స్వర్ణోత్సవాలను జరుపుకోవడానికి కావలసిన ఆర్థిక వనరులకోసం ఒకవైపు అన్వేషిస్తూ, మరోవైపు శాశ్వత అభ్యుదయ దృక్పథంతో సర్వతోముఖాభి వృద్ధిని ఆకాంక్షిస్తూ సంస్థ సుదూర భవిష్యత్తులోనికి తొంగిచూస్తున్నది.

పై సువర్ణోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని, ఈ సంస్థలో పనిచేస్తూవున్న పరిశోధక బృందమంతా కలిసి అచిరకాలంలోనే 'అమరకోశమ'నే ప్రసిద్ధిగల 'నామలింగానుశాసననిఘంటువు'కు తాళ్ళపాక తిరువెంగళనాథుడు వ్రాసిన 'గురుబాలప్రబోధిక' వ్యాఖ్యను. అలాగే తెలుగు పరిశోధక బృందంలోని నలువురు కలిసి సి. పి. బ్రౌన్‌దొరగారు, బెల్లంకొండ రాఘవాచార్యులచే వ్రాయించిన 'హితోపదేశము – 'తెలుగుటీక'ను పరిష్కరించి వెలువరించే ప్రయత్నంలో ఉన్నారు.

ఉపసంహారం

ఆధునిక విశ్వవిద్యాలయాల్లోని తెలుగుశాఖల్లో నేడు పరిశోధనలు ముమ్మరంగా జరుగుతున్నా, అముద్రిత గ్రంథాలను పరిష్కరించి, సంశోధితప్రతులు తయారుచేసి, వాటికి పరిశోధనాత్మక పీఠికలువ్రాసి, డాక్టర్ డిగ్రీలు పుచ్చుకొన్నవారిసంఖ్యను వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు.

ఒకప్పుడు మద్రాసు, తంజావూరుల్లోని పుస్తకభాండాగారాలు చాల అముద్రితగ్రంథాలను పరిష్కరింపజేసి ప్రచురిస్తుండేవి. ఇప్పుడాపని విశ్వవిద్యాలయాలు – విశేషించి ఆయా విశ్వవిద్యాలయాల్లోని ప్రాచ్యపరిశోధనసంస్థలు చేయవలసిన కర్తవ్యంగా కనబడుతోంది. ఇటీవలికాలంలో హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీవారు అనేక అముద్రిత గ్రంథాలను పరిష్కరించి ప్రచురిస్తున్నారు.

మా సంస్థకూడా 'గవర్నమెంట్ అఫ్ ఇండియా'వారి ఆర్థికసహాయంతో సంస్కృతంలోను, తెలుగులోను. అనేక అముద్రిత గ్రంథాలను పరిష్కరించి ప్రచురించింది. ఇంతవరకు ముద్రితమైన గ్రంథాలపట్టిక ఈ కేటలాగు చివరలో చేర్చబడింది. అదేవిధంగా ఈ పరిశోధన సంస్థలో పరిష్కరింపబడుతూవున్న గ్రంథాలు ప్రస్తుతం అనేకం ఉన్నాయి.

త్వరలోనే ఈ సంస్థలోని తెలుగు తాళపత్రప్రతులకు కూడా 'వివరణసూచిక' వెలువడబోతున్నదని ఈ సందర్భంలో తెలుపడానికి సంతోషిస్తున్నాము.

శ్లో॥ లేఖనేనాస్య యో జాతః శ్రమో మమ మహత్తరః
తేన ప్రీతో హరి ర్నిత్యం జ్ఞానదోఽస్త్వక్షయం మహత్॥

"శుభం భవతు లేఖకపాఠకయోః"

తిరుపతి,
29–10–'88.

డా॥ కె. జె. కృష్ణమూర్తి
ఎమ్. ప్రభాకరరావు

★

కృతజ్ఞతలు

ఈ తెలుగు కాగితపు వ్రాతప్రతుల వివరణ సూచికను తయారు చేయడానికి మమ్ములను ప్రోత్సహించి, ఒక ప్రామాణిక పద్ధతిని రూపొందించడంలో సహకరించిన మా సంస్థ మాజీ డైరెక్టర్ ఆచార్య డా॥ ఎస్. శంకరనారాయణన్‌గారికి,

ఈ కేటలాగు లిఖితప్రతిని ప్రెస్సుకు ఇచ్చినది మొదలు అనేక దశలలో కల్గిన ఆటంకాలను అధిగమించేటట్లుచేసి, దీని ముద్రణ సత్వరం పూర్తిఅయ్యే విధంగా తగు సూచనలు, సలహాలు ఇవ్వడమేగాక, 'ప్రిఫేస్' వ్రాసి యిచ్చిన మా సంస్థ డైరెక్టర్-ఇన్-ఛార్జి ఆచార్య డా॥ డి. శ్రీధర బాబుగారికి,

ప్రభుత్వ ఉత్తర్వులమేరకు 19–5–1977 వ తేదీన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధనసంస్థ గ్రంథ భాండాగారమునుండి, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీకి కొన్నివ్రాతప్రతులు బదిలీ చేయబడినవి. ప్రకృత వివరణ సూచికాసంపాదకులు 23–12–87 వ తేదీన ఆ వ్రాతప్రతులేవేవియో తెల్పమని లేఖామూలకంగా కోరిన మేరకు 22–2–'88, 18-4-'88 తేదీలలో రెండుదఫాలుగా వ్రాతప్రతుల పట్టికలు టైపుచేయించి పంపిన సహృదయులు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ అండ్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ (హైదరాబాదు) డైరెక్టర్ డా॥ వి. వి. యల్. నరసింహారావుగారికి,

ఈ కేటలాగును తయారుచేస్తున్న కాలంలో ఆవశ్యకమైన వ్రాతప్రతులను, ముద్రిత పుస్తకాలను అందజేసిన మాసంస్థ క్యూరేటర్-కమ్-లైబ్రేరియన్ డా॥ ఎస్. ఆర్. మాతగారికి,

మాసంస్థలో సహాయాంధ్ర పరిశోధకులుగా పనిచేయుచున్న కాలమున ఈ వివరణసూచికకు ప్రాతిపదికగా ఉపయుక్తములైన నమూనా చిట్టాలను (model slips) తొలుత తయారుచేసిన శ్రీమాన్ ఎ. పి. వెంకటశేషాచార్యులు గారికి,

ఈగ్రంథ ప్రచురణ కావశ్యకమైన అనుమతి, ప్రోత్సాహముల నొసగిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాధికారులకు,

ఈ వివరణసూచిక వ్రాతప్రతిని ముద్రణకు ఇచ్చినది మొదలు తమ సొంతపనిగా గ్రహించి, సంయమనంతో కార్యసాఫల్యాన్ని సాధించి, గ్రంథాన్ని ఇంత చక్కగా ముద్రించి యిచ్చిన మాస్టర్ ప్రెస్ అధినేత శ్రీమాన్ ఎ. వి. శ్రీనివాసాచార్యులుగారికి,

సహోద్యోగిగానేగాక, ఈగ్రంథ ముద్రణపర్యంతం చేదోడు వాదోడుగా తనపూర్తి సహాయ సహకారములను అందించిన మిత్రుడు శ్రీ టి. అనంతనారాయణగారికి

కృతజ్ఞతాపూర్వక ధన్యవాదములు.

—సంపాదకులు.

సంకేతాక్షర వివరణము

1.	అము.	—	అముద్రితము.
2.	అసమ.	—	అసమగ్రము.
3.	ఆం. ప్ర. సా. అ.	—	ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ (హైదరాబాదు)
4.	ఆం. వా. సూ.	—	ఆంధ్రవాఙ్మయ సూచిక. (సంపా.) కాశీనాథుని నాగేశ్వరరావు, మద్రాసు, 1929
5.	కా.	—	కాగితపు ప్రతి
6.	చూ.	—	చూడుడు.
7.	తా.	—	తాళపత్రప్రతి
8.	పరి.	—	పరిష్కర్త/పరిష్కరణ
9.	ము.	—	ముద్రితము
10.	సంపా.	—	సంపాదకుడు
11.	సమ.	—	సమగ్రము.
12.	B. G O. M. L.	—	Bulletin of the Government Oriental Manuscripts Library (Madras)
13.	T.	—	Transcribed Copy
14.	XE.		Xerox Copy

అకారాదిగ్రంథసూచిక

క్రమ సంఖ్య	ప్రతి పేరు	కవి పేరు	ప్రక్రియ	పుటలు
1	అంగద రాయబారము	చిదంబర కవి	ప్రబంధము	2-3, 74-75
2	అజాదభక్తోపాఖ్యానము	భట్టిప్రోలు రామచంద్రామాత్య కవి	నిర్వచన కథా కావ్యము	2-3, 75-76
3	అనిరుద్ధ చరిత్రము	కనుపర్తి అబ్బయామాత్యుడు	ప్రబంధము	2-3
4	అన్నమాచార్యచరిత్రము	తాళ్లపాక తిరువేంగళనాథుడు	జీవిత చరిత్ర ద్విపద కావ్యము	2-3
5	అన్యవాద కోలాహలము	శివయోగీంద్రుడు	శతకము	2-3
6	అప్పకవీయము	కాకునూరి అప్పకవి	లక్షణగ్రంథము	2-3
7	అలమేలుమంగావిలాసము	—	యక్షగానము	4-5, 76-78
8	అశ్వశాస్త్రము	—	వచన వైద్య గ్రంథము	4-5, 79
9	అష్టాంగ హృదయము (నిదానస్థానము)	చుండి లింగనార్యుడు	అనువాదము వైద్యగ్రంథము	4-5, 80
10	అష్టాంగ హృదయము (శారీరస్థానము)	"	"	4-5, 81-82
11	అహల్యా విలాసము	ధరణిదేవుల రామయమంత్రి	ప్రబంధము	4-5, 82
12	ఆంధ్ర ప్రయోగ రత్నాకరము	గణపవరపు వేంకటకవి	ఛందోగ్రంథము	4-5, 83-84
13	ఇందుమతీ కల్యాణము	తెనాలి రామభద్రకవి	ప్రబంధము	6-7
14	ఉదయనోదయము	నారన సూరన	"	6-7, 84-85
15	ఉషా పరిణయము	దామెరల అంకభూపాలుడు	"	6-7, 85-86
16	ఐరావత చరిత్రము	అమృతకవి త్రిపురాంతకకవి	"	6-7, 86-87
17	ఔషధ గ్రంథము	—	వైద్యము	8-9, 87-89
18	కవి చింతామణి	వెల్లంకి తాతంభట్టు	మిశ్ర లక్షణ గ్రంథము	8-9, 90

క్రమ సంఖ్య	ప్రతి పేరు	కవి పేరు	ప్రక్రియ	పుటలు
19	కవిజన సంజీవని	ముద్దరాజు రామభద్రకవి	లక్షణ గ్రంథము	8-9
20	కలియావుల కాటమరాజు చరిత్రము	గుజ్జముకొండ భక్తవత్సలుడు	ప్రబంధము	8-9, 91
21	కామందకీయము	జక్కరాజు వేంకటకవి	రాజనీతి	10-11
22	కువలాశ్వ విజయము	బుక్కపట్టణం రాఘవాచార్యుడు	ప్రబంధము	10-11, 92
23	కేదారోపాఖ్యానము	క్రిష్టిపాటి వెంకయకవి	ప్రబంధము వ్రతకథ	10-11, 93
24	కృష్ణాభ్యుదయము	గోటేటి సూరనార్యుడు	ప్రబంధము	12-13, 94
25	చంద్రరేఖాపరిణయము	చేజర్ల గురవరాజకవి	ప్రబంధము	14-15, 98-99
26	చంద్రహాస విలాసము	యాదవామాత్యుడు	"	14-15, 99-100
27	చతుర్వాటికా మాహాత్మ్యము	లింగముగుంట రామకవి	క్షేత్ర మాహాత్మ్య ప్రబంధము	12-13, 95
28	చారు చంద్రోదయము	చెన్నమరాజు చెన్నమరాజు	ప్రబంధము	12-13, 96
29	చిత్రకూట మాహాత్మ్యము	తిరుపుల కవి	యక్షగానము	14-15, 97-98
30	జగన్మోహినీ విలాసము	కేశవరాజు పట్టాభిరామకవి	ప్రబంధము	16-17, 100-101
31	జానకీ రాఘవము	బేతపూడి కృష్ణయామాత్యుడు	"	16-17, 101-102
32	జ్యోతిష సంగ్రహము	—	శాస్త్ర గ్రంథము	16-17, 102-103
33	తంజాపురాన్నదాన మహానాటకము	పురుషోత్తమ దీక్షితుడు	యక్షగానము	16-17
34	తత్త్వసంగ్రహ రామాయణము (అరణ్యకాండ)	అకుండి వేంకటకవి	అనువాదకావ్యము	18-19, 104
35	తత్త్వార్థ దర్పణము	అచ్చి రామానుజాచార్యుడు	విశిష్టాద్వైత వేదాంతము	18-19
			ద్విపద ప్రబంధము	105-106

క్రమ సంఖ్య	ప్రతి పేరు	కవి పేరు	ప్రక్రియ	పుటలు
36	తారకబ్రహ్మరాజీయము	చింతలపూడి ఎల్లనార్యుడు	వేదాంత ప్రబంధము	18-19, 107
37	తారకబ్రహ్మరాజీయము	,,	,,	20-21, 108
38	తాళ్లపాక సంకీర్తనలు	తాళ్లపాక అన్నమాచార్యాది కవులు	పాటలు	20-21, 108
39	తిరుప్పావు తనియన్	పిళ్లైలోకాచార్యులు	ద్రావిడ ప్రబంధము	20-21, 109
40	దివ్యప్రబంధకోశము	—	ద్రావిడాంధ్ర నిఘంటువు	152-154
41	దేశ్యనామార్థకోశము	హయణం కృష్ణయ్య	పద్య నిఘంటువు	20-21, 109-110
42	ద్రౌపదీ పరిణయము	తిరుమలరాజు సూరపరాజు	ప్రబంధము	22-23, 111
43	ధనుర్విద్యా విలాసము	అకలంకము కృష్ణమాచార్యుడు	ధనుశ్శాస్త్రము	22-23
44	ధర్మగుప్తాభ్యుదయము	కాశీనాథుని వీరదేశికుడు	వ్రతకథా ప్రబంధము	22-23, 112
45	నరపింగళి (శకున) శాస్త్రము	తిప్పన సిద్ధాంతి	శకున శాస్త్ర గ్రంథము	24-25, 113
46	నలచరిత్ర	—	ద్విపద కావ్యము	24-25, 114
47	పంచతంత్ర కథలు	—	కథావాఙ్మయం	154-156
48	పంచాక్షరం	—	వేదాంత వచనము	24-25, 115
49	పతివ్రతల చరిత్రము	—	ద్విపద కథాకావ్యము	24-25
50	,,	—	,,	26-27
51	పరమ భాగవత చరిత్రము	కట్టా వరదరాజు	ప్రబంధము	26-27, 116
52	పల్నాటి వీర చరిత్రము	శ్రీనాథుడు	ద్విపద కథా కావ్యము	26-27
53	,,	,,	,,	26-27
54	పూతనాహరణము	విజయరాఘవ భూపాలుడు	యక్షగానము	26-29
55	ప్రద్యుమ్న చరిత్రము	ముప్పిరాల సుబ్బరాయకవి	ప్రబంధము	28-29

క్రమ సంఖ్య	ప్రతి పేరు	కవి పేరు	ప్రక్రియ	పుటలు
56	ప్రసంగ రత్నావళి, సుభాషిత రత్నావళి.	ఏనుగు లక్ష్మణ కవి	నీతి శతకము	32-33
57	బాల భాగవతము	దోనూరి కోనేరునాథకవి	ప్రబంధము	28-29
58	భక్తజన పారిజాతము	రాజగోపాల వాగ్గేయకారాగ్రణి	ప్రబంధము	32-33, 119-120
59	భాగవతము	హరిభట్టారకుడు	పురాణము, చంపువు	30-31, 117-118
60	భాగవతము	హరి భట్టారకుడు	పురాణము చంపువు,	30-31, 118-119
61	భారతము-విరాటపర్వము	బట్టేపాటి తిమ్మయ్య	ద్విపద కథా కావ్యము	30 - 31
62	భేతాళ పంచవింశతి	—	కథా కావ్యము	30-31, 117
63	భోజసుతా పరిణయము	కోటీశ్వర కవి	ప్రబంధము	32-33, 120-121
64	భోజ రాజీయము	అనంతామాత్యుడు	ప్రబంధము	34-35
65	మంకుజీవ శతకము	—	శతకము	34-35, 121-122
66	మదన సాయకావిలాసము	చదువుల సోమలింగకవి	ప్రబంధము	34-35, 122-123
67	మధురవాణీ విలాసము	చింతలపల్లి వీరరాఘవ కవి	ప్రబంధము	36-37, 123-124
68	మార్కండేయోపాఖ్యానము	శివానందయోగి	పద్యకావ్యము	36-37, 124-125
69	యదువంశభూషణ శతకము	జూలూరి అప్పయ్య	శతకము	36-39
70	యోగషడస్థలం	—	యోగము	38-39, 125
71	యోగీశ్వర విలాసము	సిద్ధయోగీంద్రుడు	ద్విపద, వేదాంతము	38-41
72	యోగీశ్వర విలాసము	,,	,,	40-41
73	రఘునాథ నాయకాభ్యుదయము	విజయ రాఘవ నాయకుడు	ద్విపద	40-43
74	రఘువంశము	అవ్వడూరికిచ్చయ	ప్రబంధము	42-43, 126
75	రసప్రదీపిక	ముడుంబ వెంకటాచార్యుడు		42-43
76	రాధికాసాంత్వనము	సముఖము వేంకట కృష్ణప్ప నాయకుడు	ప్రబంధము	42-43

క్రమ సంఖ్య	ప్రతి పేరు	కవి పేరు	ప్రక్రియ	పుటలు
77	రామపంచాశత్కందములు	జూలూరి అప్పయ్య	పంచాశత్ పద్యములు	44-45
78	రామాభ్యుదయము	అయ్యలరాజు రామభద్రకవి	ప్రబంధము	44-45
79	రుక్మిణీ దండకము	కూచిమంచి తిమ్మకవి (?)	దండకము	44-45
80	రుక్మిణీ పరిణయము	కూచిమంచి తిమ్మకవి	ప్రబంధము	44-45
81	లక్షణ దీపిక	వార్తాకవి రఘునాథయ్య (?)	లక్షణగ్రంథము	46-47, 127-128
82	లక్ష్మీసహస్రము - సటీకము	వేంకటాధ్వరి	స్తుతి	46-47, 128-129
83	వనమాలీ విలాసము	సూరయామాత్యుడు	ప్రబంధము	46-47, 129-130
84	వసుంధరాపరిణయము	నెల్లూరి వీరరాఘవకవి	ప్రబంధము	46-47 130-131
85	వాణీవిలాసవనమాలిక	తేకుమళ్ల రంగశాయికవి	ప్రబంధము	48-49
86	వాసవదత్తా పరిణయము	వక్కలంక వీరభద్రకవి	ప్రబంధము	48-49 131-132
87	విజయరాఘవ కల్యాణము	కోనేటి దీక్షిత చంద్రుడు	యక్షగానము	48-51
88	విజయరాఘవ చంద్రికా విలాసము	కామరుసు వేంకటపతి సోమయాజి	యక్షగానము	50-51
89	విక్రమార్కుని కథలు	కొండయ్య	ద్విపద కథాకావ్యము	50-51 132-133
90	విప్రనారాయణ చరిత్రము	విజయరాఘవనాయకుడు	యక్షగానము	50-51
91	విష్ణుమాయా విలాసము	ఎఱగుడిపాటి వెంకటకవి	ప్రబంధము	52-53 133-134

క్రమ సంఖ్య	ప్రతి పేరు	కవి పేరు	ప్రక్రియ	పుటలు
92	వీరభూపాలీయము	—	లక్షణ గ్రంథము	52_53 134_135
93	వేంకటశైలనాయకా శతకము	—	శతకము	52-55
94	వేంకటాచల విలాసము	తెనాలి రామకృష్ణకవి	విడి పద్యములు	54_55
95	వేంకటేశ విన్నపములు	శాహమహారాజు	పదములు	54_55 135_136
96	వేంకటేశ్వర విన్నపాలు	తాళ్లపాక కవులు (?)	పదములు	54-55 136_137
97	వేదాంత శాస్త్రము	—	యోగము	56-57 137-138
98	వేదాంత సారం	గురు బసవయ్య.	వేదాంతము	56-57 138_139
99	వేదాంత సారము	గురు బసవయ్య	వేదాంతము	56_57
100	శంకర విజయము (ఆచార్య విజయము)	ఆలూరి కుప్పనకవి	ప్రబంధము	56-59
101	శివకామ సుందరీ శతకము	—	శతకము	58-59, 140
102	శివరహస్య ఖండము	కోడూరి వేంకటాచలకవి	పురాణము చంపువు	58-59 140_142
103	శివరహస్య ఖండము	కోడూరి వేంకటాచలకవి	పురాణము చంపువు	156_161
104	శివలీలా విలాసము	నిశ్శంక కొమ్మనామాత్యుడు	ప్రబంధము	58_61 142_143
105	శుక సప్తతి	పాలవేకరి కదిరీపతి	ప్రబంధము	60_61

క్రమ సంఖ్య	ప్రతి పేరు	కవి పేరు	ప్రక్రియ	పుటలు
106	శుక సప్తతి	పాలవేకరి కదిరీపతి	ప్రబంధము	62-63
107	శూద్ర ధర్మములు	పాలెపు	ధర్మశాస్త్రము	62-63
		లక్ష్మణరాజమంత్రి		143-144
108	శ్రీకృష్ణలీలా విలాసము	అక్కయకవి	యక్షగానము	62-63
109	శ్రీకృష్ణ విలాసము	చల్లా (చల్ల?) పల్లి	చంపూ	62-63
		వెంకనార్యుడు	ప్రబంధము	144-145
110	శ్రీనివాస తారావళి	జూలూరి అప్పయ్యకవి	తారావళి	64-65
111	శ్రీనివాస విలాససేవధి	శ్రేష్ఠలూరి వేంకటార్యుడు	ద్విపదకావ్యము	64-65
112	శ్రీపాదరేణు ప్రభావము	రేవణూరి వేంకటార్యుడు		64-67
113	శ్రీమద్రామాయణము	వాల్మీకి	ప్రతిపదటీక	6-67
	(ఉత్తరకాండ)			145-146
	ఆంధ్రటీకాసహితము			
114	షడ్లింగాల వివరం	—	వేదాంత	66-67
			వచన గ్రంథము	147
115	సకలనీతి కథానిధానము	కూచిరాజు ఎఱ్ఱయ	పద్యకథా కావ్యము	68-69
116	సదసత్త్వావలోకన ప్రకాశిక	శ్రీమద్వేంకటరంగార్యుడు		162-164
117	సుప్రభాత స్తవము	తాళ్ళపాక	స్తుతి	68-71
		పెద తిరుమలాచార్యులు		63-71
118	హనుమచ్ఛందస్సు	—	ఛందోగ్రంథము	70-71
				147-148

క్రమ సంఖ్య	ప్రతి పేరు	కవి పేరు	ప్రక్రియ	పుటలు
119	హితోపదేశము-సటీకా	నారాయణ కవి -ప్రతిపదటీక- బెల్లంకొండ రాఘవాచార్యులు	నీతికథలు	149-152
120	హేమాబ్జనాయికా స్వయంవరము	మన్నారు దేవుడు	యక్షగానము	70-71
121	క్షేత్రయ్య పదములు	క్షేత్రయ్య	పదములు	70-71 148-149

తెలుగు
కాగితపు వ్రాతప్రతుల
వివరణా సూచిక

[Descriptive Catalogue of Telugu Paper Manuscripts]

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
1	6698	అంగదరాయబారము *Aṅgadarāyabāramu*	చిదంబర కవి *Cidambarakavi*	21 X 16	112
2	7012	అజాదభక్తోపాఖ్యానము *Ajādabhaktopākhyānamu*	భట్టిప్రోలు రామచంద్రామాత్య కవి *Bhaṭṭiprolu Rāmacandrāmātyakavi*	22 X 21.5	25
3	6808	అనిరుద్ధ చరిత్రము *Aniruddha Caritramu*	కనుపర్తి అబ్బయామాత్యుడు *Kanuparti Abbayāmātyuḍu*	31.5 X 19.5	108
4	6515	అన్నమాచార్య చరిత్రము *Annamācārya Caritramu*	తాళ్లపాక తిరువేంగళనాథుడు *Tāḷḷapāka Tiruveṅgaḷanāthuḍu*	21 X 17	68
5	7249	అన్యవాద కోలాహలము *Anyavādakolāhalamu*	శివయోగీంద్రుడు *Śivayogīndruḍu*	21 X 16.5	51
6	6801	అప్పకవీయము *Appakavīyamu*	కాకునూరి అప్పకవి *Kākunūri Appakavi*	19 X 5	448

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
15	14	సమ.	బాగున్నది	అము.	అంగదరాయబారమును వచనములో రచించిన చిదంబర కవి యొకడు కలడు. ఆ వచన కావ్యము 1874 లో ముద్రితము. చూ: ఆం. వా. సూ. ఈ యిద్దరు చిదంబరకవులు అభి న్నులో కారో తెలియదు. ప్రస్తుత వ్రాతప్రతి 1941 నాటిది.
25	20	అసమ.	శిథిలమగు స్థితిలో నున్నది	అము.	ఈ ప్రతికి వీలైనంత త్వరలో మరియొక ప్రతి వ్రాసి యుద్ధరింపదగియున్నది.
31	20	సమ.	ప్రాతబడినది	ము.	1924 వ సంవత్సరమున వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్(చెన్నపురి)వారిచే ప్రకటిత మైనది.
14	16	సమ.	బాగున్నది	ము.	ద్వితీయ ముద్రణము, 1978. తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
15	25	సమ.	బాగున్నది	ము.	వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ (చెన్నపురి). (1956 కు పూర్వము ముద్రితము)
22	24	సమ.	మిక్కిలి శిథిలము	ము.	ప్రస్తుత వ్రాతప్రతి 1886 వ సంవత్సరము నాటిది. వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ (చెన్నపురి). (క్రొత్తకూర్పు 1962)

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
7	7109	అలమేలు మంగావిలాసము *Alamelumaṅgāvilāsamu*	—	21 X 17	62
8	6758	అశ్వశాస్త్రము *Aśva Śāstramu*	—	22 X 17.5	42
9	6699	అష్టాంగ హృదయము [నిదాన స్థానము] *Aṣṭāṅgahṛdayamu (Nidānasthānamu)*	చుండి లింగనార్యుడు *Cuṇḍi Liṅganāryuḍu*	21.5 X 17	146
10	6704	అష్టాంగ హృదయము [శారీర స్థానము] *Aṣṭāṅgahṛdayamu (Śārīrasthānamu)*	చుండి లింగనార్యుడు *Cuṇḍi Liṅganāryuḍu*	21.5 X 17	146
11	6695	అహల్యా విలాసము *Ahalyāvilāsamu*	ధరణిదేవుల రామయ మంత్రి *Dharaṇidevula Rāmayamantri*	21 X 16.5	67
12	7284	ఆంధ్ర ప్రయోగ రత్నాకరము *Āndhra Prayogaratnākaramu*	గణపవరపు వేంకట కవి *Gaṇapavarapu Veṅkaṭakavi*	21 X 16.5	222

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
15	22	సమ.	బాగున్నది	అము.	దీనికి మాతృక D 1836 (తా.) ఇదే మాతృకగా గల్గిన R 1140 (కా.) అను ఇంకొక ప్రతి కూడ ఈ గ్రంథాలయమున నున్నది. ప్రస్తుత వ్రాతప్రతి 1943 వ సంవత్సరము నాటిది.
22	14	అసమ.	మిక్కిలి శిథిలము	అము.	ఇది 'అకారాది క్రమ పట్టిక' లో 'అశ్వశాస్త్రము' గా పేర్కొన బడినది. కాని అశ్వవైద్యమే యిందలి విషయము. చూ: An Alphabetical Index of Sanskrit, Telugu & Tamil Manscripts, Tirupati [1956], Page 322.
15	15	అసమ.	బాగున్నది	అము.	ఈ గ్రంథముయొక్క మొదటి భాగము 6704 (కా.), R 940 C. (తా.) అను ప్రతులలో నున్నది. ప్రస్తుత వ్రాత ప్రతి 1941 వ సంవత్సరము నాటిది.
15	16	అసమ.	బాగున్నది	అము.	ఈ గ్రంథముయొక్క రెండవ భాగమును 6699 (కా.) అను ప్రతిలో చూడవచ్చును. ప్రస్తుత వ్రాత ప్రతి 1941 వ సంవత్సరము నాటిది.
15	14	సమ.	బాగున్నది	ము.	ప్రస్తుత వ్రాత ప్రతి 1941 వ సంత్సరము నాటిది. 'అహల్యా శాపవిమోచనము' అను పేర ఆది సరస్వతీ నిలయము (రెంటచింతల) వారిచే ముద్రితము (1965).
15	18	సమ.	బాగున్నది	అము.	ఈ వ్రాత ప్రతిలో 219, 220 సంఖ్యలుగల పుటలు వ్రాయబడలేదు. ఈ ప్రతి 1946 లో లిఖింపబడినది. బహు గ్రంథ రచయితయు, గొప్ప లాక్షణికుడునైన యీ కవి క్రీ. శ. 17వ శతాబ్ది మధ్యకాలమున దక్షిణదేశమున విలసిల్లినవాడు. నందవర వంశ్యుడు. వాసిష్ఠగోత్రుడు. తల్లిదండ్రులు మంగమాంబా అప్పనామాత్యులు.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
13	7259	ఇందుమతీ కల్యాణము *Indumatī Kalyāṇamu*	తెనాలి రామభద్రకవి *Tenāli Rāmabhadrakavi*	21 X 16	250
14	7282	ఉదయనోదయము *Udayanodayamu*	నారన సూరన *Nārana Sūrana*	21 X 16.5	234
15	7228	ఉషాపరిణయము *Uṣāpariṇayamu*	దామెరల అంకభూపాలుడు *Dāmerala Aṅkabhūpāluḍu*	20.5 X 16	369
16	6693	ఐరావత చరిత్రము *Airavatacaritramu*	అమృతకవి త్రిపురాంతక కవి *Amṛtakavi Tripurāntakakavi*	20 X 16	65

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
15	18	సమ.	బాగున్నది	ము.	ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాదు (1972). ప్రస్తుత వ్రాత ప్రతి 1945 నాటిది.
15	16	అసమ.	బాగున్నది	ము.	ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం, పరిశోధనాలయం, హైదరాబాదు(1983). కవి నందవరశాఖీయుడు. కౌండిన్యగోత్రుడు. తల్లి దండ్రులు అక్కాంబా నారనామాత్యులు. కృతిపతియగు బాచయమంత్రి కర్ణాటక సింహాసనాధిపతిచే దుర్గాధిపత్యమును బడసినవాడు. ప్రస్తుత వ్రాత ప్రతి 1948 లో లిఖింపబడినది.
15	16	సమ.	బాగున్నది	ము.	ప్రదీప ప్రచురణం, 7, తణికాచలం పిళ్లైవీధి, తిరువల్లిక్కేణి, మదరాసు (1984). సంశోధనం : డా॥ గాలిగుణశేఖర్. ఈ కవి 17 వ శతాబ్దికి చెందినవాడు. పద్మనాయక వంశీయుడు. జననీ జనకులు తిమ్మాంబా చెన్న భూపాలురు. బహుళాశ్వ చరిత్ర రచించిన దామెరల వెంగళభూపాలు డీతని పినతండ్రి. ప్రస్తుత వ్రాత ప్రతి 1945 లో లిఖింపబడినది.
16	15	సమ.	బాగున్నది	ము.	జి. పార్థసారథిచెట్టిగారి వేషనలిస్టు ముద్రాక్షరశాల - మద్రాసు (1919). ఈ ముద్రిత ప్రతిలో కవి కాలాదులను నిర్ణయించుట కనుకూలించెడు ఆద్యంతభాగములు లేవు. కవి తండ్రిపేరు అమృతనాథయ్య. ఇతడు భారద్వాజ గోత్రుడు. ఆపస్తంబసూత్రుడు. ఘుటికభైరవుని కృపచే కవితాప్రాప్తి నొందినవాడు. పెక్కువిధములైన అవధాన విద్యలలో ప్రవీణుడు. ప్రస్తుత వ్రాత ప్రతి 1941 నాటిది.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
17	6755	ఔషధగ్రంథము *Auṣadhagranthamu*	—	20 X 15	51
18	7205	కవి చింతామణి *Kavi Cintāmaṇi*	వెల్లంకి తాతంభట్టు *Vellaṅki Tātambhaṭṭu*	20 X 16	87
19	7242	కవిజన సంజీవని *Kavijanasaṃjīvani*	ముద్దరాజు రామభద్రకవి *Muddarāju Rāmabhadrakavi*	20 X 16	92
20	6702	కఱియావుల కాటమరాజు చరిత్రము *Kariyāvula Kāṭamarāju Caritramu*	గుఱ్ఱముకొండ [వాహోర్వీధర] భక్తవత్సలుడు *Gurramukoṇḍa (Vāhorvīdhara) Bhaktavatsaluḍu*	21 X 16.5	202

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
20	10	అసమ.	ప్రాతది	అము.	ఈ వ్రాత ప్రతి 22-10-1872 తేది నాటిది. ఇది కార్వేటినగర సంస్థానపాలకుడైన కతారిసాళ్వ మాకరాజు బమ్మ రాజేంద్ర కంఠీరవుని గ్రంథాలయమునందలిది.
16	18	అసమ.	బాగున్నది	అము.	ఇది R 1058 (కా.) ప్రతికి పుత్రిక. ఈ గ్రంథాలయమున 7616 A (తా.), D 1278 (తా.), 6963 B (తా.), 6977 B (తా.), అను సంఖ్యలుగల నాలుగు ప్రతులతో గలిసి, మొత్తము ఐదు వ్రాత ప్రతులు కలవు. ప్రస్తుత వ్రాత ప్రతి 1944లో లిఖింపబడినది. ఈ కవి కాలము క్రీ. శ. 15 వ శతాబ్ది చివరి భాగము. శాలావృక గోత్రుడు. ఎఱ్ఱమ్మ, అబ్బయ్య-తల్లి దండ్రులు, రామార్య డగ్రజుడు. 'అష్టభాషావతార' అను బిరుద మీతనికి గలదని తెలియుచున్నది.
15	20	సమ.	బాగున్నది	ము.	ఈ గ్రంథము R 582 (కా.) ప్రతికి పుత్రిక. ఈ లక్షణ గ్రంథము వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ (చెన్నపురి) వారిచే 1930 లో ప్రచురింపబడినది. ప్రస్తుత వ్రాత ప్రతిలో నాలుగు తరంగము లున్నవి. అక్కడక్కడ గ్రంథ పాతములు గలవు.
15	16	సమ.	బాగున్నది	అము.	ఈ కవి కాలము క్రీ. శ. 19 వ శతాబ్దియని తోచుచున్నది. తెనుగు తిరుప్పావు, ఉద్ధవకథ (యక్షగానము) సుబుద్ధి శతకము, రేణుకా మహాదేవి దండక ద్వయము - మున్నగు రచనలు నీతడు రచించెనని అవతారికవలన తెలియుచున్నది. ఈ కవి తిరువతి వేంకటేశ్వర స్వామి భక్తుడు. తన వంశము కటియాల సింధువని, తానువైనతేయుని యంశమున జన్మించి నట్లును ఇతడు చెప్పుకొన్నాడు.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
21	7227	కామందకీయము *Kāmandakīyamu*	జక్కరాజు వేంకటకవి *Jakkarāju Veṅkaṭakavi*	21 X 16	302
22	7238	కువలాశ్వ విజయము *Kuvalāśva Vijayamu*	బుక్కపట్టణం రాఘవాచార్యుడు *Bukkapaṭṭaṇam Rāghavācāryuḍu*	21 X 16.5	626
23	347	కేదారోపాఖ్యానము *Kedāropākyānamu*	క్రిష్టిపాటి వెంకయ కవి *Kriṣṭipāṭi Veṅkayakavi*	34 X 19.5	79

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
16	17	సమ.	బాగున్నది	ము.	ప్రస్తుత వ్రాత ప్రతిలో 8 ఆశ్వాసములు సమగ్రముగా కలవు. ఇది 1944 లో వ్రాయబడిన ప్రతి. ఈ కవి మదనగోపాల వరప్రసాద లబ్ధ సార సారస్వతుడు. భారద్వాజస గోత్రుడు. వేంకటరామకృష్ణకవి యనునది నామాంతరము. తండ్రి యెఱ్ఱనామాత్యుడు. ఈ కృతి ఆర్వీటి వేంకటాద్రి కంకితము. కాలము క్రీ. శ. 16 శతాబ్ది ఉత్తరార్ధము. చెన్నపురి ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము వారిచే ముద్రింపబడినది.
16	22	సమ.	బాగున్నది	అము.	5 ఆశ్వాసముల సమగ్రప్రబంధము. ఇది R 610 (కా.) ప్రతికి పుత్రిక. ఈ కవి శఠమర్షణ గోత్రుడు. తాత వేంకటాచార్యుడు. తండ్రి శ్రీనివాస తాతాచార్యుడు. తాత(?) 'విద్యానగర సంస్థాన సముపార్జితానేకాగ్రహార' బిరుదాంచితుడు. రాఘవాచార్యుడు 16 వ యేటనే సంస్కృతాంధ్రాంగ్లభాషలలో పదుగురు తగునని మెచ్చునట్లు అష్టావధానము చేసినాడట ! ఈ కవి రచించిన మఱియొక గ్రంథము ఆంధ్రదేశ చరిత్రము R 655 (కా.). ఇదియు అముద్రితముగానే యున్నది. కాలము క్రీ. శ. 1880 ప్రాంతము.
35	20	సమ.	ప్రాతబడినది	అము.	ఇది మూడాశ్వాసముల సమగ్రప్రబంధము. వీలైనంత త్వరలో ప్రతి వ్రాసి యుద్ధరింపదగి యున్నది. సీతమ్మ, వేంకటరామార్యుడు - ఈ కవి తల్లిదండ్రులు. కాలము క్రీ. శ. 19 వ శతాబ్ది పూర్వార్ధము. ఇతడు పంచవక్త్ర హనుమత్ప్రసాద లబ్ధ కవితా విచక్షణుడు. ఆంజ

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
24	6806	కృష్ణాభ్యుదయము *Kṛṣṇābhyudayamu*	గోటేటి సూరనార్యుడు *Goṭeṭi Sūranāryuḍu*	31 X 19	176
25	7240	చతుర్వాటికామాహాత్మ్యము *Caturvāṭikāmāhātmyamu*	లింగమగుంట రామకవి *Liṅgamaguṇṭa Rāmakavi*	21 X 16.5	220
26	7225	చారు చంద్రోదయము	చెన్నమరాజు చెన్నమరాజు *Cennamarāju* *Cennamarāju*	21 X 16	283

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
					నేయ శతకము, దీబగుంట్ల వీరభద్ర చరిత్రము (కల్యాణరాజ చరిత్రము - తా. నం. 323) ఇతర రచనలు.
30	20	అసమ.	చాలప్రాతబడినది	అము.	ఇది మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయమునందలి D 476 (కా.) ప్రతికి పుత్రిక. ఇందలి కాగితములు ఒక వైపునమాత్రమే వ్రాయబడి యున్నవి. కాగితములు విడివడి యున్నవి. 4 ఆశ్వాసములు సమగ్రముగా, 5 వ అశ్వాసములో 7 పద్యములు మాత్రము కలవు. వీలయినంత త్వరలో ప్రతి వ్రాపి యుద్ధరింపదగియున్నది. ఈ కవి కాలము క్రీ. శ. 18 వ శతాబ్ధి.
16	20	సమ.	బాగున్నది	అము.	ఇది యైదాశ్వాసముల నమగ్ర ప్రబంధము. D 336 (కా.) పుత్రిక. R 677 B (కా.) అను అసమగ్రప్రతితో గలిసి, ఈ గ్రంథాలయమున మొత్తము మూడు ప్రతులున్నవి. ఈ కవి కాలము క్రీ. శ. 16 వ శతాబ్ది మధ్య భాగము. ఇత డనేక మాహాత్మ్య కావ్యములను రచించిన కవి. తెనాలి రామకృష్ణకవి కీత డల్లుడు; సులక్షణసార కర్తయగు లింగమగుంట తిమ్మకవికి అగ్రజుడు.
15	19	అసమ.	బాగున్నది	అము.	ఈ ప్రతిలో 4 ఆశ్వాసములు పూర్తిగను, 5 వ ఆశ్వాసమున కొంత భాగము కలదు. ఇది మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయమున గల D 512 (కా.) ప్రతికి పుత్రిక. ఈ కవి కాలము క్రీ. శ. 17 వ శతాబ్ది పూర్వార్ధము. ఆత్రేయ గోత్రుడు. తల్లిదండ్రులు సర్వమాంబా శేషయామాత్యులు. విజయనగర

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
27	7288	చిత్రకూట మాహాత్మ్యము *Citrakūṭamāhātmyamu*	తిరుమల కవి *Tirtumalakavi*	21 X 16	68
28	6692	చంద్రరేఖా పరిణయము *Candrarekhāpariṇayamu*	చేజర్ల గురవరాజకవి *Cejarla Guravarājakavi*	21 X 17	636
29	7241	చంద్రహాస విలాసము *Chandrahāsa Vilāsamu*	యాదవామాత్యుడు *Yādavāmātyuḍu*	21 X 16.5	384

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
					రాజగు వెంకటపతిరాయల కాలమున తాడిపత్రి ప్రాంతము నేలు చుండిన పెమ్మసాని తిమ్మ నాయని కీతడు మంత్రిగా నుండెను. ఈ కవి యాకాలమున కార్యఖడ్గనిపుణుడై యనేక ధార్మిక ప్రతిష్ఠల నొనర్చి, మిగుల ప్రసిద్ధిగాంచి యుండెను.
15	18	సమ.	బాగున్నది	అము.	ఈ సమగ్ర ప్రతిలో నాల్గు 'సంవిధానము' లున్నవి. ఇది 1946 లో వ్రాయబడిన ప్రతి. తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథాలయ మందు గల D 520 (తా.) ప్రతికి పుత్రిక. ఈ కవి మధుర నేలిన విజయరంగ చొక్కనాథుని (క్రీ. శ. 1706 - 1732) యాస్థానము నందుం డిన వాడు. ఇతడు ద్విపద భారత సభాపర్వ కర్తయగు బాల సరస్వతిమఖికి మనుమడు. వేంకటాధ్వరికి పుత్రుడు.
15	16	సమ.	బాగున్నది	అము.	ఇది యా ఆశ్వాసముల సమగ్ర ప్రబంధము. ఈ ప్రతి 1941 లో లిఖింపబడినది. ఈ కవి తండ్రిపేరు సైతము గురవరాజే. కణ్వస గోత్రుడు. ఈతడు లక్ష్మీనృసింహ వర ప్రసాద సమాసాదిత సరస కవితా నిర్వాహకుడు.
15	20	అసమ.	బాగున్నది	అము.	ఈ ప్రబంధములో ఉత్తరభాగమున కొంత లోపించినది. ఇది 1945 లో వ్రాయబడిన ప్రతి. మదరాసు ప్రాచ్యలిఖిత గ్రంథాలయ మందలి D 498 (కా.) ప్రతికి పుత్రిక. R 1735 (కా.) అను మఱియొక ప్రతితో గలిపి ఈ గ్రంథాలయమున రెండు ప్రతులు కలవు. ఈ కవి క్రీ. శ. 1550 కి పూర్వమున నుండిన వాడు. భారద్వాజ గోత్రుడు. చెన్నమాంబా బాపన్నలు తల్లిదండ్రులు.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
30	6701	జగన్మోహినీ విలాసము *Jaganmohinī Vilāsamu*	కేశవరాజు పట్టాభిరామ కవి *Kešavarāju Paṭṭābhirāmakavi*	20.5 X 16.5	290
31	7242	జానకీరాఘవము *Jānakīrāghavamu*	బేతపూడి కృష్ణయామాత్యుడు *Betapūḍi Kṛṣṇayāmātyuḍu*	21 X 16.5	247
32	6756	జ్యోతిష సంగ్రహము *Jyotiṣa Sangrahamu*	— —	16.5 X 11	30
33	7293	తంజాపురాన్నదాన మహానాటకము *Tañjāpurānnadāna Mahānāṭakamu*	పురుషోత్తమ దీక్షితుడు *Puruṣottama Dīkṣhituḍu*	21 X 16.5	71

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
15	18	సమ.	బాగున్నది	అము.	ఇది యైదాశ్వాసముల సమగ్ర ప్రబంధము. 1941 లో ఈ ప్రతి లిఖింపబడినది. ఈ కవి శాలావత్ససగోత్రుడు. జోగయామాత్యుని పుత్రుడు. వేంకటగిరి సంస్థానాధిపతియగు వెలుగోటి కుమార యాచమనాయని (క్రీ. శ. 17 వ శతాబ్ది నడిమి భాగము) కి సమకాలికుడు.
15	18	సమ.	బాగున్నది	అము.	ఇది యైదాశ్వాసముల సమగ్రప్రబంధము. మదరాసు ప్రాచ్యలిఖిత గ్రంథాలయమున గల D 517 (కా.) ప్రతి కిది పుత్రిక. D 518 (తా.) అను మఱియొక ప్రతితో కలిపి, ఈ గ్రంథాలయమున మొత్తము రెండు ప్రతులు కలవు. ఈ కవి శ్రీవత్స గోత్రుడు. శ్రీ పిద్దేశ వరప్రసాద కవితాసృష్టి క్రియాశాలి. అలిమేలుమంగావివాహముల, పండిత మనోభి రామము_ఈతని యితరకృతులు.
12	22	అసమ.	మిక్కిలి ప్రాతబడినది క్రిమిదష్టము.	అము.	ఇది వీలైనంత త్వరలో ప్రతి వ్రాపి యుద్ధ రింపదగియున్నది. కార్వేటి నగర సంస్థానా ధీశులలో నొకరైన మహారాజ రాజశ్రీ కఠారి సాళ్వమాకరాజు తిరుమల రాజుగారికి చెందిన గ్రంథముగా ప్రారంభమున పేర్కొనబడి యున్నది.
15	18	సమ.	బాగున్నది	ము.	ప్రస్తుత వ్రాత ప్రతి 1946 లో వ్రాయబడి నది. ఇది తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 529 (తా.) ప్రతికి పుత్రిక. ఆంధ్ర విశ్వకళాపరిషత్తు వారిచే 1956 లో ప్రచురితము. 'సతీమరులు' అను నామాంతరముగల ఈ యక్షగాననాటకము తంజావూరు నాయక రాజుల కాలపు సాంఘిక పరిస్థితులను తెలుపుచున్నది. ఇది క్రీ. శ. 1669 లో రచింపబడినది. ఈ కవి విజయ రాఘవనాయకుని ఆస్థానమున నుండినవాడు.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
34	7016	తత్త్వ సంగ్రహ రామాయణము *Tattvasaṅgraha Rāmāyaṇamu* అరణ్యకాండము *(Āraṇya Kāṇḍamu)*	ఆకుండి వేంకట కవి *Ākuṇḍi Veṅkaṭakavi*	21 X 17	78
35	6956	తత్త్వార్థ దర్పణము *Tattvārthadarpaṇamu*	ఆచ్చి రామానుజా దార్యుడు *Ācci Rāmanujā Cāryuḍu*	21 X 16	367
36	7253	తారకబ్రహ్మరాజీయము *Tārakabrahmarājīyamu*	చింతలపూడి యెల్లనార్యుడు *Cintalapūḍi Ellanāryuḍu*	20.5 X 16	196

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
20	28	అసమ.	ప్రాతబడినది	అము.	ఈ యసమగ్రప్రతిలో ఆరణ్యకాండము మాత్రము కలదు. ఈ ప్రతి 1897 లో లిఖింపబడినది. ఇది త్వరలో మఱి యొక ప్రతి వ్రాసి యుద్ధరింపదగియున్నది. ఈ గ్రంథాలయమున H 415 (తా.), R 1020 (కా.), R 1710 (కా.) అను మూడింటితో కలిపి, మొత్తము నాల్గు వ్రాత ప్రతులు గలవు. ఈ కవి క్రీ. శ. 1820 ప్రాంతమున నుండెను. తండ్రి జగన్నాథ బుధుడు. ఆత్రేయస గోత్రుడు. ఆశ్వలాయనసూత్రుడు.
15	21	సమ.	బాగున్నది	అము.	ఇది నాల్గాశ్వాసముల విశిష్టాద్వైత వేదాంత గ్రంథము. ద్విపదలో రచింపబడినది. అక్కడక్కడ ఖాళీలు కలవు. R 609 (కా.) అను మఱియొక వ్రాత ప్రతి యీ గ్రంథాలయమున కలదు. ఈ కవి తెలంగాణ మండలి వరదన్నపేట నివాసి. కాలము క్రీ.శ. 1700 ప్రాంతము. మోక్షసారము, ముముక్షు జన కల్పకము- అనునవి ఈతని యితర రచనలు.
15	21	అసమ.	బాగున్నది	అము.	ఈ యాధ్యాత్మిక ప్రబంధమున మొదటి మూడాశ్వాసములు పూర్తిగను, చతుర్థాశ్వాసమున కొంత భాగము కలవు. ఇది R 347 (తా.) ప్రతికి పుత్రిక. ఈ గ్రంథమునకు సంబంధించిన పేర్వేఱు అసమగ్ర ప్రతులు ఈ గ్రంథాలయమున మొత్తము ఎనిమిది యున్నని. ఈ కవి కృష్ణదేవరాయలకు సమకాలికుడు. ఆ రాజ కవిచే 'రాధా మాధవ కవి' యని కొనియాడబడినాడు. మదన గోపాల చరణ కమల సేవా ధురీణుడు. ఇతని తండ్రి కామయ ప్రభుడు.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
37	7207	తారకబ్రహ్మరాజీయము *Tārakabrahmarājīyamu*	చింతలపూడి యెల్లనార్యుడు *Cintalapūḍi Ellanāryuḍu*	21 X 16.5	198
38	6609 A	తాళ్లపాక సంకీర్తనలు *Tāḷḷapāka Saṅkīrtanalu*	తాళ్లపాక అన్నమాచార్యాదికవులు *Tāḷḷapāka Aṇṇamācharya etc., Poets.*	21 X 16.5	273
39	694	తిరుప్పావు తనియన్ *Tiruppāvu taniyan*	పరాశర భట్టరు *Parāśara bhaṭṭar* -Commentator- పిళ్లైలోకాచార్యులు *Piḷḷe Lokācāryulu*	34 X 21	10
40	7296	దేశ్యనామార్థ కోశము *Deśyanāmārtha Kośamu*	హయణం కృష్ణయ్య *Hayaṇam Kṛṣṇayya*	21 X 16	42

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
15	18	అసమ.	బాగున్నది	అము.	చూడుడు : పై వివరణము.
14	17	అసమ.	బాగున్నది	అము.	ఈ కాగితపు ప్రతి తిరుపతి వాస్తవ్యులు తాళ్ల పాక వెంకట శేషాచార్యులు గారి యొద్దనుండిన తాళపత్ర ప్రతిని చూచి 1941 లో వ్రాయ బడినది. ఇందు తాళ్లపాక అన్నమాచార్యులు, తద్వంశీయులు రచించిన కీర్తనలు కలవు. నీనితో కొన్ని సంకీర్తనలు రాగిరేకులందు కన్పట్టనివియు గలవు. ఈ ప్రతిలో అన్న మాచార్యుల కుమారుడు పెదతిరుమలాచార్యులు రచించిన సుప్రభాత స్తవము (ద్విపద)(6609-B) చివరి యెనిమిది పుటలలో నున్నది.
30	22	అసమ.	ప్రాతబడినది	అము.	ఇందు గోదాదేవిని గూర్చి పరాశర భట్టరు చెప్పిన "నీళాతుంగ స్తనతటీ" ఇత్యాది స్తుతి శ్లోకము (తనియను). ఆ శ్లోకమునకు తమిళ వ్యాఖ్య, అటు పిమ్మట తెనుగులో వ్యావహారిక వచనమున వివరణము కలవు.
15	15	అసమ.	బాగున్నది	ము.	చూ. ఆం. వా. సూచిక పుట 90. ఇందులో ఈతని పేరు " రా॥ కృష్ణయామాత్యుడు " అని ముద్రితమైనది. ఇందు 43, 44 సంఖ్యలు గల చివరి రెండు పుటలు వ్రాయబడలేదు. అవతారికాభాగము లేదు. ఏకాశ్వాసము. ఇది తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథాలయ మున గల D 732 (తా.) అను వ్రాత ప్రతికి పుత్రిక. ఈ దేశ్య పదనిఘంటువును రచించిన కృష్ణయామాత్యుడు నందవర శాఖీ యుడు. భారద్వాజగోత్రుడు. తండ్రి గంగ

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
41	7251	ద్రౌపదీ పరిణయము *Draupadi pariṇayamu*	తిరుమలరాజు సూరపరాజు *Tirumalarāju* *Sūraparāju*	21 X 16.5	191
42	7264	ధనుర్విద్యా విలాసము *Dhanurvidyā Vilāsamu*	అకలంకము కృష్ణమాచార్యుడు *Akalaṅkamu* *Kṛṣṇamācāryuḍu*	21 X 17	295
43	7260	ధర్మగుప్తాభ్యుదయము *Dharmaguptābhyudayamu*	కాశీనాథుని వీరదేశికుడు *Kāśīnāthuni* *Vīradeśikuḍu*	21 X 17	113

Lines 7	Letters 8	Extent 9	Condition 10	Published Yes or No 11	Additional Particulars 12
					యామాత్యుడు చతుర్విధ కవితా చమత్కార ప్రసిద్ధుడు. ఈ కృతి తిరుపతి వేంకటేశ్వరున కంకితము. ఈతనికాలము తెలియదు. ఈ ప్రతి 1946 లో లిఖింపబడినది.
15	17	సమ.	బాగున్నది	అము.	ఇది నాల్గాశ్వాసముల శృంగార ప్రబంధము. 139వ పుటలో గ్రంథపాతము కన్పించు చున్నది. ఇది R 303 కాగితపు ప్రతికి పుత్రిక. ఈ రెండు ప్రతులే గాక, ఈ గ్రంథాలయమున R 958 (తా.), R 1264 (తా.) అను మఱి రెండు ప్రతులతో గూడ, మొత్తము నాలుగు వ్రాత ప్రతులున్నవి. ఈ కవి చంద్ర వంశీయు డగు క్షత్రియుడు. క్రీ. శ. 18 వ శతాబ్దికి చెందిన వాడుగా తోచును. తండ్రి తిరుమల రాజు గంగరాజు. తల్లి వేంకమాంబ. ధనంజయ గోత్రము. ఇతడు విశిష్టాద్వైతమతానుయాయి, వీరి ముఖ్యపట్టణము గంగరాజ పట్టణము,
15	18	సమ.	బాగున్నది	ము.	ఇది మూడాశ్వాసముల ధనుశ్శాస్త్ర గ్రంథము. ఈ ప్రతి 1945 లో లిఖింపబడినది. D 2995(తా.) ప్రతి కిది పుత్రిక. ఈ గ్రంథము మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము వారిచే ప్రచురింపబడినది.
15	18	అసమ.	బాగున్నది	అము.	ప్రస్తుత వ్రాత ప్రతి 1945 లో వ్రాయబడినది. అవతారిక లేదు. ప్రతి ద్వితీయాశ్వాసము మధ్యలో నిలిచిపోయినది. ఇది R 339 (A) కాగితపు ప్రతికి. పుత్రిక దీనితో ఈ గ్రంథా లయమున మొత్తము రెండు ప్రతులుకలవు. వీరన దేశికుడు శైవ పండిత త్రయములో ప్రథముడైన శ్రీపతి పండితుని వంశమున

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
44	309	నరపింగళి శకున శాస్త్రము *Narapiṅgaḷi Śakuna Śāstramu*	తిప్పన సిద్ధాంతి *Tippana Siddhānti*	32 X 21.5	20
45	7301	నలచరిత్ర *Nalacaritra*	—	21.5 X 16.5	295
46	6694 E	పంచాక్షరం *Pañcākṣaram*	—	21.5 X 17	14
47	7271 A	పతివ్రతల చరిత్రము *Pativratala Caritramu*		21 X 16.5	590

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
					జన్మించినవాడు. ఈతని తండ్రి పేరు వీరారాధ్యుడు. ఈ కవి 17-18 శతాబ్దుల నడిమి కాలముననుండినట్లు తోచును.
25	13	సమ.	ప్రాతబడినది	అము.	కాగితములు ఒకే వైపున వ్రాయబడినవి. ఇందు 117 కంద పద్యములున్నవి.
15	12	సమ.	బాగున్నది	అము.	ఇది తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 301 (తా.) ప్రతికి పుత్రిక. కవి పేరు తెలియదు. తంజావూరు నాయక రాజైన రఘునాథరాయలు (క్రీ. శ. 1600-1631) రచించిన నల చరిత్రకు దీనికి సామ్యము కలదేమో యను విషయము పరిశీలింపదగియున్నది. ఈ కావ్యోపక్రమమును బట్టి చూడగా నీ కవి విష్ణుభక్తుడని వెల్లడియగుచున్నది
15	14	సమ.	బాగున్నది	అము.	ఈ ప్రతి కీ॥ శే॥ మానవల్లి రామకృష్ణకవి చెంగల్పట్టు జిల్లా, తండ్రగ్రామములో సేకరించియుండిన తాళపత్ర ప్రతి ననుసరించి 1941లో వ్రాయబడినది. ప్రస్తుత గ్రంథము 6694 అమ సంఖ్య గల వ్రాత ప్రతిలో 174 వ పుటనుండి 186 వ పుటవరకు - 14 పుటలలో కలదు.
15	13	అసమ.	బాగున్నది	ము.	1945 లో లిఖింపబడిన ఈ వ్రాతప్రతిలో మొదటి నాల్గాశ్వాసములు మాత్రమే యున్నవి. ఇది మద్రాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయమున గల D 1104 (కా.) ప్రతికి పుత్రిక. దీని తరువాయి భాగమును 7271 B అను వ్రాత ప్రతిలో చూడనగును. ఈ ద్విపద కావ్యము మదరాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము వారిచే 1958 లో ప్రచురింప బడినది. ప్రచురణసంఖ్య — 60.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
48	7271 B	పతివ్రతల చరిత్రము *Pativratala Caritramu*	—	21 X 16.5	523
49	7294	పరమ భాగవత చరిత్రము *Parvamabhāgavata Caritramu*	కట్టా వరదరాజు *Kaṭṭā Varadarāju*	21.5 X 17	73
50	7211 A	పల్నాటి వీర చరిత్ర *Palnāṭivīra Caritra*	శ్రీనాథుడు *Śrīnāthuḍu*	21 X 17	569
51	7211 B	పల్నాటి వీరచరిత్రము *Palnāṭivīracaritramu*	శ్రీనాథుడు *Śrīnāthuḍu*	21 X 16	352
52	7295	పూతనాహరణము *Pūtanāhāraṇamu*	విజయరాఘవ భూపాలుడు *Vijayarāghava bhūpāluḍu*	21 X 17	52

Lines 7	Letters 8	Extent 9	Condition 10	Published Yes or No 11	Additional Particulars 12
15	13	అసమ.	బాగున్నది	ము.	చూ. పై వివరణము.
15	15	అసమ.	బాగున్నది	అము.	ఈ వ్రాత ప్రతి తంజావూరులోని శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 177 (తా) ప్రతి ననుసరించి 1946లో వ్రాయ బడినది. ఈ యసమగ్ర ప్రతిలో 8 వ యాశ్వాస మొక్కటే కలదు. ఈ కవికి సాహితీ భోజుడను బిరుదము కలదు. ఇతడు క్రీ.శ. 1650 ప్రాంతమున నుండినవాడు; సూర్య వంశ క్షత్రియుడు; యతిరాజయోగి శిష్యుడు.
15	13	అసమ.	బాగున్నది	ము.	ఇది మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగార మందలి D 1149, D 1150, D 1151, D 1152 కాగితపు వ్రాత ప్రతుల ననుసరించి వ్రాయబడినది. ఈ గ్రంథము చెన్నపురి వావిళ్ల రామస్వామి శాస్త్రులు గారిచే 1955లో ముద్రింప బడినది.
15	13	అసమ.	బాగున్నది	ము.	"మంజరీద్విపద" లో రచింపబడిన యీ గ్రంథము మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగార మందలి D 1146, D 1147, D 1148 అను కాగితపు ప్రతుల ననుసరించి వ్రాయబడినది. 1955 లో చెన్నపురి వావిళ్ల వారిచే ముద్రింపబడినది.
15	15	సమ.	బాగున్నది	ము.	ఈ వ్రాత ప్రతి 1946 లో వ్రాయబడినది. ఈ రాజకవి క్రీ. శ. 1633 – 1673 మధ్య తంజావూరును పాలించినవాడు. బహుగ్రంథ

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
53	7233	ప్రద్యుమ్న చరిత్రము *Pradyumna Caritramu*	ముప్పిరాల సుబ్బరాయ కవి *Muppirāla Subbarāyakavi*	20.5 X 16.5	227
54	7120	బాల భాగవతము *Bālabhāgavatamu*	దోనూరి కోనేరునాథకవి *Donūri Konerunāthakavi*	21 X 16	763

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
			—		రచయిత. ఈ యక్షగాన నాటకము క్రీ. శ. 1651 ఖర సంవత్సరము ఉత్తరాయణ వసంత ఋతు పంచమీ గురువారమున రచింప బడినట్లు గ్రంథస్థ నిదర్శనము కలదు. ఆంధ్రవిశ్వవిద్యాలయము వారిచే నిది 1955 లో ముద్రితము. ప్రచురణ సంఖ్య 55.
15	18	సమ.	బాగున్నది	ము.	ఇది యాత్రాశ్వాసముల సమగ్ర ప్రబంధము ఇది D 571 (తా.) ప్రతికి నకలు. ఈ గ్రంథాలయమున R 1742 (కా.) అను ప్రతితో గూడ, ఈ గ్రంథమునకు మొత్తము మూడు వ్రాత ప్రతులు కలవు. ఇది శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థచే ప్రచురితము (1974). పరి: ఆచార్య జీ రెడ్డి చెన్నారెడ్డి, ఎమ్.ఎ., పి. హెచ్.డి., ప్రచురణ సంఖ్య - 2.
15	18	అసమ.	బాగున్నది	ము.	ఈ వ్రాత ప్రతి 1943 లో లిఖింపబడినది. మొదటి నుండి ఆఱవ యాశ్వాసమున కొంత వరకు గలదు. ఇది మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగార మందలి D 27 (కా.) ప్రతికి పుత్రిక. ఈ గ్రంథాలయమున R 723 (కా.) వ్రాత ప్రతితో గూడ దీనికి రెండు వ్రాత ప్రతు లున్నవి. ఈ గ్రంథ రచనా కాలము క్రీ. శ. 1543 ప్రాంతము. తిరుమల తిరుపతి దేవస్థానము వారిచే శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయ పక్షమున ముద్రితము (1954). పరి: శ్రీ పం॥ బాలకృష్ణమూర్తి, ఎం.ఏ., ప్రచురణ సంఖ్య - 49.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
55	7252	భేతాళ పంచవింశతి *Bhetāḷa Pañcaviṃśati*	—	20.5 X 16.5	61
56	7270	భాగవతము *Bhāgavatamu*	హరిభట్టారకుడు *Haribhaṭṭārakuḍu*	21 X 16.5	200
57	7250	భాగవతము *Bhāgavatamu*	హరిభట్టారకుడు *Haribhaṭṭārakuḍu*	21 X 21.5	255
58	6809	విరాటపర్వము *Virāṭa Parvamū*	బట్టేపాటి తిమ్మయ్య *Baṭṭepāṭi Timmayya*	20 X 16.5	187

Lines 7	Letters 8	Extent 9	Condition 10	Published Yes or No 11	Additional Particulars 12
15	18	అసమ.	బాగున్నది	అము.	ఈ వ్రాత ప్రతిలో ఉపక్రమోపసంహారముల యందు కొంత భాగము లోపించినవి. ఇది D 2859 (తా.) అను వ్రాత ప్రతి ననుసరించి వ్రాయబడినది. ఈ గ్రంథాలయమున ఈ పేరుతో సమగ్ర, అసమగ్ర ప్రతులు మొత్తము పదునాలు కలవు. వీటిలో కొన్ని వచన రచనలు.
15	20	అసమ.	బాగున్నది	అము.	భాగవత పురాణమునకు పద్య రూపమైన ఆంధ్రీకరణము. ఇది 1945 లో వ్రాయబడిన ప్రతి. ఆఱవస్కంధము మాత్రము - అదియు, అచ్చటచ్చట గ్రంథ పాతములతో కలదు. మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగార మందలి R 1069 (కా.) ప్రతి కిది ప్రతిక. ఈ కవి హనుమత్కటాక్ష వర ప్రసాద లబ్ధ సహజ సారస్వతుడు. క్రీ. శ. 1513 ప్రాంతమున నుండినవాడు.
15	20	అసమ.	బాగున్నది	అము.	ఇది 1945 లో వ్రాయబడినది. ఈ గ్రంథములో ఏకాదశ, ద్వాదశ స్కంధములు మాత్రము కలవు. ఇది R 681 (తా.) ప్రతి యందలి చివరి రెండు స్కంధములకు నకలు. ఈ గ్రంథ భాగము కవియొక్క ఇష్ట దైవమగు హనుమంతున కంకితము. ఈ కవి క్రీ. శ. 1513 ప్రాంతమున నుండిన వాడు. ఈ గ్రంథాలయమున ఈ కృతికి మొత్తము రెండు ప్రతులు గలవు.
22	14	అసమ.	చాలప్రాతబడినది	ము.	మహాభారతాంతర్గత విరాట పర్వము ద్విపదలో వ్రాయబడినది. ఈ వ్రాత ప్రతిలో మొదటి నుండి 85 పుటలు లేవు. రెండవ యాశ్వాసము నడుమ నుండి 3,4 ఆశ్వాసములు సమగ్రము గను, 5 వ ఆశ్వాసమున కొంతవరకును గలవు.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
59	7300	భక్తజన పారిజాతము *Bhaktajanapārijātamu*	రాజగోపాల వాగ్గేయకారాగ్రణి *Rājagopāla* *Vāggeyakārāgraṇi*	21.5 X 16.5	304
60	7017	ప్రసంగ రత్నావళి సుభాషితరత్నావళి *Prasaṅga Ratnāvaḷi* & *Subhāṣita Ratnāvaḷi*	ఏనుగు లక్ష్మణకవి *Ēnugu* *Lakṣhmaṇakavi*	25.5 X 18.5	11
61	6805 A	భోజసుతా పరిణయము *Bhojasutāpariṇayamu*	కోటీశ్వరకవి *Koṭīśvarakavi*	32 X 20	138

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
15	17	అసమ.	బాగున్నది.	అము.	ఈ వ్రాత ప్రతి 1946 లో లిఖింపబడినది. అక్కడక్కడ కొన్నిపుటలు ఖాళీగా నున్నవి. ఇందు నాలుగాశ్వాసములు పూర్తిగను, 5 వ యాశ్వాసమున కొంత భాగము మాత్రము కలవు. ఇది తంజావూరు శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 202, D 203 అను వ్రాత ప్రతులకు పుత్రిక. ఈ కవి తంజావూరు నేలిన అమరపింహునకు, శరభోజీ మహారాజునకు సమకాలికుడు. 18 వ శతాబ్దపు ఉత్తరార్ధమున జన్మించి 19 వ శతాబ్ది పూర్వార్ధము దనుక జీవించియుండెను. "పల్లవి గోపాలయ్య" యని ఈ కవికి ప్రపిద్ధ వ్యవహారము. ఇంటి పేరు గుంటూరి వారు. తాత రామకృష్ణ కవి. తండ్రి గోపాలకవి.
22	18	అసమ.	మిక్కిలి శిథిలము	ము.	చదువుటకు వీలుకానంత క్రిమిదష్టమై యున్నది. ఈ ప్రతి 1855 లో లిఖింపబడినది. ఇందు తొలి నాలుగు పుటలలో 'ప్రసంగరత్నావళి' యను శీర్షిక క్రింద కొన్ని సంస్కృత శ్లోకములును, అటుపిమ్మట 7 పుటలలో కొన్ని తెలుగు పద్యములును, చివరన ఏనుగు లక్ష్మణ కవి రచించిన సుభాషిత రత్నావళి యందలి వైరాగ్య శతకములోని పద్యమొకటి వ్రాయబడియున్నవి. సుభాషిత రత్నావళి వావిళ్ల వారిచే ముద్రితము (1926).
35	20	సమ.	మిక్కిలి శిథిలము	ము.	ఇది యైదాశ్వాసముల శృంగార ప్రబంధము. వెంటనే ప్రతి వ్రాసి యుద్ధరింపదగియున్నది. ఈ కవి కాలము క్రీ.శ. 17 వ శతాబ్ది. మంగమ్మ

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
62	6803	భోజరాజీయము *Bhojarajīyamu*	అనంతామాత్యుడు *Anantāmātyuḍu*	31 X 19.5	188
63	268	మంకుజీవ శతకము *Mankujīva Śatakamu*	....	34 X 21	12
64	7013	మదనసాయకా విలాసము *Madanasāyakā Vilāsamu*	చదువుల సోమలింగకవి *Caduvula Somalingakavi*	20 X 16	129

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
					చక్రప్ప తల్లి దండ్రులు. శ్రీ వత్సగోత్రుడు. మదనగోపాల కటాక్ష వీక్షణావాప్త సాహితీ వైభవుడు. ఈ కృతి పసప్పాకం శ్రీనివాసాచార్యులు గారిచే క్రీ. శ. 1909 లో ముద్రింపబడినది. ఇది పునర్ముద్రింప దగిన కావ్యము.
37	22	అసమ.	మిక్కిలి శిథిలము	ము.	ఈ కవి క్రీ. శ. 15వ శతాబ్ది పూర్వార్ధమున నుండినవాడు. కౌండిన్యస గోత్రుడు. తండ్రి పేరు తిక్కన. ఈ కవికి ముత్తాతయగు బయ్యనమంత్రి తిక్కన సోమయాజిచే 'భవ్య భారతి' అను బిరుదమును పొందెనట. ఈ గ్రంథము జనమంచి శేషాద్రిశర్మగారిచే పరిష్కరింపబడి, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, (మద్రాసు) వారిచే 1924 లో ప్రకటింపబడినది.
28	20	అసమ.	బాగున్నది	అము.	ఈ ప్రతిలో కాగితమున కొక వైపుననే వ్రాత కలదు. 82 పద్యములు మాత్రమే కల ఈ యసమగ్ర శతకము తాత్త్విక ధోరణిలో రచింపబడియున్నది.
15	20	అసమ.	మిక్కిలి ప్రాతబడినది	అము.	ఈ ప్రతిలో 1. 2 ఆశ్వాసములు పూర్తిగను 3 వ ఆశ్వాసము కొంతవరకును గలవు. ఇతడు శైవ కవి. గారుత్మతద్యుతి గోత్రుడు. అన్న పూర్ణాంబిక, వేంకటాచలమయ్య తల్లి దండ్రులు. క్రీ. శ. 17-18 శతాబ్దుల నడిమి కాలమునకు చెందినవాడని కందుకూరి వీరేశలింగము పంతులు గారూహించిరి. R 471 (కా.), R 1216 (కా.) అను ప్రతులతో గూడి, ఈ గ్రంథాలయమున మొత్తము మూడు వ్రాతప్రతు లున్నవి.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
65	7265	మధురవాణీ విలాసము *Madhuravāṇī Vilāsamu*	చింతలపల్లి వీరరాఘవకవి *Cintalapalli Vīrarāghavakavi*	20 X 17	223
66	6700	మార్కండేయోపాఖ్యానము *Mārkaṇḍeyoyākhyānamu*	శివానందయోగి *Śivānandayogi*	21 X 17	172
67	6807 D	యదువంశ భూషణశతకము *Yaduvaṃśabhūṣaṇa Satakamu*	జూలూరి అప్పయ్య *Jūlūri Apyayya*	31 X 19	15

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
15	20	అసమ.	బాగున్నది	అము.	ఈ శృంగార ప్రబంధములో ఐదాశ్వాసములు సమగ్రముగా గలవు. ఇది 1945 లో వ్రాయ బడిన ప్రతి. మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయమున గల D 618 (కా.) ప్రతికి పుత్రిక. ఈ కవిది పండిత వంశము. ఈతని పూర్వు లనేకులు గ్రంథకర్తలై మట్లరాజులచే సత్కరింపబడిరి. ఇతని తండ్రి వేంకటా ర్యుడు. ఈ కవి తుంగభద్రాతీర ప్రాంతము లందలి వాడు. క్రీ. శ. 18 వ శతాబ్దికి చెందినవాడు.
15	13	సమ.	బాగున్నది	అము.	ఈ ప్రతి 1941 లో లిఖింపబడినది. చెంగల్పట్టు జిల్లా యందలి తంద్ర గ్రామమున కీ॥ శే॥ మానవల్లి రామకృష్ణ కవిగారు సేకరించిన తాళపత్ర ప్రతి ననుసరించి వ్రాయబడినది. ఈ పద్య కావ్యమున మూడాశ్వాసములున్నవి. ఈ కవి వెలనాటి శాఖీయుడు. భారద్వాజస గోత్రుడు. తండ్రి అమ్మనమంచి చిన యాశ్వ రార్యుడు. తల్లి మంగాంబ. ఈ కవి బాలాంబికా కృపాలబ్ధ సుధాసార సరళ వాక్కవితా విచక్షణుడు. కాలము తెలియదు.
28	21	సమ.	ప్రాతబడినది	ము.	1924 లో ప్రతి వ్రాయబడిన ప్రస్తుత శతక ములో నూరు పద్యములు గలవు. ఇది మఱి యొక ప్రతి వ్రాసి యుద్ధరింపదగినది. 'కృష్ణ! హరీ! యదువంశభూషణా!' అను మకుటముతో గూడిన యీ శతకమును రచించిన జూలూరి అప్పయ్య క్రీ. శ. 19 వ శతాబ్ది పూర్వార్థమున నుండిన ప్రసిద్ధ పండిత కవి. భాషాపోషకుడైన

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
68	6694 F	యోగషడస్థలం *Yogaṣaḍasthalam*	—	21 X 16.5	7
69	7221	యోగీశ్వరవిలాసము *Yogīśvara Vilāsamu*	సిద్ధయోగీంద్రుడు *Siddhayogīndruḍu*	21 X 16.5	75

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
					సి. పి. బ్రౌన్‌దొర కాశ్రితుడు. అనేక గ్రంథ రచయిత. మనుచరిత్రాది ప్రబంధములకు వ్యాఖ్యాత. ఈ శతకము క్రీ. శ. 1893 లో మద్రాసు నందలి కళారత్నాకర ముద్రాక్షరశాల యందు ముద్రితమైనది. ఈ ముద్రణమున 'శ్రీనివాసతారావళి' 'రామపంచాశత్కందములు' _ అను ఈ కవి లఘుకృతులీ శతకముతో పాటుగ ఒకే సంపుటముగా ముద్రింపబడియున్నవి. ఈ శతకమునకు R 2391, D 2992 అను మఱి రెండు కాగితపు ప్రతులు ఈ గ్రంథాలయమున గలవు.
15	16	సమ.	బాగున్నది	అము.	ఈ వేదాంతగ్రంథము సంస్కృత శ్లోకములలో రచింపబడినది. ఇది తంగ్రడ గ్రామములో లభించిన తాళపత్ర ప్రతియందలి యేకదేశమునకు నకలు. ప్రస్తుత వ్రాత ప్రతిలో నిది 187 వ పుట నుండి 200 వ పుట వరకు విస్తరించి యున్నది. ఇది 1941 లో వ్రాయబడిన ప్రతి.
15	20	సమ.	బాగున్నది	ము.	శైవమతశాఖకు చెందిన ఈ వేదాంత గ్రంథము ద్విపదలో రచింపబడినది. ఈ గ్రంథాలయమున గల 6694 A అను కాగితపు ప్రతి కిది పుత్రికగా తోచును. D 1179 (తా.) ప్రతితో గూడ ఈ గ్రంథాలయమున ఈ కృతికి మూడు ప్రతులున్నవి. రచయిత యగు సిద్ధయోగీంద్రుడు అలంపురక్షేత్రమున వెలసియున్న బాలబ్రహ్మేశ్వరుని కృపవలన కవిత్వమును బడసిన శివయోగివర్యుడు. భ్రాజత్‌ఖాన్ అను మహమ్మదీయు డీకృతికి ప్రేరకుడై యండుట

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
70	6694 A	యోగీశ్వర విలాసము *Yogiśvara Vilāsamu*	సిద్ధయోగీంద్రుడు *Siddhāyogīndruḍu*	21 X 16.5	73
71	7285	రఘునాథ నాయకాభ్యుదయము *Raghunātha nāyakābhyudayamu*	విజయరాఘవ నాయకుడు *Vijayarāghava nāyakuḍu*	21 X 17	142

Lines 7	Letters 8	Extent 9	Condition 10	Published Yes or No 11	Additional Particulars 12
					యొక విశేషము. ఈ ప్రతి చివర కొన్ని పుటలలో 'షడ్లింగాల వివరణము' అను లఘుకృతి (వచనము) కలదు. ఈ ద్విపద కృతి మద్రాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయము వారి 'బులెటిన్' లో ముద్రితము. పరి: తీర్థం శ్రీధరమూర్తి. i) BGOML Vol. X No. 1, 1957. పుటలు : 55 – 69. ii) BGOML Vol. X No. 2, 1957, పుటలు : 49 - 71.
15	12	సమ.	బాగున్నది	ము.	కీ॥ శే॥ మానవల్లి రామకృష్ణకవి చెంగల్పట్టు జిల్లా యందలి తండ్ర గ్రామమున సేకరించిన తాళపత్ర ప్రతికి పుత్రిక. ఈ వ్రాత ప్రతిలో 1) 6694 (బి) షడ్లింగాల వివరం (వచనము) 73 - 83 పుటలు. 2) 6694 (సి) వేదాంత శాస్త్రం (వచనము) 83 - 94 పుటలు. 3) 6694 (డి) వేదాంతసారం (ద్విపద) 95 - 173 పుటలు. 4) 6694 (ఇ) పంచాక్షరం (వచనము) 174 - 186 పుటలు. 5) 6694 (యఫ్)యోగషడస్థలం (సంస్కృత శ్లోకములు) 187 - 200 పుటలు. అను ఇతర లఘుకృతులు కలవు.
15	13	అసమ.	బాగున్నది	ము.	ఈ వ్రాత ప్రతిలో మొదటి రెండాశ్వాసములు పూర్తిగను, మూడవ ఆశ్వాసమున కొంత భాగము కలవు. ఇది 1946 లో తంజావూరు

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
72	7239	రఘువంశము *Raghuvaṃśamu*	అవుదూరి కిచ్చయ *Avuḍūri Kiccaya*	21 X 16.5	435
73	7015	రసప్రదీపిక *Rasapradipika*	ముడుంబ వేంకటాచార్యుడు *Muḍumba Veṅkaṭācāryuḍu*	20 X 16.5	57
74	7223	రాధికాసాంత్వనము *Rādhikāsāntvanamu*	సముఖము వేంకటకృష్ణప్ప నాయకుడు *Samukhamu Veṅkaṭakṛṣṇappa Nāyakuḍu*	21 X 16.5	49

Lines 7	Letters 8	Extent 9	Condition 10	Published Yes or No 11	Additional Particulars 12
					శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 334 (తా.) ప్రతి ననుసరించి వ్రాయబడినది. ఈ ద్విపద కావ్యము తంజావూరు సరస్వతీ మహల్ సీరీస్ (సంఖ్య 32) గా మదరాసు ప్రభుత్వము వారిచే 1951 లో ప్రచురింపబడినది.
15	20	సమ.	బాగున్నది	అవు.	1945 లో ప్రతి లిఖింపబడినది. ఈ ప్రబంధములో పది యాశ్వాసములు సమగ్రముగా కలవు. ఇది మద్రాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయమున గల D 663 (కా.) ప్రతికి పుత్రిక. ఈ కవి హరితసగోత్రుడు. నందవర శాఖీయుడు. గురవయామాత్యుని పుత్రుడు. క్రీ. శ. 17 వ శతాబ్ది చివరి భాగమున నుండిన వాడు.
22	19	సమ.	ప్రాతబడినది	ము.	ఈ ప్రతిలో లేఖకుడు బాలగ్రహ చికిత్సలు, యంత్రములు, వైద్యపుచిట్కాలు - మున్నగు వాటిని గూర్చి వ్రాసికొని యున్నాడు. 'రస ప్రదీపిక' క్రీ. శ. 1932 లో మాదేటి సన్యాసయ్య అండ్ సన్సు, (రాజమహేంద్రవరము) వారిచే ప్రకటితము.
15	17	సమ.	బాగున్నది	ము.	ఇది యేకాశ్వాసాత్మకమైన శృంగార ప్రబంధము. ఈ గ్రంథము చెన్నపురి వావిళ్లవారిచే ముద్రితము (1931).

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
75	6807 C	రామపంచాశత్కందములు *Rāmapañcāśatkandamulu*	జూలూరి అప్పయ్య *Jūlūri Appayya*	31 X 19	6
76	6802	రామాభ్యుదయము *Rāmābhyudayamu*	అయ్యలరాజు రామభద్ర కవి *Ayyalarāju Rāmabhadrəkavi*	31.5 X 19	242
77	6807 B	రుక్మిణీ దండకము *Rukmiṇidaṇḍakamu*	కూచిమంచి తిమ్మకవి(?) *Kūcimañci Timmakavi (?)*	31 X 19	3
78	6807 A	రుక్మిణీపరిణయము *Rukmiṇīpariṇayamu*	కూచిమంచి తిమ్మకవి *Kūcimañci Timmakavi*	31 X 19	78

Lines 7	Letters 8	Extent 9	Condition 10	Published Yes or No 11	Additional Particulars 12
27	21	సమ.	మిక్కిలి ప్రాతబడినది	ము.	ఇది 6807 (కా.) ప్రతియం దేకదేశము, ప్రతి వ్రాసి యుద్ధరింప దగి యున్నది. ఇది యీ ప్రతిలో 109 వ పుట నుండి 114 వ పుట వరకు విస్తరించి యున్నది. ఇది మదరాసు నందలి కళారత్నాకర ముద్రాక్షరశాలలో క్రీ. శ. 1893 లో ముద్రితము.
28	18	సమ.	ప్రాతబడినది	ము.	ఇది యెనిమిదాశ్వాసముల సమగ్ర ప్రబంధము. ఇది వావిళ్ల ప్రచురణ, చెన్నపురి (1931).
37	20	సమ.	చాల ప్రాతబడినది	ము.	ఇది 1924 లో వ్రాయబడిన ప్రతి. 6807 (కా.) ప్రతియం దేకదేశము. వెంటనే ప్రతి వ్రాసి యుద్ధరింపదగియున్నది. ఈ ప్రతిలో 78, 81, 83 పుటలయందీ దండకము కలదు.
37	20	సమ.	చాల ప్రాతబడినది	ము.	1924 లో వ్రాయబడిన ప్రతి. ఈ ప్రబంధములో నయిదాశ్వాసములు కలవు. ఇది యీ ప్రతిలో 78 వ పుట వరకు విస్తరించి యున్నది. ఈ గ్రంథాలయమున D 727 (తా.), D 728 (తా.) అను మఱి రెండు ప్రతులు గలవు. ఈ కవి 18 వ శతాబ్దమున పిఠాపురమున నుండినవాడు. కవిసార్వభౌమ బిరుదాంకితుడు. బహుగ్రంథ కర్త. కుక్కుటేశ్వర వరప్రసాద లబ్ధ కవితా సామ్రాజ్య ధురంధరుడు. ఈ గ్రంథము చెన్నపురి యందలి కళారత్నాకర ముద్రాక్షరశాలలో విజయ సంవత్సర చైత్ర మాసమున (క్రీ. శ. 1893 వ సంవత్సరములో) ముద్రితము.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
79	7234	లక్షణదీపిక *Lakṣaṇadipika*	వా ర్తాకవి రఘునాథయ్య (?) *Vārtākavi* *Raghunāthayya (?)*	21 X 16.5	256
80	695	లక్ష్మీసహస్రము-సటీకము *Lakṣmīsahasramu-saṭīkamu*	వేంకటాధ్వరి *Veṅkaṭādhvari*	33.5 X 21	32
81	7269	వనమాలీ విలాసము *Vanamālīvilāsamu*	సూరయామాత్యుడు *Sūrayāmātyuḍu*	20.5 X 16.5	143
82	7060	వసుంధరాపరిణయము *Vsundharāpariṇayamu*	నెల్లూరి వీరరాఘవకవి *Nellūri* *Vīrurāghavakavi*	21 X 16.5	339

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
15	16	సమ.	బాగున్నది	అము.	ఇది యేకాశ్వాసముగా రచింపబడిన లక్షణ గ్రంథము. మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయమున గల D 1329 (కా.) ప్రతికి పుత్రిక కావచ్చు.
30	18	అసమ.	బాగున్నది	అము.	వేంకటాధ్వరి యను కవి 'లక్ష్మి సహస్ర' మను స్తుతి గ్రంథమును సంస్కృతమున రచించెను. అందలి మొదటి పదునాలు శ్లోకముల కింద తెలుగులో టీక వ్రాయబడినది. టీకా కర్త పేరు తెలియరాదు. ఈ కవి తల్లి దండ్రులు అలమేలు మంగమ్మ, వేంకట నారా యణాచార్యులు. పితామహుడు, గురువు వేంకట రంగాచార్యులు.
15	20	అసమ.	బాగున్నది	అము.	ఇది R 1053 (కా.) అను ప్రతికి పుత్రిక. కవి ఇంద్రేశ్వర వర ప్రసాద లబ్ధ కవితా సార సారస్వతుడు. తండ్రి పేరు నారనామాత్యుడు. ఈ ప్రతిలో గ్రంథావతారికా భాగము, కథా ప్రారంభము లేవు. తొలి మూడాశ్వాసములు సమగ్రముగను, నాల్గవ యాశ్వాసమున కొంత వరకును గలవు.
16	15	సమ.	బాగున్నది	అము.	ఇది యైదాశ్వాసముల శృంగారప్రబంధము. ఐదవయాశ్వాసము చివర గద్యలేదు. ఈ ప్రతి 1942 లో లిఖింపబడినది. మదా్రసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయమున గల R 1051 (కా.) ప్రతి కిది పుత్రిక. ఇది నెల్లూరు నుండి పూండ్ల రామకృష్ణయ్య సంపాదకత్వమున వెలువడి చుండిన 'అముద్రిత గ్రంథ చింతామణి' యను పత్రికలో నొకప్పుడు

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
83	7232	వాణీవిలాస వనమాలిక *Vāṇīvilāsavanamālika*	తేకుమళ్ల రంగశాయికవి *Tekumaḷḷa Raṅgaśāyikavi*	21 X 16.5	964
84	6805 B	వాసవదత్తా పరిణయము *Vāsavadattā Pariṇaymu*	వక్కలంక వీరభద్రకవి *Vakkalaṅka Virabhadrakavi*	32 X 20	100
85	7287	విజయరాఘవ కల్యాణము *Vijayarāghava Kalyāṇamu*	కోనేటి దీక్షితచంద్రుడు *Koneṭi Dīkṣhitacandruḍu*	21.5 X 16.5	163

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
					ముద్రితమైనను, నేడలభ్యము. కవి కూడ నెల్లూరు వాడే యగుట ఇందలి విశేషము. ఇతడు మదనగోపాల వరప్రసాద సమాసాదిత సారస్వతుడు.
15	16	సమ.	బాగున్నది	ము.	ఇది నాల్గాశ్వాసముల ప్రబంధము. ఈ గ్రంథము మదారిసు గవర్నమెంట్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ సీరీస్ నెం. 28 గా 1953 లో ప్రచురింపబడినది.
35	20	అసమ.	కడు శిథిలము	ము.	ఇది యైదాశ్వాసముల శృంగార ప్రబంధము. ఐదవ యాశ్వాసములో కొంతవరకే కలదు. ఈ వ్రాత ప్రతికి ప్రత్యంతరము మృగ్యము. కనుక వెంటనే మఱియొక ప్రతి వ్రాసి యుద్ధరింప దగియున్నది. ఈ కవి క్రీ. శ. 17,18 శతాబ్దుల నడిమి (1680 – 1740) కాలమున నుండెను. భారద్వాజస గోత్రుడు. జగ్గాంబ, భాస్కరకవి తల్లి దండ్రులు. ఏనుగు లక్ష్మణ కవి కీతడు సమకాలికుడు. ఈ గ్రంథము రాజమహేంద్రవర వాస్తవ్యుడగు వక్కలంక భీమ శంకరము గారిచే నచటి శ్రీ వివేక వర్ధనీ ముద్రాక్షరశాల యందు క్రీ. శ. 1897 లో ముద్రింప బడినది. ఇది యవశ్యము పునర్ముద్రణార్హమైయున్న రసవత్కృతి.
15	20	సమ.	బాగున్నది	ము.	ఇది తంజావూరు శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 602 (తా.) ప్రతికి పుత్రిక. 1941 లో వ్రాయబడినది. ఈ కృతి రచనాకాలము క్రీ. శ. 1669 సౌమ్య

Serial No.	Acces-sion No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
86	7291	విజయ రాఘవ చంద్రికా విలాసము *Vijayarāghava Candrikā Vilāsamu*	కామరుసు వేంకటపతి సోమయాజి *Kāmarusu Veṅkaṭapati Somayāji*	21 X 17	84
87	7267	విక్రమార్కుని కథలు *Vikramārkuni Kathalu*	కొండయ్య *Koṇḍayya*	21 X 16.5	445
88	7298	విప్రనారాయణ చరిత్రము *Vipranārāyaṇa caritramu*	విజయరాఘవనాయకుడు *Vijayarāghava nāyakuḍu*	21.5 X 17	101

Lines 7	Letters 8	Extent 9	Condition 10	Published Yes or No 11	Additional Particulars 12
					సంవత్సరము. ఈ యక్షగానము ఆంధ్ర విశ్వకళా పరిషత్తు వారిచే (కాకినాడ, జార్జి ప్రెస్సునందు) 1956 లో ప్రచురింపబడినది. (ప్రచురణ సంఖ్య – 56)
15	19	సమ.	బాగున్నది	ము.	ఈ యక్షగాన కృతి తంజావూరు శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 603 (తా.) ప్రతికి పుత్రిక. 1941 లో వ్రాయబడినది. ఆంధ్ర విశ్వకళా పరిషత్తు వారిచే (కాకినాడ, జార్జి ప్రెస్సు నందు) 1956 లో ప్రచురింపబడినది. (ప్రచురణ సంఖ్య – 56)
15	10	సమ.	బాగున్నది	అము.	ఇది యైదాశ్వాసముల ద్విపదకావ్యము. మదార్సు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయమున గల D 1180 (కా.) ప్రతికి పుత్రిక. శ్రీ వేంకటేశ్వరున కంకితము. ఈ కవి తండ్రి పేరు తిమ్మకవి.
15	15	సమ.	బాగున్నది	ము.	ఈ ప్రతి 1946 లో లిఖింపబడినది. తంజావూరు శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 617 (తా.) ప్రతి కిది పుత్రిక. ఈ యక్షగాన రచనాకాలము క్రీ. శ. 1652 నందన సంవత్సరముగా తెలియుచున్నది. ఇది తంజావూరు సరస్వతీ మహల్ లైబ్రరీ వారిచే 1950లో ముద్రితము, పరి: వి. సుందరశర్మ, ఎ. మహదేవశాస్త్రి.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
89	7229	విష్ణుమాయావిలాసము *Viṣṇumāyāvilāsamu*	ఎఱగుడిపాటి వెంకటకవి *Eragudipāṭi Veṅkaṭakavi*	21 X 17	563
90	7206	వీరభూపాలీయము *Vīrabhūpālīyamu*	—	21 X 16.5	89
91	7303	వేంకటశైలనాయకా శతకము *Veṅkaṭaśailanāyəkā Śatakamu*	—	21 X 16.5	9

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
15	20	సమ.	బాగున్నది.	అము.	ఐదాశ్వాసముల ప్రబంధము. ఈ ప్రతి 1945లో లిఖింపబడినది. మద్రాసు పభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయమున గల D 789 (కా.) ప్రతి కిది పుత్రిక. ఈ కవి భారద్వాజసగోత్రుడు. ఇతని తండ్రి నరసామాత్యుడు.
15	15	అసమ	బాగున్నది	ము.	ఈ లక్షణ గ్రంథమునకు ఆద్యంతములు లేవు. ఈ ప్రతి 1944 లో లిఖింపబడినది. మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయమున గల D 1319 (కా.) ప్రతి కిది పుత్రిక. R 1212 (కా.) ప్రతితో కలిపి, ఈ గ్రంథాలయమున మొత్తము రెండు ప్రతులున్నవి. ఇది మద్రాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయము వారి బులెటిన్ లో ప్రకటింపబడినది. చూ: వాల్యూమ్ XIX (1969), 1, 2 సంచికలు. పరి: తీర్థం శ్రీధరమూర్తి.
15	21	అసమ.	బాగున్నది	ము.	1946 లో వ్రాయబడిన యీ ప్రతిలో పదునైదు పద్యములు మాత్రమే కలవు. ఇది తంజావూరులోని శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 828 (తా.) ప్రతికి పుత్రిక. ఇందలి మొదటి రెండు పద్యములు "వేంకటనగాధ్యక్ష! జగద్రక్షకా!" అను మకుటముతో, తక్కిన పదమూడు పద్యములు "వేంకటశైలనాయకా!" యను మకుటముతో నున్నవి. ఇది తిరుమల తిరుపతి దేవస్థానము వారిచే

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
92	7299	వేంకటాచల విలాసము *Veṅkaṭācalavilāsamu*	తెనాలి రామకృష్ణకవి *Tenāli Rāmakṛṣṇakavi*	21 X 17	71
93	7289	వేంకటేశ విన్నపములు *Veṅkaṭeśavinnapamulu*	శాహ మహారాజు *Śāhamahārāju*	21.5 X 17	108
94	7286	వేంకటేశ్వర విన్నపాలు *Veṅkaṭeśwara Vinnapālu*	తాళ్లపాక కవులు (?) *Tāḷḷapāka Kavulu (?)*	20.5 X 17	101

Lines 7	Letters 8	Extent 9	Condition 10	Published Yes or No 11	Additional Particulars 12
					"శ్రీ వేంకటేశ్వర లఘు కృతులు" (1948) అను గ్రంథమున ముద్రింపబడినది. (శ్రీ వేంకటేశ్వర ఓరియంటల్ సీరీస్ నెం. 16). పరి: వేటూరి ప్రభాకరశాస్త్రి.
15	14	అసమ.	బాగున్నది	ము.	తంజావూరు శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 258 (తా.) ప్రతికి పుత్రిక. ఇది తెనాలి రామకృష్ణకవి రచించిన ఘటికాచల మాహాత్మ్యమందలి యేకదేశమే గాని, ప్రత్యేక ప్రబంధముకాదు. ఇది పై ప్రబంధమున ద్వితీయాశ్వాసములో ఋషులు వేంకటాచలమును సందర్శించు సందర్భమును గూర్చి వివరించు కథాసందర్భము గలది. 'ఘటికాచల మాహాత్మ్యము' ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ, (హైదరాబాదు) వారిచే ప్రచురింపబడినది (1969). పరి: డా॥ కేతవరపు వేంకటరామకోటిశాస్త్రి.
15	20	సమ.	బాగున్నది	అము.	దీని మాతృక తంజావూరు లోని శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గలదు.
15	16	అసమ.	బాగున్నది	అము.	ఈ ప్రతి 1946 లో వ్రాయబడినది. తంజావూరు శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 465 (తా.) ప్రతి కిది పుత్రిక. ఈ రచన తాళ్లపాక వంశ కవులదవునో కాదో తెలియదు.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
95	6694 C	వేదాంతశాస్త్రము *Vedāntaśāstramu*	—	21 X 16.5	12
96	6694 D	వేదాంతసారం *Vedāntasāram*	గురుబసవయ్య *Gurubasavayya*	21 X 16.5	79
97	7219	వేదాంతసారము *Vedāntasāramu*	గురుబసవయ్య *Gurubasavaypya*	20.5 X 16.5	59
98	7226	శంకర విజయము (ఆచార్య విజయము) *Śaṅkara Vijayamu* *(Ācārya Vijayamu)*	ఆలూరి కుప్పనకవి *Ālūri Kuppanakavi*	21 X 17	500

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
15	15	సమ.	బాగున్నది	అము.	ఇది 6694 అను సంఖ్యగల కాగితపు ప్రతిలోని యొక భాగము. ఈ వేదాంత వచన గ్రంథము ప్రస్తుత ప్రతిలో 83 వ పుట నుండి 94 వ పుట వరకు గల 12 పుటలలో వ్రాయ బడియున్నది.
15	12	సమ.	బాగున్నది	అము.	ఇది కూడ పై కాగితపు ప్రతిలోని యొక భాగమే. ఈ వేదాంత (మంజరీ ద్విపద) గ్రంథము పైవ్రాత ప్రతిలో 95 వ పుట నుండి 173 వ పుట వరకు గల 79 పుటలలో విస్తరించి యున్నది.
15	20	సమ.	బాగున్నది	అము.	ఇది తంత్ర గ్రామములో లభించిన తాళపత్ర ప్రతి యందలి యేకదేశమునకు పుత్రిక. 6694 D కాగితపు వ్రాత ప్రతియు, ఇదియు నొకటే యై యున్నవి. దీనికి సంబంధించిన వివరమును మీద చూడదగును. ఇది యొక శైవ వేదాంత గ్రంథము.
15	16	సమ.	బాగున్నది	ము.	ఇది చెంగల్పట్టు మండలమునందలి 'తంత్ర' గ్రామములో లభించిన యొకానొక తాళపత్ర ప్రతికి పుత్రిక. ఈ గ్రంథాలయమున ఈ కృతికి R 138 (తా.) R 1517 (కా.), R 721 (కా.), R 1013 (కా.) — అను సంఖ్యలు గల మఱి నాలుగు వ్రాత ప్రతులు కలవు. ఈ కవి కస్తూరి రంగకవికి శిష్యుడు. "ఆంధ్ర కాళిదాసు" అనునది యీతని బిరుదము. ఆఱాశ్వాసములు గల యీ ప్రబంధము

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
99	7220	శివకామసుందరీశతకము *Śivakāmāsundarī Śatakamu*	—	21 X 16.5	19
100	7014	శివరహస్యఖండము *Śivarahasyakhaṇḍamu*	కోడూరి వేంకటాచలకవి *Koḍūri Veṅkaṭācalakavi*	19 X 16	186
101	7268	శివలీలావిలాసము *Śivalīlāvilāsamu*	నిశ్శంక కొమ్మనామాత్యుడు *Niśśaṅka Kommanā-mātyuḍu*	21 x 17	256

Lines 7	Letters 8	Extent 9	Condition 10	Published Yes or No 11	Additional Particulars 12
					మద్రాసునందలి వివేకవిద్యానిలయ ముద్రాక్షరశాలయందు (శంకర వెంకట్రావుచే) ముద్రింపబడినది (1868). ఈ కవి క్రీ. శ. 18 వ శతాబ్ది యుత్తరార్ధమున నుండినవాడు. శ్రీ లక్ష్మీనృసింహ దేవదయాసంపాదిత సరస సాహిత్య విరాజితుడు. ఈ గ్రంథ మాదేవునికే యంకితము.
15	20	అసమ.	బాగున్నది	అము.	ఈ యసమగ్ర వ్రాత ప్రతిలో 47 పద్యములు మాత్రమున్నవి. ఇది D 1778 (తా.) సంఖ్య గల ప్రతి ననుసరించి వ్రాయబడినది. ఈ గ్రంథాలయమున దీనికి D 1773 (తా.), D 1779 (తా.) అను మఱి రెండు వ్రాత ప్రతులుకూడ కలవు.
20	26	అసమ.	ప్రాతది	అము.	క్రీ. శ. 1898 నాటి యీ వ్రాత ప్రతిలో దక్ష కాండమునందలి నాలుగాశ్వాసములు గలవు. ప్రథమాశ్వాసారంభ భాగము లేదు. ఈ గ్రంథాలయమున R 176 (తా.), R 80(తా.), 7687 (తా.). 7686 (తా.), 7685 (తా.) అను మఱి యైదు వ్రాత ప్రతులు గలవు. వీనిలో శివ రహస్య ఖండము యొక్క వేర్వేఱు భాగము లున్నవి. ఈ కవి క్రీ. శ. 17 వ శతాబ్ది పూర్వార్ధమున నుండిన వాడు 'బాల సరస్వతి' బిరుదాంచితుడు.
15	21	అసమ.	బాగున్నది	అము.	ఈ వ్రాత ప్రతిలో మొదటి రెండాశ్వాసములు మాత్రము కలవు. ప్రథమాశ్వాసము మొదట కొంత గ్రంథ పాతము గోచరించుచున్నది.

Serial No.	Acces-sion No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
102	4538	శుకసప్తతి *Śukasaptati*	పాలవేకరి కదిరీపతి *Pālavekari Kadirīpati*	21 X 16.5	407

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
					ఇది R 1026 (కా.) ప్రతికి పుత్రిక. దీనితో మొత్తము రెండుప్రతు లీ గ్రంథాలయమున నున్నవి. ఈ గ్రంథమందలి పీఠికా భాగమును మల్లంపల్లి సోమశేఖర శర్మగారు History of the Reddy Kingdoms అను గ్రంథమున 'అను బంధము' గా చేర్చినారు. నిశ్శంక కొమ్మనామాత్యుడు శ్రీనాథునకు సమకాలికుడైన కవి.
15	16	అసమ.	బాగున్నది	ము.	ఇందు ప్రథమాశ్వాసము లేదు. ఈ ప్రతి 1941 నాటిది. ఇందులో 2, 3 ఆశ్వాసములు పూర్తి గను, నాల్గవ యాశ్వాసమున కొంత మేర కలవు. ఇది చెంగల్పట్టు జిల్లా, తంత్ర గ్రామ వాస్తవ్యు డగు యస్. కృష్ణస్వామిఅయ్యంగారి వద్ద నుండిన తాళ పత్ర ప్రతికి పుత్రిక. ఇందు చివర 389వ పుట నుండి 407వ పుట వరకు 'అనుక్రమణిక' ఇయ్య బడినవి. 7222 (కా.) అను మఱియొక ప్రతి యీ గ్రంథాలయమున నున్నది. కదిరీపతి తెలుగున వెలసిన రాజ కవులలో నొకడు. ఆంధ్ర కర్ణాట దేశముల కూడలిలోని తాడిగోళ్ల పురమున కధిపతి. కదిరి నృసింహస్వామి యనుగ్రహమున తనకు కవిత్వ మబ్బినట్లు చెప్పుకొన్నాడు. క్రీ. శ. 17 వ శతాబ్దిలో నుండినవాడు. ఈ కథా కావ్యము చెన్నపురి వావిళ్ల వారిచే 1935 లో ప్రకటితము. ఆం. ప్ర. సాహి. అకాడెమీ 1979 లో దీనిని మరల ప్రచురించినది. పరి : ఆచార్య బిరుదురాజు రామరాజు.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
103	7222	శుక సప్తతి *Śukasaptati*	పాలవేకరి కదిరీపతి *Pālavekari* *Kadirīpati*	21 X 16.5	168
104	7011	శూద్రధర్మములు *Śūdradharmamulu*	పాలెపు లక్ష్మణరాజమంత్రి *Pālepu* *Lakṣmaṇarāja mantri*	34 X 21	235
105	7290	శ్రీకృష్ణలీలావిలాసము *Śtīkṛṣṇalīlāvilāsamu*	అక్కయ కవి *Akkaya Kavi*	21.5 X 17	53
106	7302	శ్రీకృష్ణవిలాసము *Śrīkṛṣṇa vilāsamu*	చల్లా(చల్ల ?)పల్లి వెంకనార్యుడు *Callāpalli* *Veṅkanāryuḍu*	21.5 X 16.5	483

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
16	15	అసమ.	బాగున్నది	ము.	మదారిసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయమున గల D 833 (కా.) ప్రతికి పుత్రిక. ఇందు చతుర్థాశ్వాస మొకటే కలదు. ఈ గ్రంథము వావిళ్లవారిచే 1935 లో ముద్రితము. చూ : పై వివరణము.
37	20	సమ.	చాల ప్రాతది	అము.	ఈ గ్రంథము అవశ్యము ప్రతి వ్రాపి యుద్ధరింపదగియున్నది.
15	14	సమ.	బాగున్నది	ము.	తంజావూరు శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 478 (తా.) ప్రతి ననుసరించి వ్రాయబడినది. ఆంధ్ర విశ్వకళా పరిషత్తు వారిచే "యక్షగానములు" 4 వ సంపుటమున 1959 లో ముద్రితము. ఈ కవి శ్రీరామ మంత్రి పౌత్రుడు. తిమ్మయ దండనాథుని పుత్రుడు. ఈ యక్షగాన కృతి శ్రీ రంగేశ్వరున కంకితము.
15	14	సమ.	బాగున్నది.	అము.	తంజావూరు శరభోజీ సరస్వతీ మహల్ గ్రింథాలయమున గల D 270 (తా.) ప్రతికి పుత్రిక. ఈ కవి మౌద్గల్యసగోత్రుడు. రంగనామాత్య పుత్రుడు. వేంకటేశ్వరుని కరుణచే కవిత బడసినవాడు. రాగతాళ చింతామణి, తాళదళ ప్రాణ ప్రదీపిక అను గ్రంథములను రచించిన పోలూరిగోవిందకవికి తడు మిత్రుడు.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
107	6807 C	శ్రీనివాస తారావళి *Śrīnivāsatāravaḷi*	జూలూరి అప్పయ్యకవి *Jūlūri Appayyakavi*	31 X 19	7
108	7114	శ్రీనివాస విలాస సేవధి *Śrīnivāsa vilāsa sevadhi*	శ్రేష్ఠలూరి వేంకటార్యుడు *Śreṣṭhalūri* *Veṅkaṭāryuḍu*	21.5 X 17.5	588
109	6277	శ్రీపాదరేణు ప్రభావము *Śrīpādareṇuprabhāvamu*	రేవణూరి వేంకటార్యుడు *Revaṇūri* *Veṅkaṭāryuḍu*	21 X 17	93

Lines 7	Letters 8	Extent 9	Condition 10	Published Yes or No 11	Additional Particulars 12
34	18	సమ.	వ్రాతబడినది	ము.	ఇది 27 పద్యముల లఘుకృతి. దీని ముద్రిత ప్రతు లీనాడు లభించుట లేదు. కావున నిది వీలైనంత త్వరలో ప్రతి వ్రాసి యుద్ధరింప దగి యున్నది. ఈ వ్రాతప్రతిలో ఇది 85 వ పుట నుండి 91 వ పుట వరకు - 7 పుటలలో వ్రాయబడియున్నది. ఈ పండితకవి భాషోద్ధారకుడగు సి. పి. బ్రౌనుదొరయొద్ద నుండిన విద్వాంసులలో ప్రముఖుడు. దొరగారి యాదేశానుసారము మనుచరిత్రము, విజయ విలాసము వంటి యనేక ప్రబంధముల కీయన వ్యాఖ్యానములను రచించెను. విద్వాంసుడు 'శ్రీనివాసతారావళి' మదరానునందలి ఊ॥ పుష్పరథ సెట్టిగారి కలారత్నాకర ముద్రాక్షర శాలలో క్రీ. శ. 1893 న ముద్రితము.
15	14	సమ.	బాగున్నది	ము.	ఇది యాఱాశ్వాసముల ద్విపద కావ్యము. ఈ వ్రాత ప్రతి మద్రాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయమున గల D 1044 (కా.) ప్రతి ననుసరించి 1943 లో వ్రాయబడినది. R 760 (కా.), R 1605 (కా.) అను మఱి రెండు వ్రాతప్రతు లీ గ్రంథమున గలవు. ఈ కవి క్రీ. శ. 17 వ శతాబ్దికి చెందినవాడు. ఈ గ్రంథము శ్రీ వేంకటేశ్వర ఓరియంటల్ సీరీస్ సం. - 47 గా తి. తి. దేవస్థానము వారిచే 1954 లో ప్రచురింపబడినది. పరి: కోరాడ రామకృష్ణయ్య,
15	17	అసమ.	బాగున్నది	ము.	ఈ వ్రాత ప్రతిలో అవతారిక కొంత లోపించినది. మొదటి మూడు ఉల్లాసములు పూర్తిగ, నాలుగవ యుల్లాసమున కొంతవరకును గలవు,

Serial No.	Acces-sion No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
110	693	శ్రీమద్రామాయణము - ఉత్తరకాండ (ఆంధ్ర టీకా సహితము) *Śrīmadramāyaṇamu - Uttarakāṇḍa (Āndhraṭīkāsahitamu)*	వాల్మీకి *Vālmīki*	33 X 21	16
111	6694 B	షడ్లింగాల వివరం *Ṣaḍliṅgāla vivaram*	—	21 X 16.5	11

Lines 7	Letters 8	Extent 9	Condition 10	Published Yes or No 11	Additional Particulars 12
					కవి దీనిని 'నిస్సహాయ కావ్య' మని పేర్కొన్నాడు. ఈ కవి సుప్రసిద్ధ సంకీర్తనాచార్యుడు, పద కవితా పితామహుడునైన తాళ్లపాక అన్నమాచార్యుల దౌహిత్రుడు. తిరుమల కొండయార్యుని పుత్రుడు. శ్రీవత్సగోత్రుడు. ఈ కావ్యమున శ్రీవేంకటేశ్వరస్వామివారి శ్రీపాదరేణుమహిమ సంవాదాత్మకముగా వర్ణింపబడెను. భక్తిరసభరితమైన యీ రచన తి. తి. దేవస్థానము వారిచే శ్రీ వేంకటేశ్వర ఓరియంటల్ సీరీస్ సం. - 53 గా 1955 లో ముద్రితము. పరి: పి. బాలకృష్ణమూర్తి.
45	24	అసమ.	బాగున్నది	అము.	ఈ వ్రాత ప్రతిలో ప్రథమ సర్గయందలి కొన్ని శ్లోకములకు టీక (ప్రతి పదార్థము) వ్యావహారిక భాషలో వ్రాయబడినది. శ్లోకము, ప్రతిపదార్థము, తాత్పర్యము — ఈ క్రమమిందున్నది. ఈ టీకాకారునిపే రెచ్చటను గ్రంథమందు లేదు. ఈతని తల్లిదండ్రులు అలమేలు మంగమాంబా వేంకటనారాయణాచార్యులు. పితామహుడు వేంకటరంగాచార్యులు.
15	15	సమ.	బాగున్నది	అము.	ఈ ప్రతి 1941 లో లిఖింపబడినది. తంద్ర యను గ్రామములో లభించిన తాళ పత్రప్రతి కిది పుత్రిక. ఇది యీ ప్రతిలో 73వ పుట నుండి 83వ పుట వరకు గలదు. ఇది యొక వేదాంత (వచన) గ్రంథము.

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
112	7108	సకలనీతికథానిధానము *Sakalanītikathānidhānamu*	కూచిరాజు ఎఱ్ఱయ *Kūcirāju yerraya*	21 X 17	479
113	6609 B	సుప్రభాత స్తవము *Suprabhātastavamu*	తాళ్ల పాక పెదతిరుమలాచార్యులు *Tāḷḷapāka Pedatirumalācāryulu*	21 X 16.5	8

Lines	Letters	Extent	Condition	Published Yes or No	Additional Particulars
7	8	9	10	11	12
21	22	సమ.	బాగున్నది	ము.	ఇది యైదాశ్వాసముల పద్యకావ్యము. ఈ ప్రతి 1943 లో లిఖింపబడినది. మద్రాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయమున గల D 857(కా.), D 858(కా.) అను ప్రతుల ననుసరించి వ్రాయబడినది. D 859 (తా.) అను మఱి యొక ప్రతి యీ గ్రంథాలయమున నున్నది. ఈ కవి అష్ట భాషా కవితా ప్రవీణుడు. 'నవ ఘంటా సురత్రాణ' బిరుదాంచితుడు. కుంట ముక్కల పిన భైరవ మంత్రి యొక్క ప్రేరణచే ఈతడీ నీతికథా కావ్యమును రచించి తిరుపతి వేంకటేశ్వరున కంకిత మొనరించెను. ఈ కవి క్రీ శ. 15 వ శతాబ్దికి చెందిన వాడు. మద్రాసు గవర్నమెంట్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ సీరీస్ సం. 18 గా 1951లో మద్రాసు ప్రభుత్వమువారిచే ముద్రితము. పరి : టి. చంద్రశేఖరన్.
14	17	సమ.	బాగున్నది	ము.	ఈ వ్రాత ప్రతి 1941 నాటిది. తిరుపతి వాస్తవ్యుడగు తాళ్లపాక వెంకట శేషాచార్యులు గారి యొద్ద నుండిన తాళపత్రప్రతి కిది ప్రతిక. ఈ ద్విపద కృతి తాళ్లపాక అన్నమాచార్యుల కుమారుడగు పెద తిరుమలయ్య రచించినది. ఈ ప్రతిలో నిది 273 వ పుట నుండి 280 వ పుట వరకుగలదు. ఈ గ్రంథాలయమున దీనికి 'వేంకటేశ్వరుని మేలు కొలుపు' అను పేరుతో మఱియొక వ్రాత ప్రతి D 2572 (తా.) కలదు. స్తుతి సుందరమైన యీ రచన శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారిచే పరిష్కరింపబడి తి. తి. దేవస్థానము వారిచే 1945 లో

Serial No.	Accession No.	Title of the work	Author	Size in Cms.	Pages
1	2	3	4	5	6
114	7224	హనుమచ్ఛందస్సు *Hanumacchandassu*	—	21 X 16.5	85
115	7292	హేమాబ్జనాయికా స్వయంవరము *Hemābjanāyikā Svayaṃvəramu*	మన్నారుదేవుడు *Mannārudevuḍu*	21.5 X 17	136
116	7297	క్షేత్రయ్య పదములు *Kṣetrayyapadamulu*	క్షేత్రయ్య *Kṣetrayya*	21.5 X 17	147

Lines 7	Letters 8	Extent 9	Condition 10	Published Yes or No 11	Additional Particulars 12
					ప్రకటింప బడిన 'శ్రీ వేంకటేశ్వర వచనములు' అను గ్రంథముచివర ముద్రితమైనది.
15	18	అసమ.	బాగున్నది	అము.	అసమగ్రముగానున్న యీ ఛంద్రో గ్రంథమున యతి ప్రకరణము మాత్రము గలదు. కర్త పేర్కొనబడలేదు.
15	13	సమ.	బాగున్నది	ము.	వ్రాతప్రతి 1946 నాటిది. తంజావూరు శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 674 (తా.) అను ప్రతికి పుత్రిక. ఈ యక్షగాన రచనాకాలము క్రీ. శ. 1664 సౌమ్య సంవత్సర చైత్ర శుద్ధ అష్టమి. తంజావూరు నేలిన నాయక రాజ వంశీయుల తుది రచన యిదే కావచ్చు. ఈ రాజకవి విజయ రాఘవ నాయకుని కుమారుడు. ఇది తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథాలయము వారిచే క్రీ. శ. 1956 లో ప్రకటిత మైనది. దక్షిణ ద్వారక (మన్నారుగుడి) యందు నెల కొని యున్న రాజగోపాలస్వామివారి కంకితము.
15	16	అసమ.	బాగున్నది	అము.	ఈ వ్రాత ప్రతి తంజావూరు శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయమున గల D 429 (తా.) ప్రతికి పుత్రికగా తోచుచున్నది. ఇందు క్షేత్రయ్య పదములే గాక, తంజావూరు మహారాష్ట్ర రాజులైన ప్రతాప సింహుడు, తుళజేంద్రుడు, శరభోజీ మున్నగు వారలపై నితరులు చెప్పిన పదములును కలగాపులగముగా కలిపి యున్నవి. ఇందలి కొన్ని క్షేత్రయ్య పదములు మాత్రము ఆ యా పరిష్కర్తలచే 'క్షేత్రయ్య పదముల' ముద్రిత ప్రతులలో చేర్పబడి యున్నవి.

అనుబంధము

(అముద్రిత గ్రంథ వివరణము)

సూచన :—

ఈ గ్రంథాలయమునగల కాగితపు వ్రాతప్రతులలో అముద్రితములైన వానిని గూర్చిన వివరణ యీ దిగువ నీయబడినది.

1

6698 - అంగద రాయబారము

ప్రబంధము. శ్రీరామ జననము మొదలుకొని అంగదుడు రావణుని కడకు రాయబారిగ వెళ్లి వచ్చుట వరకు గల రామాయణ కథ ఒకే యాశ్వాసమున సంగ్రహముగా ఇందు వర్ణింపబడి ది. శ్రీ కృష్ణున కంకితము.

ప్రారంభము:

శా. శ్రీ మద్రామకథావినోదమతినై చింతింతు నశ్రాంతమున్
ధీమత్పుందరనందనందనునకున్ దివ్యప్రభారాశికిన్
శ్రీ మద్రుక్మిణిమానసాబ్ధశశికిన్ శృంగ్గారసన్మూర్తికిన్
కామోత్కంఠితగోపికా హృదయసత్కల్యాణసంధాయికిన్.

అంత్యము:

మాలిని. నతపిజనిభవక్త్రా సన్మునిస్తోత్రపాత్రా
జలద విభ సుగాత్రా చంద్రమార్తాండ్డ నేత్రా
విజయ జయసుమిత్రా పీతకౌశేయవస్త్రా
భువన మవనసుత్రా భోగి శెయ్యా విచిత్రా.

మత్తకోకిల. దండితారిసమూహ భక్తినిధాన దానవిహార మా
ర్తాండమండల మధ్య సంస్థిత తత్వరూప గదాపి కో
దండ్డ శంఖ సుదర్శనాంక్క సుధాకరాగ్రసునేత్ర భూ
మండలోద్ధరణార్థ పోషణ మం (గ) ళోజ్వల భాషణా.

గద్య :

ఇది శ్రీ నంద్దనంద్దన కరుణాకటాక్షణాసాదిత సంస్కృతాంధ్రకవితాధౌరేయ ప్రజ్ఞా ధురంధర వినయగుణబంధుర మహారాష్ట్రదేశియ్య సులక్షణ లక్ష్మణాయ్యఃపుత్ర వసిష్ఠగోత్ర పవిత్ర బుధారాధన సుకవివర చిదంబరాఖ్యప్రణీతంబైన నంగద రాయబారంబునందు రామలక్ష్మణ భరత శత్రుఘ్న జన్మంబును ....
అంగదాగమనంబును, రావణు దురాగ్రహంబు రాముతో జెప్పుటయు. రామలక్ష్మణులు రావణ వధకు వుద్యుక్తులగుటయు నారదాగమనంబును నారదు స్తోత్రంబును, భావికాల సూచనంబును నారదు నాకాశ గమనంబునుం గల యంగ్గద రాయబారంబను మహాప్రబంధంబును పర్వంబును యేకాశ్వాసము.

2

7012 - అజాదభక్తోపాఖ్యానము

నిర్వచన కథా కావ్యము. ముఖ పత్రమున "అంగ్లేయ భాషలో మార్చఃబడు చార్దర్వీషు కథలనుండె త్తిన అజాదభక్తోపాఖ్యానము" అని వ్రాయబడి యున్నది. ప్రారంభమునుండి ద్వితీయా శ్వాసమున 11 వ పద్యము వరకు కలదు.

ప్రారంభము :

కం. శ్రీ వనజాక్షికబరీ
జీవనదమయూర దళనసేవితతారా
పావన కుహరీపురబ్రుం
దావనచంద్రాఖ్య సన్నుతామర ముఖ్యా!

కం, దేవా! యగ్బరు ఢిల్లీ
భూవిభుతోఃబల్కెనపు డబుల్భజలను బ
ల్లావీణ్యమానసుఃడు నా
నా విద్యలఃదనకుఃగల ఘనము ధ్వనులఃదగన్.

అంత్యము :

తే. వీర లే ప్రభువుల రాయ బారులొ యని
రాయబారుల వీభోగరచనలె యని
భోగరచనల దూరిరే బొరియలనని
పలుందెలుంగులఁ బొగడి రబ్భాగ్యనిధుల.

గద్య :

ఇది శ్రీమత్కుహారీపురీంద్రబృందావనచంద్రప్రసాద సంప్రాప్తసందీప్తకవితాళుచిత్రా పస్తంబసూత్ర కౌండిన్యగోత్ర భట్టిప్రోలివిట్టలేశ్వరశర్మసచివపౌత్ర భాస్కరామాత్యపౌత్ర లింగనమంత్రిపుత్ర చతుర్ముఖముఖసంభవప్రవర రామచంద్రప్రధానకవివరప్రణీతంబైన శ్రీ మదజాద భక్తోపాఖ్యానంబను మృదుమధురప్రబంధంబునందు ప్రథమాశ్వాసము.

7

7109 - అలమేలు మంగా విలాసము

యక్షగానము. శ్రీవేంకటేశ్వరుడు రథోత్సవమైన మఱునాడు తిరుమలనుండి పయనమై తిరుచానూరునందలి లక్ష్మీదేవియొక్క భవనమును జేరుట. అది మొదలుకొని మరల లక్ష్మీసమేత ముగా శేషాద్రియందలి తన మందిరమును బ్రవేశించుటవరకు కొనసాగిన కథ యిందలి వస్తువు. ఈ కృతి శ్రీ వేంకటాచలపతికి అంకితము.

ప్రారంభము :

శా. శ్రీలక్ష్మిన్ నిజవక్షమందు నిడి కుక్షిన్ సర్వ లోకంబులన్
లీలామాత్రముతోడ నుంచి సుమణి శ్రేణీ సినద్ధోజ్జ్వల
లంకృతుడై నితాంత మలమేల్మంగాకరాంభోజమున్
గేలం బట్టిన వేంకటాద్రిపతి సత్కీర్తిన్ మముం బ్రోచుతన్.

వ. అని కృతి కధిపతియైన వెంకటాచలపతి నేమని కొనియాడుచున్నాఁడు.

శ్రీరాగం - ఆదితాళం

నమామి శేషాద్రివాసం, సన్మందహాసం. నమామి శేషాద్రివాసం
నవమణినీలభాసం, సరస విలాసం. ॥ ప ॥

జలధిసుతారమణం, కరధృత శంఖ చక్ర మాశ్రితభరణం
ఖలకులసంహరణం, కమలసన్నిభచరణం
॥ నమామి శేషాద్రివాసం ॥ ॥ ౧ ॥

దంతి పాలన లోలం, స్వామి పుష్కరిణీతటస్థిత ఘనశీలం
సంతత భవ్యలీలం, సామి నామ నిటాలం, సద్గుణావాలం
॥ నమామి శేషాద్రివాసం ॥ ॥ ౨ ॥

శ్రీమదంభోదగాత్రం, దారుణ దురితస్తోమతిమిరమిత్రం
తామరసాభనేత్రం, కామగిరీశ మిత్రం, పరమ పవిత్రం
॥ నమామి శేషాద్రివాసం ॥ ॥ ౩ ॥

అంత్యము :

యిది శైల నందినీ హృదయారవింద - మద సమన్విత దివ్య మధుకర సదృశుఁ
డై మహామహిమతో నలరు కామాద్రి - రామేశ్వరునకు హర్ష ప్రదంబగుచు
వల్లీ సహాయ సుబ్రహ్మణ్య దేవ - పుల్ల పదాంభోజభూషణం బగుచు
దీనమందారుఁడై దైవగంధర్వ - భూమి సుతాముఖాంబుజమిత్రుఁడైన
రామచంద్రునకు లలామంబునగుచు - మౌనిజనస్వాంత మహనీయ కమల
భాన్కుఁడై యలమేలుమంగాసమేతుఁ - డైన లక్ష్మీ వేంకటాచలపతికి
నర్పితంబగుచు గోపాంగనానికర - దర్పకతుల్యుఁడై తనరు గోపాల
కృష్ణమూర్తికిని సత్కీర్తిదంబగుచు - విష్ణుభక్తి వహించి విశ్వంబులోన
వెలయుచు సతతంబు వినువారికెల్ల - గజ తురంగాందోళికామహీరాజ్య
విజయ సామ్రాజ్యాది విజయదంబగుచు - సకల విద్వత్కవిసందోహములకు

నకలంకరుచిరమోహాస్పదం బగుచు - సరసత నార్వేలసంతత జలధి
సురుచిరచంద్రుఁడై శుభ భరద్వాజ - గోత్ర పవిత్రుఁడై గురు బుధ వినుతి
పాత్రుఁడై విలసదాపస్తంబసూత్ర - భవ్యుడై సర్వసంభావ్యుఁడై సతత
దివ్యబద్ధవంశ తిలకుఁడై మంత్రి - జనశిఖామణికి నిశ్చల కృపానిధికి
ననఘ గుణాంబుధి కలతేజమంత్రి - కతిపయై తగిన సుబ్బాంబికామణికి
నతిశయాన్విత పుత్రుఁడై కళావతికి - సౌందర్యమతికి నిశ్చలదయామతికి
నందంబు గలుగు సుబ్బాంగనా మణికి - హృదయేశుఁడై సర్వహితకరమతికి
పదమల సద్గుణ సందోహ నిధికి - ఘనకృపాంబుధికి భాగ్యసమాజ ఖనికి
ననుపమ శ్రీసివాసామాత్య మణికి - జనకుడై వేంకటశైల నాథాంఘ్రి
వనజాత భక్తి సంపన్నుఁడై నిత్య - భోగ దేవేంద్రుడై పుణ్యచరిత్రుఁ
డై గర్వరహితుడై యాశ్రిత కలిత – వాత్సల్యమున నన్ను పాలించి మహిత
వత్సరగ్రాసంబు, వాసంబు, నూరు - వరహాలు, జోడు శాల్వాలు, తురంగంబు
కరమర్థి నొసఁగి నిష్కల్మష వృత్తి - ప్రేమతోఁ బేర్కొని మన్నించినట్టి
శ్రీ మూళ్లగిరి మంత్రిశేఖరునకును - ధన ధాన్య రత్న మాతంగ తురంగ
కనక రథాందోళికా పుత్ర పౌత్ర - దిన దిన సంప్రవర్ధిత మహైశ్వర్య
ఘన మహాభోగసుఖప్రదంబగుచు - సలలిత కామినీజన చారు చిత్త
జలజాత బంభర సన్నిభం బగుచు – లాలితరీతి లీలాపాక నవర
సాలంకృతిప్రభావాన్వితంబగుచు - వరరాగ తాళాదివర్ణితం బగుచు
సరసనత్పద భావసామ్రాజ్యమగుచు - సహజశబ్దార్థవిశారదంబగుచు
మహితమౌ నలమేలుమంగా విలాస - మను యక్షగానంబు హరి హర ప్రముఖ
ఘనతర దేవతా కలితమై వెలయు - నా చక్రవాళదేవావనియందు
నాచంద్ర తారార్కమై యుండుగాత ।

సూచన :– ఈ యక్షగాన మిటీవల (1985 లో) ముద్రితమైనది.

పరి : డా. కె. సర్వోత్తమన్, పారిజాతప్రచురణలు, శ్రీపురంకాలనీ, తిరుపతి.

8

6758 - అశ్వ శాస్త్రము

వైద్యము. ఇందలి విషయము అశ్వవైద్యమునకు సంబంధించినది.

ప్రారంభము :

౯ దో విధము పూలా సికిచ్చ.
యేనుగ గోళ్ల నీళ్లతో బాగానూరి కన్నులో వేయవలెను. గుణమవును.
౧౦ దో విధము పూలా సికిచ్చ.
పప్పుళ్లు, సీసం, పచ్చగాజు యీ దినుసులు వక యె .... బాగానూరి సురుమావ.
పండు చెశి కన్నులలో వేస్తూ రావలెను. గుణమవును.

అంత్యము :

౭ దో విధము పూలా సికిచ్చ.
కొంమ్ము కలకండ్డా, పాద లవణం, పటిక పేల్చింది .... దినుసులు వక
యెత్తు బాగా నూరి గొట్టం .... కన్నులో వూద వలెను. గుణమవును.
౮ దో విధము పూలా సికిచ్చ.
.... రస్ అన్ జన్ అనగా .... నెతురు బాగా నున్నగా ....
రావలెను.

9

6699 - అష్టాంగ హృదయము (నిదానస్థానము)

వైద్యగ్రంథము. ఇది వాగ్భటుని 'అష్టాంగ హృదయము' (సంస్కృతము)నకు గద్య పద్య రూపమైన యనువాదము. ఇందు షోడశ రోగముల నిదానములను వివరించెడు 'నిదానస్థానము' (4, 5, 6, ఆశ్వాసములు) అను భాగము మాత్రము కలదు. గ్రంథాంతమందలి గద్యను బట్టి ఇది మొత్తము ఆఱాశ్వాసముల పరిమితి గల గ్రంథమని తెలియును. ఇప్ప గుంట గ్రామమున వెలసియున్న సహస్రలింగేశ్వరునకు అంకితము.

ప్రారంభము :

కం. శ్రీమత్సహస్ర లింగ
స్వామీ! చతురాననాది సకల సురపురో
కామిని భృంగవికారజ
కోమల దరహాస యిప్పగుంట్ట నివాసా!

వ. అవధరింపుము. షోడశ రోగ నిదాన ప్రకారం బెట్లన్ననూ.

అంత్యము :

కం. క్షితి నావృతంబ్బులగు మా
రుతము లుపేక్షణముచే నరుల కొనగును ను
ద్ధత విద్రధి గుల్మ ప్లీ
హతతిహృదయరోగ వహ్ని హతి ముఖ్యరుజల్.

గద్య :

ఇది శ్రీ మద్భటియ్య మన్నారాధ్య చరణతామరస భ్రమరరాజ విస్సనపండితతనూజ శివభక్తి నిత్య సముల్లాస బాల సరస్వతీ కవిమహోపాధ్యాయ ప్రసాద సిద్ధ కవితా విలాస సుజన సన్మానధుర్య చుండ్డి లింగనార్యప్రణీతంబైన యష్టాంగహృదయంబ్బను వైద్యశాస్త్రంబ్బునందు నిదాన స్థానంబున సర్వంబును షష్ఠమాశ్వాసమూ.

ఉపేంద్ర వజ్రం : సమస్త శాస్త్రాఖిల సత్కవిత్వా
సమస్మనోభీష్ట గణ ప్రదాయీ
యమంద సందర్భ మహాహి భూషా
రమాధినాథాత్మ విరాజితాస్త్రా!

10

6704 - అష్టాంగ హృదయము (శారీరస్థానము)

వైద్యగ్రంథము. ఇది వాగ్భటుని అష్టాంగ హృదయము(సంస్కృతము)నకు గద్య పద్యాత్మకమగు యనువాదము. కాని, యీ వ్రాత ప్రతి ప్రారంభమున 'బాహట కావ్యం' అని వ్రాయబడి యున్నది. ఇందు గర్భోత్పత్తి, అవయవ విభాగము, మరణసూచక చిహ్నములు మున్నగువానిని వివరించెడు శారీరస్థానము (1, 2, 3, ఆశ్వాసములు) అను ప్రథమ భాగము కలదు. ఈ గ్రంథము ఇప్పగుంట గ్రామమున వెలసియున్న సహస్రలింగేశ్వరున కంకితము.

ప్రారంభము :

కం. అతి భాస్వదిప్పగుంట
స్థిత సురముఖ్యునకు తుహినజాభిఖ్యునకున్ (?)
అతి పన్నజామనః కీ
లిత సౌఖ్యునకున్ సహస్రలింగాఖ్యునకున్.

వ. అంకితంబుగా నాయురాగమంబు చేసెద నది .... గర్భావక్రాంతియు, తదుత్పత్తియు, నంగ మర్మ విభాగంబులును, వికృతి దూతాది విజ్ఞానంబు నన్ ప్రకరణంబులుగల శారీరంబును, సర్వరోగ జ్వరాసృక్శ్వాస యక్ష్మమదార్శోతిసార మూత్ర ఘా .... ప్రమేహ విద్ర ధ్యుదర పాండు కుష్ఠానిల వాతా ప్రనిదానంబులుం గల నిదాన స్థానంబునుం గూడి సకల జనక్షేమకరంబైన యిత్తంత్రంబు యథాక్రమంబున తేటపరచెద.

అంత్యము :

కం. మొదటను గర్భోత్పత్తియు
తుద మరణము గూడ గ్రహముతోడ శరీరా
స్పద లక్షణములు చెప్పుట
నిది శారీరమన జెల్లు నిభచర్మధరా !

గద్య :

ఇది శ్రీమద్భటీయ మన్నారాధ్యచరణతామరస భ్రమరరాజ విస్సనపండితతనూజ శివభక్తి నిత్యసముల్లాస బాల సరస్వతికవి మహోపాధ్యాయప్రసాదసిద్ధ కవితావిలాస సుజన సన్మానధుర్య చుండి లింగయార్య ప్రణీతంబైన యష్టాంగహృదయంబను వైద్యశాస్త్రంబునందు శారీరస్థానంబున తృతీయాశ్వాసము సంపూర్ణము.

11

6695 - అహల్యా విలాసము

ప్రబంధము. విశ్వామిత్రుడు శ్రీరామునకు దెల్పిన అహల్యావృత్తాంత మిందలి కథావస్తువు. గ్రంథాంత మున రామాయణకథాత్మకమగు సంస్కృత చూర్ణిక యొకటి కలదు.

ప్రారంభము :

మ. కని శ్రీరామవిభుండు కౌశికునిచే గంగా మహత్త్వంబు విం
చును పల్మారు భగీరథక్షితిపతిన్ స్తోత్రంబు గావించి మ
జ్జన ముఖ్యక్రియ లాచరించి యట కౌశాంబీపు(రిన్?) రాజపూ
జనముల్ గైకొని మైనలోపవన వీక్షం జూచ్చి తానిట్లనున్.

అంత్యము :

మ. దివి వర్షించె ప్రసూనవర్ష మపుడందెల్ మ్రోయ నాడెన్ సుధా
సి వధూ బృందము దివ్యదుందుభులు మ్రోసెన్ ధింధిమిధ్వానమై
యివతాళించె సుగంధ గంధవహ మెంతే రామపాదాబ్జ ప
ల్లవ సంజాత పరాగ చాతకి నహల్యాగౌతముల్ గూడగన్.

సూచన :— ఇందు గద్య లేదు. ఈ గ్రంథము రెంటచింతలయందలి ఆదిసరస్వతీ నిలయము వారిచే టీకా సహితముగ ముద్రింపబడినది. (1965).

12

7284 - ఆంధ్ర ప్రయోగ రత్నాకరము

ఈ ఛంద్రోగ్రంథమున పూర్వలాక్షణికులు యతిప్రాసల విషయమై నిర్వచించిన లక్షణములు, ఈ కవి నూతనముగా కనుగొన్న మఱికొన్ని లక్షణములు, అందులకు ప్రాచీన కవుల రచనల నుండి వేర్వేఱు లక్ష్యములు సమకూర్పబడి యున్నవి. ఇది శ్రీ తిరుపతి వేంకటేశ్వరున కంకితము.

ప్రారంభము :

కం. శ్రీ భామా నర్మోక్తిక
భాభవ నిజ మందహాస భాగధగ శ్రీ
శోభిత శుభ తత్కుచ కుం
భా భోగ విలాస ! వేంకటాచలవాసా !

సీ. శ్రీ మదాదిమ కవి శేఖరుల్ చెప్పిన
మునుపటి లక్షణమ్ములను ఛంద
ములు చూచి యందుల గల యన్నియును మఱి
వారు గానని కొన్ని వగలు గూర్చి
బాగుగా నాంధ్ర ప్రయోగ రత్నాకర
మను కృతిసేసె దీనను మునుపటి
కావ్యాళి సంప్రయోగము లెన్ని గల వన్ని
యరసి ప్రామాణికమౌటకతన

గీ. సత్కవుల కెల్ల నుపకార సరణిగాగ
వరుస వ్రాసితి నివి మది వాంఛ దెలియు
నాతఁడె మహాకవి యనంగ నవని బరఁగు
పంకజాతాప్తనీకాశ వేంకటేశ !

అంత్యము :

కం. భువి ప్రాసములకు యతులకు
నవిరళముగ జెప్పినాఁడ నాఖ్య లటువలెన్
కవులన వలె; కాదను వా
రవివేకులు వాదమేల రయ్యల్పులతోన్.

14

7282 - ఉదయనోదయము

ప్రబంధము. వత్సరాజను నామాంతరము గల ఉదయనుని చరిత్ర మిందు వర్ణింపబడినది. మొదటి మూడాశ్వాసములు పూర్తిగా, నాల్గవ ఆశ్వాసము కొలదిగా కలదు. గ్రంథపాతము కలదు. ముడియము బాచయామాత్యున కంకితము.

ప్రారంభము :

ఉ. శ్రీసతి క్రొంమటుంగమణి .... ష భుజంగశయ్యయు
ద్భాసిత శవెచాపలత తా నసితాంబుద మంచు శంక్కంబ
ద్మాసన ముయ్య లెవని సుధాబ్ధి తలంపుదురట్టిం దేవతా
గ్రేసరుం డిచ్చుంగాత్యయ కీర్తులు లోకయబాచశౌరికిన్.

అంత్యము :

సీ. ఎలనాగమోమున కెన చందురుండను
పలుకులెల్లను పూర్వపక్షమయ్యె
కలహంసగతు లింతి గతులకు సరియను
మాటల పనులెల్ల మందమయ్యె
తమ్మిమొగ్గలు సాటి తరుణి చన్నులకను
వెడమాటలెల్లను ముడుంగు పడియె
ప్రతి సింహమ్మ మధ్యంబు పడంతి కౌనునకును
జనవాదమెల్లను సన్నగిల్లె

గీ. బచ్చలారెను వల్లికా వల్లవములు
బాలచెక్కుల జాడను భాషణముల
నీకు నేమని చెప్పుదు నృపలతాంగి
యెడల నవ యవ్వనమున ....

గద్య :

ఇతి శ్రీ మదింద్రేశ్వరేశ్వర వర ప్రసాదలబ్ధ కవితాసార నారనామాత్య కుమార సూరిజన విధేయ సూరవ నామధేయ ప్రణీతంబైన యుదయనోదయంబను మహాప్రబంధంబునందు తృతీయా శ్వాసము.

15

7228 - ఉషాపరిణయము

శృంగార ప్రబంధము. ఇందు బాణాసురుని పుత్రికయగు ఉషాకన్యకు, శ్రీకృష్ణుని మనుమడైన అనిరుద్ధునకు జరిగిన పరిణయవృత్తాంతము ఐదాశ్వాసములలో వర్ణింపబడినది. శ్రీరామాంకితము.

ప్రారంభము :

ఉ. శ్రీసతి బాహుమధ్యమున జెన్నగులీల వివాహవేళ ధ
రాసుత తారహార పదకంబున బింబితయై చెలంగ ను
ద్భాసిత కౌస్తుభాభరణ భావము .... రఘూద్వహుండు గాం
ఛాసదృశార్థసిద్ధు లనిశంబును మా కొనగూర్పుగావుతన్.

అంత్యము :

మాలిని. దశవదన విభాళా ధన్యసౌజన్యశీలా
శశినిభముఖబింబా సమ్యమీంద్రావలంబా
విశదశుభచరిత్రా విస్ఫురన్నీలగాత్రా
దశరథకులదీపా తారకబ్రహ్మరూపా.

గద్య :

యిది శ్రీమద్దామర్ల వంశముక్తాఫల చెన్నజనపాల కలశజలధి రాకాశశాంక కోర్కుంటి సింహ్మాంక బాహుబల విశంకట వెంకటక్షమావల్లభానుజాత వితరణాభినవభానుజాత సీతారమణ కరుణా రసస్యంద కందళిత లలితకవితా లతాలవాలాంక భూపాల విరచితంబగు నుషాపరిణయంబను మహా ప్రబంధంబునందు పంచమాశ్వాసము సంపూర్ణము.

16

6693 - ఐరావత చరిత్రము

ప్రబంధము. కుంతీదేవి అర్జునునిచే స్వర్గలోకమునుండి యైరావత గజమును తెప్పించి 'ఐరావత వ్రతము' నాచరించినకథ ఏకాశ్వాసముగా వర్ణింపబడినది. ఈ కథ కన్నడమున కుమార వ్యాసుడు (క్రీ. శ. 1510) రచించిన భారతమునుండి స్వీకరింప బడినది. ఇది కవి యిలువేల్పైన త్రిపురాంతక దేవునకు అంకితము.

ప్రారంభము :

శా. శ్రీకాంతాకుచ కుంకుమాంకిత శుభశ్రీయుక్త విస్తారవ
క్షోకాంతంబగుచున్న కౌస్తుభమణిస్ఫూర్తుల్ ప్రకాశింపగా
లోకంబుల్ కరుణాకటాక్షముల నాలోకించు లక్ష్మీశు డ
స్తోకస్ఫూర్తిని గాచుగాత సుజనస్తోమంబు నింపొందగన్.

అంత్యము :

మాలిని, ఇనసదృశముఖాంగా ! హీర తారాసురాంగా !
మునిహృదయ శుభాంగా ! మూర్తి భావోరుహాంగా !
ప్రణవదజపసాంగా ! భక్తినిత్యప్రసంగా !
ఘనకలుషవిభంగా ! కంకణీసద్భుజంగా !

గద్య :

ఇది శ్రీమద్ఘుటికభైరవ వరప్రసాదలబ్ధ కవితావిశేషధురీణ స్తోమ నయనాంగుళీఘంటావధాన ప్రవీణ సమస్తాభిధాన నిర్మాణ కలియుగ గంధేభభి (ధ) బిరుదాంక సుకవిజన స్తోత్రపాత్ర అమృత కవి పుత్ర త్రిపురాంతక ప్రణీతంబైన మహాభారత ప్రబంధంబునందు నైరావతచరిత్రంబును కుంతీ మహాదేవికి దేవేంద్రుని ఐరావతముదెచ్చుటయు సర్వంబును నేకాశ్వాసము.

17

6755 - ఔషధ గ్రంథము

వైద్యగ్రంథము. ఇందు కొన్ని యౌషధముల తయారీ విధానము తెల్పబడినది. 1) ఔషధముల పేర్లు. 2) చేసేక్రమము. 3) అనుపానములు. 4) తీరెడువ్యాధులు. 5) పథ్యములు 6) షరా - అను అంశములు గల పట్టికగా వ్రాయబడియున్నది. రచయితయెవరో తెలియదు. ఇది క్రీ. శ. 19 వ శతాబ్ది ఉత్తరార్థమున కార్వేటినగరమును పాలించిన మాకరాజు బమ్మరాజేంద్రుని గ్రంథాలయమున నుండిన పుస్తకము. ముఖపత్రమున నీ క్రింది విధముగా వ్రాయబడియున్నది.

"This book belongs to Raja Bamma Raja Bahadur,
22 October 1872.
No. 3.

అవుషధములు చేయుక్రమము

క. సా. మా. బంమ రాజేంద్ర కంఠీరవు అవుషదగ్రంథము"

ప్రారంభము :

అవుషధముల పేర్లు.	అవుషధములు చేశే క్రమము.	అనుపానములు.
తాంమ్ర సింధూరం	తాంమ్రంపైసాను లేసుగా రేకుతట్టి అడ్డసర పాకు వేరున్ను తెల్లవావిలి వేరున్ను సమబాగంగా కుక్కపాలచేత నూరి రాగిరేకును సమముగా కవచంచేశి ప్రమితెలలో వుంచి పై ప్రమితె మూశి బాగా చీర మన్నులు మూడుచేశి యెండబెట్టి గజపుటంవేశి బాగా ఆరిన వెనక తీశి యెత్తుకునేది. యఱ్రగా సిందూరమవును.	అష్టచూర్ణం తేనెతో ఇరుపూటలు
అంత్యము :		
స్వర్ణభస్మం	కుందనపురేకు సన్నగా కత్తరించి ఖల్వంలో ఒకటిమీద ఒకటి తగలకుండా వేసి కుందనంయెత్తు అండముయొక్క పైచిప్పలు వేశి తెల్ల జనతో నూరి బిళ్లచేసి యండలో యండనిచ్చి ప్రమితెలో గంవ్వ సున్నం వుంచి వాటిమీద బిళ్లలు వుంచి ప్రమితె మూశి ఆ సున్నము చేతనే చీలమన్నుచేశి యండబెట్టి కుక్కుటపుతం వేయను భస్మమవును.	—

తీరెడు వ్యాధులు	పత్యములు	షరా
అష్ట గుల్మములు అశీతి వాయువులు తీరును	యిచ్ఛాపత్యము	—
—	—	—

18

7205 - కవి చింతామణి

మిశ్రలక్షణ గ్రంథము. ఇందు భాషాలక్షణాధికారము, వర్ణ నిర్ణయాధికారము, వళి ప్రాసాధికారము, దోషాధికారము — అనెడు నాలుగధికారములు గలవు. పిల్లలమఱ్ఱి పినవీరభద్రుని వఱకు గల కవుల రచనలనుండి లక్ష్యము లీయబడినవి.

ప్రారంభము :

క. స్వరములు నచ్చులు ననగా
నరయ నకారాదిగాగ గల యక్షరముల్
యరలవ లంతస్థలు భా
స్వరముగనై యొరలు వృద్ధి శషసహలూష్మల్

అంత్యము :

క. .... కామానాదిక
విదితాలంకార శాస్త్రవిశదములగు న
ర్వది దోషంబులలో కిం
చిదకంబులు మాని కొన్ని చెప్పితి తెలియన్.

గద్య :

ఇది వినుతవిద్యావిశారద వెల్లంకితాతంభట్టప్రణీతంబైన కవిచింతామణి కావ్యానుశాసనంబున దోషాధికారము.

సూచన :— ఈ గ్రంథము ఆం. ప్ర. ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయము (హైదరాబాదు) వారిచే ఇటీవల ప్రచురింపబడినది.

20

6702 - కటియావుల కాటమరాజు చరిత్రము

ప్రబంధము. శ్రీనాథ కవిసార్వభౌముడు ద్విపదగా రచించిన కాటమరాజు చరిత్రమును ఈ కవి పద్య గద్యాత్మక ప్రబంధముగా రెండాశ్వాసములలో రచించెను. తిరుపతి వేంకటేశ్వరుడు కలలో కన్పించి యీ కావ్యరచనకు ప్రేరేపించెనని కవి కథనము. ఇది యాదేవునికే అంకితము.

ప్రారంభము :

ఉ. శ్రీమదపల్లవ సుందరీ స్తనము లుత్సేకంబు నొందన్ శివా
స్తోమంబుల్ గరగంగ దారువుల మోసుల్పుట్ట గోపం క్తి ని
స్సీమాహ్లాదమువన్ విసం బొదివి గాసింబొంద వైరుల్ స్వర
గ్రామా ప్తిన్ బొరి వేణువూదుహరి తా రక్షించు మత్కావ్యమున్.

అంత్యము :

మాలిని. వనరుహదళనేత్రా వార్ధికన్యాకళత్రా
సునియతనుతిపాత్రా సూరి చిత్తాబ్జమిత్రా
వనధరరుచిగాత్రా వర్ణితోద్యచ్చరిత్రా
ఘనతరభవదాత్రా కంజజాతాద్యపుత్రా.

గద్య :

ఇది శ్రీమద్వేంకటాచలనివాస లక్ష్మీమానసోల్లాస శ్రీ శ్రీనివాస వీక్షావిశేషసంలబ్ధ సమస్తాభీష్ట సద్గుణగరిష్ఠ విశిష్ట శ్రీమదాసూరి రామానుజాచార్య చరణారవింద మకరంద రసాస్వాదన తుందిల మిళింద ప్రాయహృదయ, వాహోర్వీధరవంశపవిత్ర, నారాయణస్వామిపుత్ర సకలకవిజనవిధేయ భక్తవత్సలనామధేయ రచితం బగు కటియావుల కాటమరాజు చరిత్రంబునందు ద్వితియాశ్వాసము.

సూచన :— ఈ ప్రబంధము గుజిలీ ప్రతిగా చాలకాలము క్రిందట ముద్రితము.

22

7238 - కువలాశ్వ విజయము

ప్రబంధము. బృహదశ్వుని కుమారుడైన కువలాశ్వుడు మధుకైటభులకు జన్మించిన దుంధుడను రాక్షసుని సంహరించిన కథ యిందు వర్ణితము. శ్రీకృష్ణునకు అంకితము.

ప్రారంభము :

శా. శ్రీ మచ్ఛోభిత నాభి పద్మజ సురజ్యేష్ఠుండు నల్మోములన్
ప్రేమా స్తన్యము లానఁబోయి శిశుతాహీనాత్మ నేర్వేద ని
స్సీమ ప్రేమను నాల్గు చేతులిడి తత్ క్షీరంబు లానించి యా
భామా రత్నములన్ నగించు హరి సద్భాగ్యంబు మాకీవుతన్.

అంత్యము :

క. ఈ కువలాశ్వ విజయమను
ప్రాకట సత్కథను భక్తి బఠియించిన వా
రూ కొనిన వారు పుణ్యము
చేకొందురు వాంఛితములు పిరిసంతతులన్.

గద్య :

ఇది శ్రీనాథయామునావతార పవిత్ర శఠమర్షణ గోత్ర బుక్కపట్టణ కుల కలశాంబుధీ రాకా సుధాకర విద్యానగర సంస్థాన సముపార్జితానేకాగ్రహార బిరుదాంచిత కర్ణాట రాజాచార్య శ్రీ వేంకటాచార్య పౌత్ర శ్రీనివాసతాతాచార్య పుత్ర అష్టావధాన కరణ చరణ శిష్టజనహిత వైయాకరణ పండిత స్వీయ ప్రతిభా స్వయం సమాసాదిత రాజకీయ హూణ భాషాప్రాభవ ప్రభాధుర్య రాఘవాచార్య ప్రణీతంబగు కువలాశ్వ విజయంబునందు పంచమాశ్వాసంబు సర్వంబు సంపూర్ణము.

23

347 - కేదారోపాఖ్యానము

ప్రబంధము : కేదారేశ్వర వ్రత కథ యందు విపులముగా వర్ణింపబడినది. ఇది యీశ్వరున కంకితము గావింపబడినది.

ప్రారంభము :

శా. శ్రీ గౌరీశు కపోల దర్పణ నిజోష్ణీషామ రాజచ్ఛిరో
భాగస్ఫార తరంగ రంగ దమృత ప్రాగల్భ్య గంగాఝరిన్
బాగొప్పారగ జూచి చూపె గద సాపత్న్యకృధాహీనయై
వేగంబే యని సంతపించు హరు డెవ్వేళన్ ననుం బ్రోవుతన్.

అంత్యము :

మాలిని. రజతగిరి నివేశా రంజిత వ్యోమకేశా ।
కుజన మధ వినాశా గోత్రజామానవేశా ।
భుజగవర విభూషా పుణ్యలోకాను పోషా ।
అజర వినుత వేషా న్యాయకృద్దివ్యభాషా ।

గద్య :

ఇతి శ్రీ పంచవక్త్ర హనుమత్ప్రసాదలబ్ధ కవితా విచక్షణ క్రిష్టిపాటి వంశపయః పారావార రాకాసుధాకర ముల్కినాటి కుల కాశ్యపగోత్రవర పవిత్ర వేంకట్రామార్య పుత్ర వేంకయకవి ప్రణీతం బైన కేదారోపాఖ్యానంబున దృతీయాశ్వాసము సంపూర్ణము.

24

6806 - కృష్ణాభ్యుదయము

ప్రబంధము. ఇందు శ్రీ కృష్ణావతారమందలి ముఖ్య సన్నివేశములు జననమాదిగా వర్ణింపబడి యున్నవి. ఇది ఆత్రేయ గోత్రుడగు బొల్లాప్రెగ్గడ కామయమంత్రికి అంకితము.

ప్రారంభము:

శా. శ్రీ వత్సంబును వత్సపీఠి గమలాసీనాంఘ్రి పీఠంబుగా
నేపేశన్ ధరియించి నీలకిల కర్హీ భూతచేతోగతిన్
పూవిల్తున్ గనినట్టి విష్ణుడు జగత్పూజ్యప్రభావున్ మహీ
దేవున్ బ్రోవుత బొల్ల ప్రగ్గడ కులాబ్ధిన్ కామమంత్రీంద్రునిన్.

అంత్యము:

తే. అపుడు దివిజులు కృష్ణుపై యలరు వాన
దివ్య మందార తరువుల ద్రిమ్మరించి
రమ్మరులు దుందుభులు మ్రోయ సమ్మదమున
....

గద్య:

ఇది శ్రీమద్భారద్వాజ గోత్ర పవిత్ర కామయామాత్య పౌత్ర కాశిరాజ పుత్ర సకల సుకవి జనానుగ్రహపాత్ర కవితా పరిపాటి గోటేటి సూరనార్య ప్రణీతంబైన కృష్ణాభ్యుదయంబను మహా ప్రబంధంబునందు చతుర్థాశ్వాసము.

25

7240 - చతుర్వాటికా మాహాత్మ్యము

మాహాత్మ్య ప్రబంధము, నెల్లూరు ప్రాంతము (నేటి ప్రకాశం జిల్లా) నందలి చదలువాడ యొక్క స్థల మాహాత్మ్య మిందు వర్ణింపబడినది. ఈ గ్రంథము చదలువాడలో వెలసియున్న శ్రీరామ చంద్రునకు అంకితము.

ప్రారంభము :

శా. శ్రీ విఖ్యాత మణీ సభాంతరమునన్ సీతారమా లక్ష్మణుల్
సేవింపన్ భరతుండు తమ్ముడు గపి శ్రేష్ఠుండు సామీరియున్
భావోదార యథోచిత స్థలములన్ బార్శ్వంబులన్ గొల్వగా
దేవుండై తగు రామభద్రుని దయాబ్ధింగూర్చి యే మ్రొక్కెదన్.

అంత్యము :

(?) సురవందిత సాయక వార సర్వ భూ
భువన మునీంద్ర కుంభ భవ పూజిత భూరి గణ సమంచిత
వివిధ జగద్వినుత చరిత విబుధహిత భూ ....

మాలిని. భువన పరంపరదఫలకీర్తి (?) భూరి సౌందర్యమూర్తి!
పవన జవన బాణా బాణా సంపూర్ణ తూణా
దివిజ రహిజ ....
....

గద్య :

ఇది శ్రీ మచ్చతుర్వాటికా రామచంద్ర కరుణాకటాక్షలబ్ధకవితావిచిత్ర లక్ష్మణయా మాత్య పుత్ర సుజనవిధేయ లింగమ గుంట్ల రామయ నామధేయ ప్రణీతంబైన చతుర్వాటికా మాహా త్మ్యంబు నందు పంచమాశ్వాసము సంపూర్ణము.

26

7225 - చారు చంద్రోదయము

శృంగార ప్రబంధము. రుక్మిణీ కృష్ణుల కుమారుడగు చారు చంద్రుడు పుష్కరుడను రాక్షసుని సంహరించి, రత్నకేతనపురాధిపతి యైన పద్మాకరుని కూతురగు కుముద్వతిని పరిణయమైన గాథ ఐదాశ్వాసములలో నిందు వర్ణింపబడినది. ఈ కృతి తాడిపత్రిపురమున కవిచే ప్రతిష్ఠితుడైన గోపాల కృష్ణునకు అంకితము.

ప్రారంభము :

శా. శ్రీమత్కౌస్తుభదీప్తి నన్యవనితా శ్లేషాంగరాగంబుగా
భామారత్నము రుక్మిణీ రమణిలో భావింప వీక్షింపు నీ
పై మధ్భావ ఘనాను రాగమిదె పై బాటిల్లె నంచున్ నయ
స్థేమ న్వేడ్క నొనర్చి యేలు కుశలున్ శ్రీ కృష్ణు సేవించెదన్.

అంత్యము :

సీ. అత్తమామల చిత్త మామోదము వహింప
బనిపాట లొనరించి పరగు మమ్మ
సకల బంధు జనంబు సన్మాన మొనరింప
మదిలోన నెపుడు నేమఱకుమమ్మ
యభ్యాగత శ్రేణి కభ్యవహారముల్
చేకూర్చి కరుణ రక్షింపుమమ్మ
....
....

గద్య :

ఇది శ్రీ మత్తాడిపత్రి గోపాలకృష్ణ కృపాకటాక్ష వీక్షాసమాసాదిత కవితానూతనభోజ సంస్కృతాంధ్ర భాషా విశేష సారసారస్య పరిజ్ఞాన చాతురీ ధురీణ మానసాంభోజ చెన్నమరాజ కులాంభోజ రాజ సంపూర్ణ పూర్ణిమా రాజ శేషయామాత్య తనూజ చెన్నమ రాజ ప్రణీతంబైన చారు చంద్రోదయంబను మహా ప్రబంధంబు నందు చతుర్థాశ్వాసము.

27

7288 - చిత్రకూట మహాత్మ్యము

యక్షగాన నాటకము. చిదంబరక్షేత్రమందలి కనక సభలో పార్వతీ పరమేశ్వరులకు తిల్ల గోవిందరాజస్వామి గాంధర్వ వివాహమును సంఘటించుట యిందలి ప్రధాన విషయము. 'తిల్ల గోవిందరాజ నాటకము' అని దీనికి నామాంతరము. మధురలో నెలకొనియుండు శౌరికి ఈ నాటక మంకితము.

ప్రారంభము :

సీ. శ్రీలచే నసుప (మ) లీల (చే) నెంతయు
నలువొందు ద్వారకానగరమునను
కొంతమై జీతవై జయంతమై జిగిమీరు
మెరుగారు బంగారు మేడమీద
పొందుగా కనుదోయి విందుగా గనుబట్టు
డంబైన కొలువుకూటంబునందు
కెంపురాసంతన నింపు రాణించు కుం
దనపు గద్దియ నుండు దైవరాయ

తే. రంగ కృష్ణ ముద్దుల వీరరాజ సుతుఁడు
శ్రీ విజయరంగ చొక్కనాథావనీంద్రు
డెలమి కోరిన కోరిక లిచ్చు దేవ!
నీకు మ్రొక్కెద నిరవద్య! నిగమవేద్య!

అంత్యము :

ద్విపద

అని యనివార్య శౌర్యాన్వితుపేర - అనుపమ సత్కీర్తి తగు శౌరిపేర
కృష్ణచారిత్రకలితుండ నొనర (?) రంగ - కృష్ణ ముద్దులలీల వీరనృపపుత్రుడగుచు

జయశాలియ .... నెసంగిన శ్రీవి - జయరంగచొక్కర .... ధీకు నగర
నొనరు మీర వపించి నిరుపమానంద - మనుభవింపుచునుండు ననఘుని పేర
శ్రీలచే తనరు నృపవర నిత్య (?) - లాలితుండైన బాల సరస్వతిమఖి
సుతముఖ్యుడగుచు విస్తుల కళాప్రౌఢి - నతని మించిన వేంకటాధ్వరిసుతుడు
తిర్మల కవి పార్వతీపతి భజన - నిర్మల .... విష్ణు నిత్య సేవకుడు
సంగీత సాహిత్య చతురుడౌ విజయ - రంగ చొక్కా వనీ రమణుని కృపను
కర్ణభూషణములు కరభూషణములు - స్వర్ణాంబరంబులు పరిపెనల్ తాళి
యనువొందు నందలం బగ్రహారాది - ఘన బహుమానముల్ తాల్చిన ఘనుడు
వచన చమత్కారవై ఖరి మీర - రచనసేయగను నర్తనయోగ్యమగును
గొనబుమీరిన చిత్రకూటమాహాత్మ్య - మను నాటకము విద్యల రూఢిగన్న
కవులెన్న నావిశాకరతారకముగ - నవనీశ్వరసభాహర్మ్యమై యొప్పుగాత.

28

6692 - చంద్రరేఖా పరిణయము

ప్రబంధము. అర్జునుని కుమారుడగు అభిమన్యుడు బలరాముని కూతురైన చంద్రరేఖ (శశిరేఖ) ను పరిణయమాడిన కథ యిందలి వస్తువు. ఉయ్యాల వంశీయుడగు రామచంద్ర జనవల్లభునకు అంకితము.

ప్రారంభము:

శా. శ్రీ లక్ష్మీ నరసింహమూర్తి మహిమయెన్ శ్రీ నీలశైలోపరిన్
లీలాదారు శరీరుడౌ హరిని మేల్మిం భక్తి భావించు ను
య్యాలాఖ్యాన్వయ రామచంద్రుని కృపాయత్తంబునం బ్రోచుస్వ
న్నాశీకోవరుడైన శ్రీ విభు జగన్నాథున్ మదిం గొల్చెదన్.

అంత్యము :

మత్తకోకిల : మన్నెదొరలలో మేటియై దగు మానవేంద్రుని గొల్వగా
వన్నె మీరిన వుయ్యలాన్వయ వంశదీపకుడంచు ని
న్నెన్న బంగరు భూపనందను నెందుగాంచిన వారలున్
సన్నుతింతురు రామచంద్రుని సాటి యెవ్వరు భూమిలోన్.

....

....

గద్య :

ఇది శ్రీ లక్ష్మీ నృసింహ వరప్రసాద సమాసాదిత సరసకవితా నిర్వాహక కణ్వసగోత్ర పవిత్రాపస్తంబసూత్ర చేజర్ల గురవరాజ మంత్రి పుత్ర పృచ్ఛకజనాభీష్టార్థప్రదైకైకాక్షర పరిమిత దశశతలేఖినీ పద్య సంధానాద్యవధాన చిత్ర కవి గురవరాజ మంత్రి ప్రణీతంబైన చంద్రరేఖాపరిణయం బను మహా ప్రబంధంబును షష్ఠమాశ్వాసము.

29

7241 - చంద్రహాస విలాసము

నిర్వచన శృంగార ప్రబంధము. పూర్వోత్తర భాగములుగా నున్న యీ కావ్యము నందలి వస్తువు చంద్రహాసుని కథ. ఈ కథ జైమినీ భారతమున గలదు. ఈ ప్రబంధము భద్రగిరి రామ స్వామికి అంకితము.

ప్రారంభము :

చ. శ్రితజన రక్షణాయ సరసీరుహపత్ర విలోచనాయ వి
శ్రుత శుభకీర్తనాయ రవిసూను సఖాయ మఘావనాయ సం
తత సుగుణాకరాయ వసుధాతనయాపరితోషణాయ సే
విత పవనాత్మజాయ రఘువీరవరాయ నమో నమో నమః

అంత్యము :

సీ. పాలింపు చుండె నా పార్థివు తనయుడా
చంద్రహాసుండు మహేంద్రదత్త
మగు విమానం బెక్కి తగు తెలంగున నంగ
ధరణికి జనుదెంచి తండ్రిగాంచి
....
....

గద్య :

మ. ఇది శ్రీ మత్కవిరాజవర్యుల దయం నింపైన పాండిత్య సం
పదుడౌ యాదవ మంత్రి భద్రగిరి రామస్వామి కర్పించి పెం
పొదవం జెప్పిన చంద్రహాసుడను భూపోత్తంసకాధీశ్వరా
భ్యుదయంబందున పూర్వభాగ మెలమి న్నొప్పారు సంపూర్ణమై.

30

6701 - జగన్మోహినీ విలాసము

ప్రబంధము. శ్రీ హరి మోహిన్యవతార మెత్తి దేవతలకు అమృతమును పంచిన వృత్తాంత మిందలి యితివృత్తము. పోతన భాగవతము అష్టమస్కంధమున సంగ్రహముగా (260 గద్య పద్యములలో) నున్న యీ కథను గైకొని, కవి యిందు విపులముగా వర్ణించెను. వెంకటగిరి సంస్థానాధీశుడైన కుమార యాచమ నాయనిచే సన్మానితుడైన శేషయామాత్యునకు అంకితము.

ప్రారంభము :

శా. శ్రీలాపుత్రి వివాహసంభ్రమమునన్ చెన్నొందు పన్మంగళ
వ్యాలీఢాక్షత పంక్తి మూర్ధ్ని నిడు భవ్యప్రౌఢి తత్పౌకుమా
ర్యాలోకంబునకై నిజోజ్జ్వల సహస్రాక్షంచితేచ్ఛన్ మదిన్
శ్రీలం మీర దలంచు రామ విభుడున్ శేషాహ్వయుం బ్రోవుతన్.

అంత్యము :

పంచచామరము : స్మర ద్విష చ్ఛిరస్సరజ్ఝరీ హరీ నఖాళి వి
స్ఫురత్సుకీర్తి భూషణ ప్రపుణ్య వాద్య ధోరణీ
హరి ప్రభాకలాప వెంకటాంబికా కుమార సు
స్థిర ప్రభావ ధుర్య ధైర్య శేషయాఖ్యధీమణీ।

గద్య :

ఇతి శ్రీమద్రామచంద్ర కరుణా కటాక్ష వీక్షణాపాదిత ప్రతత చండపాండిత్య కవితా నిర్మాణ ప్రవీణ విచిత్ర శాలావత్సస గోత్ర పవిత్ర జోగయామాత్య పుత్ర సద్గుణగణాభిరామ పట్టాభి రామ ప్రణీతంబైన శ్రీ మజ్జగన్మోహినీవిలాసంబను ప్రబంధరాజంబు సర్వంబును పంచమాశ్వాసము.

31

7242 - జానకి రాఘవము

శృంగార ప్రబంధము. శ్రీ సీతారాముల పరిణయ వృత్తాంత మిందు వర్ణింపబడినది. ఈ ప్రబంధము అడప నారప్ప యను నాతనికి అంకితము.

ప్రారంభము :

శా. శ్రీ కల్యాణ మహోత్సవంబున నుమాసీమంతినీ శారదా
రాకాచంద్రముఖుల్ నివాళు లొసగన్ రాజీవ సంజాత గౌ
రీ కాంత ల్వినుతించ మించు తరి నీరేజాత పత్రేక్షణుం
డాకల్పంబుగ పేర్మితో నడప నారప్పన్ గృపం బ్రోవుతన్.

అంత్యము :

మాలిని. పరనృపతి విదారా భవ్య సౌభాగ్యదారా
స్ఫురిత మతి కుమారా సుందరీలోక మారా
సరస విభవ సారా సుప్రసిద్ధాత్మ సారా
సురుచిర గుణహారా శుద్ధ విద్యావిహారా !

గద్య :

ఇది శ్రీ మదఖిల గుణాలంకార కాళప్రధాన కుమార శ్రీ ఉమామహేశ్వర పాదారవింద మిళిందాయమాన మానస పంచాక్షరీ సద్మమనః (పద్మ) శ్రీ వత్స గోత్ర పవిత్ర అపస్తంబసూత్ర సుకవి కమల వనాదిత్య బేతపూడి కృష్ణయామాత్య ప్రణీతంబైన జానకీరాఘవంబను శృంగార కావ్యంబునందు సర్వమున్ పంచమాశ్వాసము.

32

6756 - జ్యోతిష సంగ్రహము

జ్యోతిషము. ఇందులో క్షౌర విషయము, పాదచ్ఛాయ, తారాబలము చూచే క్రమమున్నగు జ్యోతిష విషయములు వ్రాయబడినవి. ఈ గ్రంథము కార్వేటినగర సంస్థానమును పాలించిన కఠారి సాళ్వమాకరాజు తిరుమల రాజు గారి గ్రంథాలయము నుండి గ్రహింపబడినదిగా తోచును.

ప్రారంభము :

౫౭

౮	౧	౩౮	౧౦
౧౧	౩౭	౪	౫
౨	౭	౯	౩౯
౩౬	౧౨	౬	౩

అష్టక శూన్యం దశరుద్ర శూన్యం చత్వారి
పంచద్వయ సప్త.... ....
ద్వాదశ షట్ త్రితియ్యం.... ....
క్రమేణైవ లభే ధృవం చ ॥
త్రయోదశ బుతు పహ్ని.... ....
ధృపసౌగ్నికం త్రిక వి శతి లుప్త.... ....
త్యం ఖాసీయా క్రమశః లిఖేత్ ॥

౫౭
౨౧
———
౩౬ త్రయోదశ.

అంత్యము :

నష్ట ప్రశ్న విషయం.

పృచ్ఛకుండ్డు అడ్గిన ప్రశ్నా అక్షరములు యెంచ్చి ఆ సంఖ్య అరు (౬) చే గుణించ్చి తొమ్మిది చేర్చి తొమ్మిదింట హరించగా శేషం రవియాది గ్రహంబుల నేకా .... సంఖ్య చే తెలుస్సుకొని రవి అంగారకు లైతే నష్ట ద్రవ్యము దూర .... వుంన్నది. చంద్ర బుధు లైతే సమీపంబున వున్నది. గురు శుక్రు లైతే .... ముగా వచ్చునని శనిరాహు కేతువు లైతే దృష్టి గోచరం కాదనుట.

34

7016 - తత్త్వసంగ్రహ రామాయణము

వేదాంత కావ్యము. సంస్కృతమున నున్న తత్త్వసంగ్రహ రామాయణమున కిది తెలిగింపు. ఇది శ్రీకృష్ణున కంకితము.

ప్రారంభము :

కం. శ్రీ శ్రీ శ్రీకార సమా
న శ్రోత్ర సృగ్విశాల నయనోత్పల రు
గ్విశ్రాణనత్స్మితచాం
ద్ర్యాశ్రయ ముఖపూర్ణిమాసుధాకర కృష్ణా!

అంత్యము :

మాలిని. సుకృత విటపి మూలా శుద్ధసత్వాలవాలా
ప్రకట సుగుణ జాలా భాసురస్వర్ణ చేలా
సకల సుకవి పాలా సత్యభామా విలోలా
వికలిత శిశుపాలా వేణుగోపాలబాలా.

గద్య :

ఇది శ్రీమదాశ్వలాయనసూత్రాత్రేయసగోత్ర పవిత్ర శ్రీమదాకుండీవంశార్ణవపూర్ణిమాత్రేయ సూరిజనగేయ శ్రీమజ్జగన్నాథ నామధేయ విద్వత్సుత బుధ వితతిహిత శ్రీరామచంద్ర కృపారసాపాదిత ఘన కవితా చంద్రికాకళా నిధాన వేంకటాభిధాన ప్రణీతంబైన శ్రీమత్తత్త్వసంగ్రహ రామాయణంబున నరణ్యకాండంబు సర్వంబు నేకాశ్వాసము.

35

6956 - తత్త్వార్థ దర్పణము

ద్విపద ప్రబంధము. ఇందు విశిష్టాద్వైత సిద్ధాంత స్థాపనాచార్యులగు శ్రీరామానుజాచార్యుల చరిత్రము వర్ణింపబడినది. వారు తమ శిష్యుల కుపదేశించిన శ్రీవైష్ణవసిదాంతతత్త్వముసైత మిందు వివరింపబడినది. ఈ గ్రంథము శ్రీమద్రామానుజాచార్యులవారికే అంకితము.

ప్రారంభము :

ద్విపద

శ్రీవల్లభుని లక్ష్మి సేనాధిపతియు - పావను శఠవైరి పరకాలముఖుల
శ్రీనాథముని పుండరీకాక్షు నతని - కొనుక నగు యొగురామ మిశ్రుల ననఘు
యామునాచార్యుల నా పెరియనంబి - రామానుజుల నంతరంగుల గోర
కూరేశ్వరాది సద్గురుల యంబారు - ధరణి భట్టాఖ్యవేదాంతి నంబిళ్ల
పెరియనంబి యాచ్చాంబిళ్ల ప్రియుని వడక్కు - తిరువీధి పిళ్ల యా దేశికు సుతుని
నత్తిలోకాచార్య నతని యనుజును - త్తుంగ గురుకులోత్తమానగుణి
పరమసాత్విక చరమ సర్వాధికారి - వరగుణు నభిరామ వరుసుధీప్రియుని

అంత్యము :

ద్విపద

మహిని తిరుమలనంబి మమ్మిగా దెలిపి - విహిత సత్క్రియలెల్ల వీరెందు జేసి
హితమును విని మీరు నేకమ్మె యల్ప - మతి కాంక్షితార్థ కామములను రోసి
సతతంబు అధ్యాత్మ శాస్త్రంబు వినుచు .... డి యాడుడి యనుచు
హితము జెప్పుచు నా యతీశ్వరుడెపుడు - మతి దలంపుచు నెమ్మదుండరనుచు

వుర్విలో లక్ష్మణయోగీంద్రు డిట్లు - సర్వరహస్యార్థజాలంబు లెల్ల
అనతిచ్చినవిధం బవనిలో వినిన - మానవులను గాచు మార్గము చెప్పి

గద్య :

ద్విపద

శేషావతార నిశ్శేషితాశేష - పాషండ దుర్వాది బాహ్యకుదృష్టి
వేదవేదాంత రజ్వర భేషజాత్మ - దాది రక్షక యతీంద్రాంఘ్రినిక్షి ప్త
కామ లక్ష్మణయోగి గర్భితాత్మచి - రామానుజో క్త సుశ్రావ్యత త్త్వార్థ
దర్పణం బను ప్రబంధము .... మని తానె యంగీకరించె
నందు జెప్పిన చతుర్థాశ్వాస మిలను యెందు నెప్పుడు జనుల కిష్టమై వెలయు.

గమనిక :– పై పంక్తులకు పిమ్మట కవి తనయొక్క ప్రపత్తి భావమును వెల్లడించెడు ఈ క్రింది పంక్తులను రచించెను. ఇట్టి ద్విపదలను ప్రతి యాశ్వాసము చివరను ఈ కవి కూర్చి యుండుట విశేషము.

ద్విపద

తప్పు కలిగిన మీరు తగ నక్షరములు - మెప్పుగా దీర్చుడీ యొనర సేర్పరులు
జాణలు రసికులు జాతికోవిదులు - మాధవకృప నమ్మి మహిమీద వెలిసి
సర్వసంపదలచే సర్వజ్ఞులయ్యు - క్షితిలోన వెలసిన శ్రీవైష్ణవులకు
అడియడ దాసుడ నపరాధి బంట - గుడియు నెడమయు నెఱుగకొనలేనివాడ
నా మీద కృపపెట్టి నన్ను రక్షించి - ధరలోనలోకార్యదయకు పాత్రుండ
నై కృపకు లో తత్కృప నమ్మి వుండ్డు.

36

7253 - తారకబ్రహ్మరాజీయము

ఆధ్యాత్మిక ప్రబంధము. ప్రయాగక్షేత్ర వాసియగు నారాయణాశ్రమి యను యతీశ్వరుడు సంస్కృతమున రచించిన రామతారక బ్రహ్మజీయమను వేదాంత గ్రంథమునకిది యనువాదము. గ్రంథము పూర్తిగా లభించుటలేదు. అచ్యుతరాయల మంత్రులలో నొకడగు నంజయతిమ్మరుసుయొక్క ప్రేరణచే ఈ కవి ఈ ప్రబంధమును శ్రీరామచంద్రున కంకితము గావించెను.

ప్రారంభము :

శా. శ్రీ రాజీవదళాక్షి కౌస్తుభమణీ సింహాసనం బెక్కి య
ర్కారూఢస్ఫుట దీప్తియున్ బలెను సొంపారన్ నభోమండలా
కార శ్రీ విలసిల్లు విష్ణుడు జగత్కల్యాణచారిత్రగం
భీరున్ నంజయ తిమ్మమంత్రి వరు లక్ష్మీయుక్తునిం జేయుతన్.

అంత్యము :

చ పవడపు మోవి నీ నగవు పల్లవభాగ తుషార వారి బిం
దువు గతి నున్న నీ వరిది తోయపు ముత్తియమున్ గళం బడ (?)
ర్దివియఁగ నీ ప్రకోష్ఠరుచి నింపుదు నుచ్చితపండటంటి వా
భవదుచితోక్తి సత్క్రియలు పాయున నామది తోయజేక్షణా।

గద్య :

ఇతి శ్రీ మదనగోపాల చరణకమలసేవాధురీణ సత్కళా పారీణ కృష్ణభట్టారకపౌత్ర చింతలపూడి కామయ ప్రభు సుపుత్ర శుద్ధ సారస్వత విభవ రాధామాధవ ప్రణీతంబైన శ్రీరామతారక బ్రహ్మరాజంబను మహా ప్రబంధంబునందు తృతీయాశ్వాసము సంపూర్ణము.

సూచన :— ఈ యాధ్యాత్మిక ప్రబంధము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వప్రాచ్యలిఖితగ్రంథాలయము (హైదరాబాదు) వారిచే 1985లో ప్రచురింపబడినది.

పరి : విద్వాన్ శిరోమణి అక్కిరాజు వేంకటేశ్వరశర్మ, గుంటూరు.

37

7207 - తారకబ్రహ్మరాజీయము

ఆధ్యాత్మిక ప్రబంధము - చూడుడు : 36 నందలి వివరణము.

38

6609 A - తాళ్లపాక సంకీర్తనలు

ఇవి తాళ్లపాక కవులు రచించినవి. ఇందులో చాలా భాగము శృంగార సంకీర్తనలే కలవు. ఏ కీర్తన యెవరు రచించినదియు పరిశీలించి తేల్పదగిన యంశముగా నున్నది.

ప్రారంభము :

యని యరజారిన పయ్యదతో
తొలంగక యదపై నొరగుచు తుందుడుకారగను
చిలుకకు బింబము నిచ్చె చెలువునని యదరమునా
తలపున తమి ససులొత్తుచు దయతో నిత్తువుగా.

అంత్యము :

ఆహిరి - అట

ప ॥ పుట్టక తొల్లె యెన్ని నేర్చినావె పువ్వుబోణిరొ నీవు
నెట్టన నీ పతి గారవించితే నేలకు మింటికి సూత్రపెట్టేవు
పూసినదేమంటే మృగము పేర బొందిన పరిమళ మంటివి
వాశిగ నీ పేటే మనంటె దశవదనుని వైరి నేనంటివి
నీశిమ యేదంటే రెండు మాకుల పేర మెరశిన పట్టణమంటివి
వోశమ్మా ! నే జెల్ల యింత లేవు నీ వుపనులు కన్న విన్నవిగాదు
కమ్మన నీ మేన నున్నదేమనంటే గగనము నీపేరిటిదంటివి
రొమ్ము మీద చిలికించినదేమనంటే రుతువు ....

39

694 - తిరుప్పావు (తెలుగు టీక) తనియన్

వ్యాఖ్య (వచనము). పరాశరభట్టరు రచించిన "నీళాతుంగ స్తన తటీ" అను శ్లోకమునకు వ్యాఖ్య కలదు.

ప్రారంభము :

శ్రీ ఆండాళ్ల అరుళుచ్చెయ్ద తిరుప్పావయినే తనియన్గళుక్కు పిళ్ల లోకాచార్యరు అరుళ చ్చెయిద వాఖ్యానం.

శ్రీ పరాశరభట్టరు సాయించిన తనియశ్లోకము మూలము.

నీళాతుంగ స్తనగిరితటీ సు ప్తముద్బోధ్య కృష్ణం
పారార్థ్యం స్వం శ్రుతిశతశిరస్సిద్ధ మధ్యాపయంతీ,
స్వోచ్ఛిష్టాయాం స్రజి నిగళితం యా బలాత్కృత్య భు క్తే
గోదా త స్యై నమ ఇదమిదం భూయ ఏవా స్తు భూయః॥

అంత్యము :

ఆండాళ్ల శ్రీవిల్లిబుత్తూరులో వేంచేశివున్న వటపత్రశయానపుపెరుమాళ్ల కోవెలలోనికి తాము వెళ్లి ఆ పెరుమాళ్లతోటి కలసుకొని మాట్లాడిన వారలు అయి ముఖాముఖీగా అంతరంగ కైం కర్యంబులు చేశి తమ కోరికె లన్నిన్నీ వారితో విన్నపించి సర్వమునూ లభిం ....

40

7296 - దేశ్యనామార్థ కోశము

నిఘంటువు. ఏకాశ్వాస పరిమితమగు ఈ దేశ్యపద నిఘంటువులో దాదాపు 130 పద్యము లున్నవి. ఇది తిరుపతి వేంకటేశ్వరస్వామికి అంకితము. ప్రతి పద్యమున వేంకటేశ్వరుని గూర్చిన

ఏదో యొక సంబోధన నియతముగా కూర్పబడి యున్నది. ఇది క్రిందటి శతాబ్దమున ముద్రితమైనను నేడు ప్రతులు లభింపవు. పునర్ముద్రింప దగిన లఘునిఘంటువులలో నిది యొకటి.

ప్రారంభము :

....
....
పుట్టగోచి నామంబులు [బొ] దలుచుండు
బొట్టముంజన వెంకట పట్టభద్రా!

అంత్యము :

సీ. అవని జోహారు జొహరులనా వెండి
.... మఱియు గొబ్బిళ్లునాగ
నల్లా నేరేళ్ల జాదర్లు యనగ డెంక
నాలనంగాను జోతాయనంగ
చేవప్పు వెన్నెల చిన్ని పువ్వులనంగ
చెంగనా ల్గిడిగిళ్ల నంగ పదియు
నొక పేళ్ల నతులకు నొప్పుచుండు
భాసిల్లు దేవతాభాజనమటు
సకల సురగణ మస్తక .... మకుట
ఘటిత నవరత్న కాంతి ప్రకాశమాన
తరుణ చరణారవింద సౌందర్యవిజిత
శతరతీశ్వర! వెంకటాచల విహార!

గద్య :

ఇది శ్రీమన్నందవర వంశపావన వనజబాంధవ ప్రసాదలబ్ధ చతుర్విధ కవితా చమత్కార భారద్వాజగోత్ర పవిత్ర హయణం గంగయామాత్య పౌత్ర పాపయ మంత్రి పుత్ర సకల సుకవి జన విధేయ కృష్ణయ నామధేయ ప్రణీతంబైన దేశ్యనామార్థ కోశంబగు (ను) నా నిఘంటు లక్షణ గ్రంథ మందు సర్వమున్ను ఏకాక్ష్వాసము సమాప్తము.

41

7251 - ద్రౌపదీ పరిణయము

శృంగార ప్రబంధము. మహాభారతమునందలి ద్రౌపదీ స్వయంవర కథ యిందు నాలుగా శ్వాసములలో వర్ణితమైనది. గ్రంథకర్తయగు తిరుమలరాజు సూరపరాజకవి దీనిని తన గురువర్యుడైన కాండూరి వేంకటాచార్యునకు అంకితమొనర్చియున్నాడు.

ప్రారంభము :

శా. శ్రీకాంతాస్తనమండలీ కలిత కాశ్మీరాంగ రాగార్పణ
ప్రాకట్యం బొక చంద్ర పోత్తర పట ప్రచ్ఛాదితత్వాణియు
గ్మాకర్షం బొక చెంగపోలయుగళీ కస్తూరికా పత్రికా
వ్యాకోచక్రియ రెండుగా కరయుగ ద్వంద్వాప్తసౌఖ్యాఢ్యుడై
మాకిచ్చుం హరి కాండురీగురు పదామందార్చనానందముల్.

అంత్యము :

ఇంద్రవజ్ర (?)

అనుపమ దాన విలాస వినిర్జిత యక్షకులాధిప దివ్యధునీ
వినుత రుచా నిచయాంచిత కీర్తి పవిత్రిత సర్వదిశాంగణ పా
వన తిరుమంత్ర విశేష వివర్ధిత వైష్ణవ ధర్మచతుర్ముఖ జి
ఘ్నతర కౌశల వార్ధి సుతాయుత ధామ సుధామయ వాక్యనిధీ ।

గద్య :

ఇది శ్రీమదిందిరాసుందరీసుందర సుందరచరణారవిందవందనామందానంద భాగవత ప్రసాదాసాదిత సామ్రాజ్య కవితాభోజ ధనంజయగోత్ర జలధి రాజ గంగరాజ తనూజ తిరుమలరాజు సూరపరాజ ప్రణీతంబైన ద్రౌపదీపరిణయంబను మహాప్రబంధంబునందు సర్వంబును చతుర్థాశ్వాసము సంపూర్ణము.

43

7260 - ధర్మగుప్తాభ్యుదయము

శైవ ప్రబంధము. సోమవార వ్రత ప్రభావమును దెల్పెడు ఈ ప్రబంధము శ్రీ శైల మల్లికార్జున దేవునకు అంకితము గావింపబడినది. ధర్మగుప్తుడను రాజు సోమవార వ్రతము నాచరించి ముక్తిని బడసిన కథ యిందలి ఇతివృత్తము.

ప్రారంభము :

.... మందు
రే ఘను లార్యుల యిద్దతోత్ప్రేక్షల
నపశబ్ద సంగతి నభినయింతు
రే పౌరుషాఖ్యులు పృథివి గల్గుట జేసి
బుధులకు గీర్తి విస్ఫురణ మబ్బు

గీ. నట్టి సురభోజనాగ్రజన్మాభిధాన
....
వారుగాన కవేతర వర్గమునకు
బొగడికల్ బరగింతు నీ భూమియందు.

అంత్యము :

గీ. పొన్న పువ్వులతో లతల్ బుట్టి మింట
దవుల బ్రాకిన గతి వర్షధార లుదక
ము ....
....

గద్య :

ఇది శ్రీమచ్ఛ్రీపతిపండితేంద్రాన్వయ పయః పారావార సుధాకర శ్రీగిరి భ్రమరాంబా మల్లికార్జున కృపాలబ్ధ కవితాప్రబుద్ధ శ్రీ కాశీనాథ వీరారాధ్య పుత్ర సుకవి మిత్ర వీరదేశిక ప్రణీతంబైన ధర్మగుప్తాభ్యుదయంబను మహాప్రబంధంబునందు బ్రథమాశ్వాసము.

44

309 - నరపింగళి (శకున) శాస్త్రిము

శకున శాస్త్రము. 117 కంద పద్యములలో విరచితమైన యీ గ్రంథము రాజ పద్ధతి, సంధాన పద్ధతి, ప్రయాణ పద్ధతి - ఇత్యాది పద్ధతులుగా విభజింపబడి యున్నది. తెలుగున వెలువడిన శాస్త్రగ్రంథములలో నిది యరుదైన లఘుకృతి.

ప్రారంభము :

కం. కరిముఖుని చరణకమలము
లరుదుగ భజియించి విమలులగు కావ్యులకున్
శరణని బుధ పుంగవులను
సరగునఁ దలంచి కవితఁ జెప్పెద వెలయన్.

....

కం. అంబామాత్య తనూజుఁడ
నంబికావర సుతుఁడ తిప్పనార్యుండన్
కుంభిని ధర్మ వివేకుఁడ
శంభున కతి భక్తుండ మఱియు సూరిస్తుతుడన్.

కం. చెప్పెద 'నర పింగళి' యనఁ
నొప్పగు శకునంబు వివర మొనరఁగ మదిలో
దప్పక చేష్టలు జూచియు
చొప్పరయఁగ వలయు ఫలముఁ జోద్యం బొలయన్.

అంత్యము :

కం. ఈ నరపింగళిశకునము
మానుగ బాటించినట్టి మనుజులకెల్లన్
భూనుత కీర్తులు వొందును
మానవలోకంబునందు మాన్యత గల్గున్.

గద్య :

ఇది మహాదేవభక్తుండైన తిప్పనసిద్ధాంతి ప్రణీతంబగు నరపింగళి శాస్త్రమందు దూత లక్షణము సమాప్తము.

సూచన :— ఇది చెన్నపురివావిళ్ల వారిచే నొకప్పుడు ముద్రితమని కేటలాగులవలన తెలియుచున్నది.

45

7301 - నలచరిత్ర

ద్విపద కావ్యము. ఈ ద్విపదకృతి శ్రీరంగమున నెలకొనియున్న శ్రీరంగనాథస్వామికి అంకితము. ఇందాశ్వాసవిభజనము కన్పట్టదు. కవనశైలి సరళముగా నున్నది.

ప్రారంభము :

శ్రీ రమణీనాథు శ్రీరంగనాథు
భూరికృపాలోలు భువనాలవాలు
ఘనదివ్యమణివక్షు కమలాయతాక్షు
వనరుహాసన సేవ్యు వర్ణితదివ్యు
ధర్మాంబరకఠోరు భక్తమందారు
నిర్మల చారిత్రు నీలాకళత్రు
భానుకోటిప్రకాశు పరమోపదేశు
మౌనిమానసదీపు మహితప్రతాపు
తాపత్రయ విదారు ధర్మస్వరూపు
రూప శతానందు రుద్రాణి వినుతు

అంత్యము :

శ్రీ రంగరాజ యాశ్రితకల్ప భూజ
నీరజదళనేత్ర నిర్మలగాత్ర
హస్తీంద్రసంరక్ష యఖిలాండరక్ష
కౌస్తుభాంచితవక్ష కౌంతేయరక్ష
రంగనాయకిరాజ రాజార్కతేజ
రంగుగా జెలఁగు భారతపురాణమున
బన్నుగా నారణ్యపర్వంబునందు
జెన్ను రంజిల్ల మించిన నలచరిత
వినిన వ్రాసిన జదివిన బేరుకొనిన
శనిపీడ వారల జేరంగనీక
కమనీయ ధర్మార్థ కామంబు గలుగు
కమలాయతాక్షి యీ క (థన్క ?) మంబు
సలలితంబగుచు నాచంద్రతారార్కముగను
వెలసె నీకృతి సభావృద్ధి పెంపొంది.

46

6694 E - పంచాక్షరం

వేదాంతము (వచనము). ఇది శివ పంచాక్షరీమంత్రముయొక్క అర్థమును, తత్త్వమును వివరించు లఘుకృతి. ఎడనెడ ఉపపత్తులుగా నీయబడిన సంస్కృత వాక్యములతో వ్యావహారిక వచనమున నున్నది.

ప్రారంభము :

ఓం నమశ్శివాయ నమో

ఓం నమశ్శివాయ యనే మంత్రం మహామంత్రం.

పంచాక్షరం పరబ్రహ్మం పాపనాశనం. పంచానను చెంత శివలోకం శివనే యనియెడిది. నమశ్శివాయ యనియెడిది. పంచాక్షరీ పరబ్రహ్మమే మొదల పరాశక్తియై శివాయనమనే మంత్రం యెరింగేది.

అంత్యము :

ఆచారలింగాయనె నమో ఓం, గురు లింగాయనమో ఓం, శివలింగాయ నమో ఓం, జంగమ లింగాయ నమో ఓం, ప్రసారలింగాయ నమో ఓం, నాద మీశాన్యముఖం, బిందువు తత్పురుష ముఖం, మకార మఘోరముఖం, అకారం శక్తిసదాఖ్యముఖం, నాదాతీతం పరాశివం, యిట్లా యేక ముఖమైన శివతత్వం పంచాక్షరమని యెరింగేది. యీ పంచాక్షరి గురుపుకృప నెరింగేది. శ్రీ సదా శివాయ నమః, శ్రీ క్లీం నమశ్శివాయ, శ్రీం నమశ్శివాయ, తత్తు తం శివాయ, శ్రీగురుభ్యోనమః.

49

7294 - పరమ భాగవత చరిత్రము

పద్యకావ్యము, ఇందు పరమభాగవతులలో నొకడగు రుక్మాంగదుని చరిత్రము వర్ణింప బడినది. ఈ రాజకవి రచనయైన 'పుండరీక చరిత్రము' అను ప్రబంధమును (తంజావూరు శరభోజీ సరస్వతీ మహల్ లైబ్రరీ డి. నం. 188 తాళపత్ర ప్రతిని) బట్టి ఇతడు ప్రహ్లాద, నారదపరాశరాది పరమ భాగవతులయం దొక్కొక్కరి చరిత్రము నొక్కొక్క యాశ్వాసముగా రచించి, ఆ గ్రంథమునకు "పరమ భాగవత చరిత్ర" మను పేరిడెనని నిశ్చయింపవీలగుచున్నది. ఈ రుక్మాంగద చరిత్రముచివరిగద్యలో 'పరమభాగవత చరిత్రంబను మహా ప్రబంధంబునందు అష్టమాశ్వాసము'. అని పేర్కొనియుండుట యిందుల కాధారము. ఈతని రచన రసవంతమైనది. వేంకటాచల నిలయుడగు శ్రీ వేంకటేశ్వరస్వామికి అంకితము.

ప్రారంభము :

కం. శ్రీ గంధ గంధిత సమ
స్తాగ శిఖా సంవృతాశితాగ నిజగుణో
పాగమ వర పరిమళ శే
షాగమనిలయ! వెంకటాచలనిలయా!

వ. అవధరింపు మిట్లు జనమేజయుం జూచి వైశంపాయనుండిట్లనియె.

అంత్యము :

మాలిని. హత హిత జనదైన్యా! ఆది మధ్యాంత శూన్యా!
వితత సుకృత పద్యా! వేద వేదాంత వేద్యా!
దితి తనయ విరామా! దేవతాసార్వభౌమా!
జిత రవి శతతేజా! సేవకాదిత్యభూజా!

గద్య :

ఇతి శ్రీమదలమేల్మంగానాథ తిరువెంగళనాథ కరుణాకటాక్ష రక్షిత సకల సామ్రాజ్య వైభవ కట్టా హరిదాసరాజ తనూభవ సాహితీభోజ వరదరాజ ప్రణీతంబైన పరమ భాగవత చరిత్రంబను మహాప్రబంధంబునందు అష్టమాశ్వాసము.

55

7252 - బేతాళ పంచవింశతి

కథా కావ్యము. ఇది కథా సరిత్సాగరమునందలి బేతాళుని కథలకు అనువాదముగా తోచును. కవి కాలాదులు మృగ్యములు.

ప్రారంభము :

ఉ. పొందుగ నీళుముందటను బొజ్జ గదల్చుచు నాడుచుండగా
విందులు దిద్దునంచు నరవింద దళాయత నేత్రి గౌరి యా
నందముతోడ బిల్చినను నవ్వుచు తా నెదురేగు పార్వతీ
నందను లోక వంద్యు గణనాథుని గొల్చెద నిష్టసిద్ధికిన్.

అంత్యము :

వ. మెచ్చి యతి సాహస ఔదార్యగుణంబులకు మెచ్చి ఆచంద్రార్కముగా వరంబిచ్చి యనిపిన విక్రమార్కుం డప్పురంబున కరిగె. బేతాళుండు శాపవిముక్తుండై దివంబున కరిగెనంత.

56

7270 - భాగవతము [షష్ఠస్కంధము]

పురాణము. సంస్కృత శ్రీమద్భాగవత పురాణమునందలి ఆఱవ స్కంధమునకు చంపూ పద్ధతిని గావింపబడిన ఆంధ్రీకరణమిది. పూరీక్షేత్రమున వెలసియున్న జగన్నాథస్వామికి అంకిత మొనర్పబడినది.

ప్రారంభము :

శా. శ్రీ నీలాచలనాథు సంచిత దయాసింధున్ జగన్నాయకున్
నానావైభవ సంయుతున్ మునిజనానందాలయున్ సర్వదే
వానీకస్తుత చూడరత్న రుచి దీప్తాంఘ్రిద్వయీ శోభితున్
సూనాస్త్రప్రభవాయుతున్ హరిని సంసేవింతు నెల్లప్పుడున్.

అంత్యము :

మాలిని. జలచరవరరూపా సర్వలోకైక దేహా
కలుష తిమిర సూర్యా .... గా ధుర్యధుర్యా
బలభిద్రలభూతా భవ్య .... భూషా
జలద విమల గాత్రా సత్యభామాకళత్రా !

గద్య :

ఇతి హనుమత్కటాక్ష లబ్ధ వరప్రసాద సహజ సారస్వత చంద్రనామాంకిత విద్వన్మణి (ఈమాత) యష్ట ఘంటావధాన పరమేశ్వర హరిభట్టారక ప్రణీతంబైన భాగవత పురాణంబునందు నరక నిరూపణంబును, అజామీడోపాఖ్యానంబును విష్ణుయమదూత సంవాదంబును ప్రాచేతస జన్మంబును అనుభవ సర్వలక్షణంబును నారాయణ కవచ ప్రభావంబును విశ్వరూపకథయును వృత్రాసుర జన్మంబును దేవాసుర యుద్ధంబును వృత్రాసురవధయు చిత్రకేతూపాఖ్యానంబును పుంసవన ప్రకారంబు నాబరగు కథలుంగల షష్ఠమస్కంధము సంపూర్ణము.

57

7250 - భాగవతము (ఏకాదశ ద్వాదశ స్కంధములు)

పురాణము. సంస్కృత శ్రీమద్భాగవతమునందలి ఏకాదశ ద్వాదశ స్కంధములకు చంపూ రూపమైన అనువాదము. ఇది కవి యిష్టదైవమగు హనుమంతునకు అంకితమొనర్పబడినది.

ప్రారంభము :

శా. శ్రీరాజత్కుచకుంభయుగ్మ నిహత శ్రీగంధ సంవాసితో
దార స్వీయ భుజాంతరాళ విచలద్రత్నప్రభారంజితున్
కారుణ్యైక నివాసు వాసవ పయోనాథాది సంసేవితున్
గారావంబున సన్నుతింతు త్రిజగత్కల్యాణమూర్తిన్ హరిన్.

అంత్యము :

మాలిని. అవహత రిపు వీరా! లంఘితాంభోధి పూరా!!
భువన వినుత కీర్తీ! పుణ్యమార్గ ప్రవర్తీ!!
రవి శత రుచి యుక్తా! రామపాదాబ్జ భక్తా!!
పవన వర కుమారా! పార్థకేతు ప్రచారా!!

గద్య :

ఇది శ్రీ హనుమల్లబ్ధ వర ప్రసాద సకలవిద్యానవద్య సహజ సారస్వత చంద్రనామాంక రామ విద్వన్మణి కుమార హరి భట్టారక ప్రణీతంబైన శ్రీ మహా భాగవతంబను మహాపురాణంబునందు కలియుగరాజ వంశంబులును కలియుగ ధర్మంబులును, చతుర్విధ ప్రళయ లక్షణంబులును, బ్రహ్మ నిరూపణంబును, పరిక్షిన్నిర్వాణంబును, జనమేజయుని సర్పయాగంబును, వేదశాఖాప్రమాణంబును, పురాణలక్షణంబులును, మార్కండేయోపాఖ్యానంబును, విశ్వరూపంబును, సూర్యప్రశంసయు, పురాణ ప్రమాణంబునుం బరగు ద్వాదశ స్కంధం సంపూర్ణమ్.

59

7300 - భక్తజన పారిజాతము

ప్రబంధము. ఈ కావ్యమున గజేంద్రుడు, అహల్య, ప్రహ్లాదుడు, ద్రౌపది మొదలైన భక్తజనులను శ్రీహరి కాపాడిన వృత్తాంతములు కడు మనోజ్ఞముగా వర్ణింపబడి యున్నవి. సార్థక నామధేయమైన ఈ గ్రంథము దశరథ రామున కంకితమైనది.

ప్రారంభము :

శా. శ్రీభూమీ తనుజా తనూలతకు నర్థింబ్రాపుదాపై జగ
త్సౌభాగ్యప్రదమై సలక్షిణ మరుజ్జాత ప్రకాండంబుల
క్ష్మీభవ్యంబునునౌ సమస్తఫలద శ్రీరామ కల్పద్రుమం
బాభోగ స్థితి మీర ధీరజనకీరాధారమౌ గావుతన్.

అంత్యము :

కం. అని పొగడి కృష్ణపాదా
బ్జ నలిన సమగ్ర భక్తి పరవశుఁడగుచున్
మనమున రంజిలి సూతుఁడు
మొనసిన (ఘన) శౌనకాది మునులకు ననియెన్

గద్య :

ఇతి చింతామణీ మంత్రజపలబ్ద చతుష్షష్టికలా కలాపాభిరామ గుంటూరి రామకృష్ణకవి సార్వభౌమ నందన గోపాల విద్వత్కవీంద్ర తనయ వేదాది విద్యామహనీయ మనీషా విశేషాభిరామ రాజగోపాల వాగ్గేయకారాగ్రణి ప్రణీతంబైన భక్తజనపారిజాతంబను మహాప్రబంధంబునందు చతుర్థాశ్వాసము.

61

6805 A - భోజసుతా పరిణయము

శృంగార ప్రబంధము. రుక్మిణీ కల్యాణ కథాత్మకము. ఐదాశ్వాసముల పరిమితి గలదీ. మదనగోపాలస్వామికి అంకితము.

ప్రారంభము :

శా. శ్రీవాణీ కర చామర ద్వయరుచుల్ చెన్నొందు వక్త్రస్ఫుర
ల్లావణ్యాఖ్యపయోబ్ధి వీచికల లీలం జాల రాణింపగా
శైవాంక స్థల భద్ర పీఠ వసతిన్ సౌఖ్యోన్నతిం గాంచు నా
ర్యావామాక్షి యొసంగు మా కతుల విద్యైశ్వర్య సత్కీర్తులన్.

అంత్యము :

పంచచామరము

కనన్మణీ ఘృణి ప్రకాండ కాళియాహి మస్తక
ప్రణుత్త కౢప్త తాళభేద పాటవ ప్రపంచకా
ఘనా ఘన ద్యుతి ప్రకాశ గంధవారణక్రియా
వినోదభృత్తనూ విభాభ విష్ణు దివ్య సౌరభా !

గద్య :

ఇది శ్రీమన్మదన గోపాల శాశ్వతకటాక్ష వీక్షణావాప్త చాతుర్యతర సాహితీవైభవ చక్ర పామాత్య తనూభవ మంగమాంబా గర్భశుక్తి ముక్తాఫల మార్గణ విశ్రాణిత మహాఫల కోవిదనుత భాగధేయ కోటీశ్వర నామధేయ ప్రణీతంబైన భోజసుతాపరిణయంబను మహా ప్రబంధంబునందు సర్వమ్మును పంచమాశ్వాసము.

63

268 - మంకు జీవ శతకము

శతకము. చంపకోత్పల వృత్తములలో రచింపబడిన ఈ తాత్త్విక శతకములో 82 పద్యములు మాత్రమే యున్నవి. 'మంకుజీవమా !' యని మకుటము. ఇందు వేదాంత విషయములతో పాటు నీతులు కూడ ప్రబోధింపబడియున్నవి. కవి శ్రీరామభక్తుడుగా తోచుచున్నాడు.

ప్రారంభము :

ఉ. శ్రీగురుమూర్తినిన్ పరమశేఖరు చిన్మయ చిద్విలాసునిన్
బాగుగ నాత్మయందు కడుభక్తి దలంపుచు జీవబోధయున్
యోగులు సంతసిల్ల గడు యేర్పడ జేసెద వృత్త పద్యముల్
లోగురిలోపలన్ యెరుక లోలత జెందియు మంకు జీవమా !

అంత్యము :

ఉ. దాసుడ నంటి దీనుడను తప్పులు పెక్కులు చేసినాడనో
భాసురకీర్తి నీ విమల భాషల నన్నిపు డాదరించినన్
భూసురవంద్య నిన్ను గని పూజలు చేసెడి వారి పాదముల్
కాచుకయుండు కావుమని కాముక మ్రొక్కుము మంకుజీవమా !

సూచన :— గ్రంథాంతమున కవి నామాంకిత మగు పద్యము లేదు.

64

7013 - మదన సాయకా విలాసము

శృంగార ప్రబంధము. సూర్యవంశీయుడగు ఋతధ్వజుడను రాజు తుంబురుడను గంధర్వుని తనయయైన మదనసాయకను పరిణయమాడిన కథ యిందైదాశ్వాసములలో వర్ణితము. ఈ ప్రబంధము శ్రీశైలమందలి మల్లికార్జునదేవున కంకితము.

ప్రారంభము :

కం. శ్రీ గిరిజా సత్కుచ లి
ప్తాగరు కాశ్మీర చందనాంకిత వక్షో
భాగ ప్రాగల్భ్యుండగు
శ్రీగిరిమల్లేశు నాత్మచింతింతు నొగిన్.

అంత్యము :

గీ. వాలుగన్నుల మూద్కులు వశులు చెక్కు
టద్దములయందు తద్దయు గద్దరింప
వనితలెల్లను మన్మథార్చనకు వేడ్క
విరుగు చూపంగ యరుదెంచి యెలమిగాంచి.

గద్య :

ఇతి శ్రీమద్గురులింగ జంగమ చరణ కరుణాకలిత సదభ్యాసోచిత నవరసాలంకార కవితా ధురంధర ఘనయశోబంధుర గారుత్మతద్యుతిగోత్రపవిత్ర సకల లింగాంగ సంగ స్తవనీయ చదువుల వంశామృతపారావార పూర్ణచంద్రోదయ గురులింగ నన్నమాంబాసుపుత్ర వేంకటాచలమయాన్న పూర్ణాంబికా గర్భశుక్తి ముక్తాఫల సోమలింగాహ్వయ ప్రణీతంబైన మదనసాయకా విలాసంబను శృంగార ప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

65

7265 - మధురవాణీ విలాసము

శృంగార ప్రబంధము. పాంచాలదేశపు రాజగు విక్రమశాలికి కూతురైన మధుర వాణిని కార్తవీర్యార్జునుడు పరిణయమాడిన కథ యిందు వర్ణింపబడినది. ఈ ప్రబంధము తిరుపతియందు వెలసియున్న శ్రీవేంకటేశ్వరస్వామి కంకితము.

ప్రారంభము :

శా. శ్రీ కల్యాణి సురత్నభూషలు తనుం జేర్పం దదాకారితా
నేకశ్రీల వరించు భ్రాంతికయిల న్నీ గోరు భావంబు దా
నాకాంక్షించి నిరంతరాయముగ దత్ప్రాణేశ వక్షస్థలిన్
జేకోనా నలమేల్మారన్ గొలిచెదన్ శ్రీ వేంకటాద్రి ప్రభున్.

అంత్యము :

భుజంగ ప్రయాతము.

భవాజాతిధామా ! భవానీడ్యనామా !
భవాపద్విరామా ! భవత్స్వాభిరామా !
భవార్ధాంగధామా ! భవాభావభూమా !
భవత్కీర్తిసోమా ! భవ్యైకల్యాణధామా !

గద్య :

ఇతి శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాదపాత్రచరిత్రా శ్వలాయన సూత్ర పవిత్ర వీరరాఘవ పౌత్ర వేంకటార్యపుత్ర చిత్ర విచిత్ర కవితాభినీత నానావిధావధాన లాఘవ శ్రీ చింతలపల్లి వీరరాఘవ కవి ప్రణీతంబైన మధురవాణీ విలాసంబను మహాప్రబంధంబునందు పంచమాశ్వాసము.

66

6700 - మార్కండేయోపాఖ్యానము

పద్య కావ్యము. ఇందు మార్కండేయ ముని చరిత్రము వర్ణింపబడినది. ఇది కాశీక్షేత్రమున నెలకొన్న విశాలాక్షీ విశ్వనాథులకు అంకితము. ఇందలి శైలి ప్రాచీనకవులను తలపించుచున్నది.

ప్రారంభము :

కం. ఆనందసారు నిగమా
ధ్యానాతిగు దేహకరుణ తత్త్వాతీతుం
స్వానుభవసాక్షి సంవి
ద్ధ్యానాకృతి శివు భజింతు తత్పదవాచ్యున్.

అంత్యము :

మత్తకోకిల, భానుకోటి సమాంగ శంకర బాల చంద్ర భూషణా
దీన రక్షక వేద వందిత దేవ సంస్తుతి భీషణా
మాన దూర పటీర హీర సమాన వర్ణ సుభూషణా
గాన లోల భవాబ్ధి తారక కంజపాద జితేషణా ।

గద్య :

ఇతి బాలాంబికా వరప్రసాద లబ్ధ సిద్ధ సుధాసార సరళతర పద కవితోభయ భాషా కవితా విచక్షణ విశ్వనాథ పాదారవింద సేవా మకరంద తుందిల భవ సుఖ విరాగీ శివానంద యోగి ప్రణీతంబైన మార్కండేయ చరిత్రంబను మహా ప్రబంధంబునందు సర్వంబును తృతీయాశ్వాసము.

68

6694 F - యోగషడ స్థలం

యోగము (సంస్కృతము). యోగషట్స్థల మనెడు ఈ సంస్కృత రచనలో ఆసన నిర్ణయములు, షట్చక్ర స్థలాది నిర్ణయములు, ప్రాణాయామ లక్షణములు మున్నగునవి దాదాపు డెబ్బది శ్లోకములలో వివరింపబడియున్నవి. ఇది యోగశాస్త్ర విషయములను దెలిపెడు ఏదైన సంస్కృత గ్రంథమందలి భాగము కావచ్చు. రచయిత యెవరో తెలియదు.

ప్రారంభము :

శ్లో॥ ఆసనేభ్యో సమ స్తేభ్యో ద్వయమేతదుదాహృతమ్ ।
ఏకం సిద్ధాసనం ప్రోక్తం ద్వితియ్యం కమలాసనమ్ ॥

అంత్యము :

శ్లో॥ ప్రాణైః నిర్గతే దేహీ చిహ్నాన్యేతాని లక్షయేత్ ।
విణ్మూత్ర శ్లేష్మ దోషాణాం మత్ప్రభావః ప్రజాయతే ॥

72

7239 - రఘువంశము

ప్రబంధము. కాళిదాసుని సంస్కృత రఘువంశకావ్యమున కిది చంపూరూపమగు ఆంధ్రీకరణము. శైలి ప్రౌఢమైనది. కట్టెకోల నరసామాత్యుని ప్రేరణచే శ్రీ మహావిష్ణువున కంకితమీయబడినది.

ప్రారంభము :

శా. శ్రీరామామణిపిన్ బయోధి సుతనున్ శ్రీకంఠ శీర్షస్ఫుర
త్తారాధీశ సహోదరిన్ విడిచి నాథా ! నీవు పేటొక్క యో
షారత్నంబును జెందినాడవని వక్షఃకౌస్తుభోద్యన్నిజా
కారంబారసి యల్ల కౌగిలిడు శ్రీకాంతుండు నన్ బ్రోవుతన్.

అంత్యము :

మత్తకోకిల. శౌరి నందకపాణి విడ్ధ్వజ (?) శార్ఙ్గి చక్రి దరీ హరీ
ధీర కోసల పుత్రికాత్మజ దేవ దాశరథీ సుధీ
సారసాక్ష సురారి శిక్షక సత్కృపార్ద్రి కటాక్ష వీ
క్షారుచీందు గభస్తి వర్ధిత కట్టెకోలకులాంబుధీ !

గద్య :

ఇది శ్రీమదవుడూరి గురువయామాత్య పుత్ర హరితస గోత్ర పవిత్ర చెన్నకృష్ణశాస్త్రి సద్గురువర పాదారవింద వందన సమాసాదిత కవితాభినిర్మాణచాతుర్యధౌరేయ కిచ్చయ నామధేయ ప్రణీతంబైన రఘువంశంబను మహాకావ్యంబునందు దశమాశ్వాసము సంపూర్ణము.

79

7234 - లక్షణదీపిక

లక్షణ గ్రంథము. సర్వలక్షణ సార సంగ్రహముగా పేర్కొనబడిన ఈ యేకాశ్వాస పరిమితమగు 'లక్షణదీపిక' యందు ఛందో వ్యాకరణ కావ్య లక్షణాది విషయములు నిర్వచింపబడి యున్నవి. ఇందు ప్రాచీనాంధ్రగ్రంథముల యందుండి లక్షణములును, లక్ష్యములునుగూడ గైకొన బడి యున్నవి.

ప్రారంభము :

క. శ్రీరామా రమణుండును
మా రమణు (మా రామా ?) రమణు వాగ్రమా హృదయేశున్
గౌరి మురారి పురారి న
ఘారి హృషీకేశు నీశు నజు గొల్తు మదిన్.

క. శ్రీ పూర్తి వెలయ కబ్బము
లేపున రచియించు వారలెల్లను ప్రతిభా
నైపుణ్య మెసగ లక్షణ
దీపిక తగ జూచి కవిత తెలియగ వలయున్.

అంత్యము :

మాలిని. దివిజ గణ శరణ్యా! దీపితానంత పుణ్యా!
ప్రవిమలగుణజాలా! భక్తలోకానుపాలా!
భవ తిమిర దినేశా! భానుకోటి ప్రకాశా!
కువలయ హితకారీ! ఘోరదైత్య ప్రహారీ!

గద్య :

ఇతి శ్రీమదుభయ కవి సమ్మత సర్వలక్షణ సార సంగ్రహంబగు లక్షణదీపిక యను గ్రంథంబునందు పంచాశద్వర్ణోద్భవంబును, అచ్చు హల్లుల సంగతులును, ఓంకార ప్రభావంబును,

శ్రీకారమహిమయు, ప్రయోగ సిద్ధాక్షరంబులు, ప్రయోగ నిషిద్ధాక్షరంబులు .... నవవిధ రగడ భేదంబులును, తదుదాహరణ లక్షణంబులును, చిత్ర కవిత్వ మార్గంబును, యక్షగాన లక్షణంబును, పదలక్షణంబును, సిద్ధసాధ్య సుసిద్ధారి చక్ర లక్షణంబును, తత్ఫల నిర్ణయ మహాకవి ప్రయోగంబులు, ప్రస్తారాది షట్ప్రత్యయంబుల సక్షణంబును, రేఫ శకటరేఫల భేద విచక్షణయు, తల్లక్ష్యంబులుం గలుగునది సర్వంబు నేకాశ్వాసము.

సూచన :— పై గద్యయైన సిమ్మట 'ధూర్తకవి ప్రయోగం' అనే పేరట ఒక సీసమాలిక ఆరు పుటలలో నున్నది.

80

695 - లక్ష్మీసహస్రము - సటీకము

స్తుతి. వేంకటాధ్వరి సంస్కృతములో రచించిన లక్ష్మీసహస్ర మనెడు స్తోత్రమందలి మొదటి పదునాఱు శ్లోకములకు ఇందు ప్రతిపదాంధ్ర టీక వ్రాయబడినది. శ్లోకము, పదవిభాగము, ప్రతిపదార్థము, తాత్పర్యము - ఈ క్రమమిందు కన్పట్టును. అర్థము వ్యావహారిక బాషలో నున్నది.

ప్రారంభము:

శ్లో॥ లక్ష్మీ చరణ రాజీవ లాక్షాలక్షిత వక్షసే।
విశ్వసర్గాది లీలాయ వేంకట బ్రహ్మణేనమః॥ ౧॥

అర్థం :— లక్ష్మీ। శ్రీమహాలక్ష్మీ అమ్మవారియొక్క। చరణ। పాదయుగళంబు అనే టటువంటి। రాజీవ। పద్మముల యందు। అలంకృతంబు అయి ఉన్నటువంటి। లాక్షా। పారాణి చేతను। లక్షిత। అంకితంబుఅయి భక్త జనులచేత సర్వదా చూడంబడుచూ వున్నటువంటి। వక్షసే। విశాలంబగు వక్షస్థలంబు కలిగి నటువంటిన్నీ। విశ్వ। సకల ప్రపంచంబులనున్ను। సర్గాది। సృష్టి చెయ్యడమున్ను। వాటిని పాలించడమున్ను। వాటిని అన్నింటినిన్ని తిరిగీ నశింపచేశి వేయుచూ వుండడమూ మొదలగు వ్యాపారంబులు। లీలాయ। విలాసము కొరకు అయిన క్రీడలుగా కలవాడు అయివున్నట్టి। వేంకట। కలియుగ దోషములను నశింపజేయునట్టి శేషాద్రిశిఖర మందు వేంచేశి వున్నట్టి। బ్రహ్మణే। పరబ్రహ్మస్వరూపమై శ్రీమదలమేలుమంగా। మహాలక్ష్మీ సమేతుండైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కొరకు। నమః। నేను చేయు ఈ నమస్కారంబు అగుగాక అని యర్థము.

అంత్యము :

* శ్లో॥ నాహంజానే నవరసగతీ ర్నార్థమఙ్ణమన్యై
ర్నాలంకారా నచహో గుంభగంభీరిమాణమ్।
స్తోతుం మాత స్తదపి భవతీం త్యక్తలజ్జాయతేఽహం
.... 16

ఓ తల్లీ! శ్రీమహాలక్ష్మిదేవీ! నేను నవరసముల స్వరూపములు, మార్గంబులను యెరుగను. అందరికి తెలిపినవియేగాని, నూతనార్థంబులను యెరుగను. అలంకారంబులను యెరుగను. వాక్యంబుల సమూహంబునందుండు గంభీరార్థములను యెరుగను. అలాగంటివాడను అయివుండి వున్నప్పంటికిన్నీ సిగ్గులేని వాడను అయి నేను యెవరు యేమందురో అను సంశయమును వదలి నిన్నును స్తోత్రము చేసెదనని ప్రయత్నపడుచుంటిని. అహో! అని తాత్పర్యము. అని గ్రహించవలెను.

* ఈ శ్లోకమున మూడు పాదములే కలవు. పదవిభాగ, ప్రతి పదార్థ, తాత్పర్యములు సైతము తదనుగుణముగానే వ్రాయబడి యుండుట విశేషము.

81

7269 - వనవహ్నీ విలాసము

ప్రబంధము. అవంతి దేశాధీశ్వరుడైన విందుడనునతని చెలియలగు మిత్రవింద స్వయంవరమున శ్రీకృష్ణుని వరించిన కథ యిందు వర్ణితము.

ప్రారంభము :

వ. కలువల విందు చందంబునం గ్రొత్త ముత్తియంపు సరంబులు గరంబు మెరయు నురంబును .... ధగధగాయమానంబగు కౌస్తుభ మహారత్నంబునకుం బ్రియంబు సమకట్టం గట్టిన .... మెచ్చులు వచ్చు బచ్చనలుగా నించిన చిత్తరుల ప్రతిమల ప్రతిబింబంబులుంబోలె డాకాలం .... గండ పెండారంబున సాకారంబుగ వ్రాసిన ....
....

అంత్యము :

మ. చిరకాలస్థితిజేయు నప్పురి గృపాసింధుండు వైకుంఠు ....
.... ర దర్పావహ ....
బురు హాక్షీ కుచ కుంకుమాంకము స్వయంభూవాజి మేధా ....
.... ర విస్ఫులింగములు దోడ్తో దాల్చు నోనె ....

గద్య :

ఇది శ్రీమదింద్రేశ్వర వరప్రసాదలబ్ధ కవితాసార నారనామాత్య కుమార సూరిజన విధేయ సూరయ నామధేయ ప్రణీతంబైన వనమాలీ విలాసంబను మహాకావ్యంబునందు తృతీయాశ్వాసము.

సూచన :– ఈ కావ్యము ఇదే కవి రచించిన 'ఉదయనోదయము' తో గలిపి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయము (హైదరాబాదు) వారిచే 1983లో ప్రచురింపబడినది.

చూ :– ఈ వివరణసూచిక పుటలు : 6, 7, 14 & 15.

82

7000 - వసుంధరా పరిణయము

ప్రబంధము. సత్యభామగా జన్మించిన భూదేవికి శ్రీకృష్ణునకు జరిగిన వివాహమిందలి యితివృత్తము. కవి తన తండ్రియగు వేంకటపతిమంత్రి ప్రేరణచే ఈ కావ్యమును మదనగోపాలస్వామికి అంకితము గావించెను.

ప్రారంభము :

శా. శ్రీ నారాయణు సన్నుతించి శివునిం జింతించి వాణీపురం
ధ్రీనాథు న్వినుతించి శ్రీన్ దలచి గౌరింగొల్చి వాగ్దేవతన్
ధ్యానారూఢను జేసి దంతిముఖునిం బ్రార్థించి కవ్యాజ్ఞచే
నానానీరచనా చమత్కృతి ప్రబంధంబు న్నిబంధించెదన్.

అంత్యము :

మాలిని. జలజ చర విలాసా చంద్రికా చంద్రహాసా
జలధికృత నివాసా చారు చాంపేయనాసా
బలభిదరినిరాసా భక్తరక్షాప్రయాసా
అలఘుగుణ వికాసా హారిసౌవర్ణవాసా।

గద్య :

ఇది శ్రీమన్మదనగోపాల వరప్రసాద సమాసాదిత సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్య సర్వంకష చతుర్విధ కవితా బంధుర రచనా ధురంధర సరస నాటకాలంకార సర్వస్వ విజ్ఞాన ధౌరేయ సుజన విధేయ బుధగణస్తోత్ర పాత్ర కాశ్యపగోత్ర పవిత్రాపస్తంబసూత్ర నెల్లూరి రంగయామాత్య పౌత్ర వీర వెంకటపతి మంత్రి పుత్ర వినయగుణ భాస్వర వీరరాఘవ కవీశ్వర ప్రణీతంబైన వసుంధరా పరిణయంబను మహాప్రబంధంబునందు పూర్వభాగంబున చతుర్థాశ్వాసము సంపూర్ణము.

84

6805 B - వాసవదత్తా పరిణయము

శృంగార ప్రబంధము. సుబంధుడను కవి సంస్కృతభాషలో రచించిన 'వాసవదత్త' యను కావ్యమునకు ఆంధ్రీకరణము. పిఠాపుర సంస్థాన ప్రభువగు రావు మాధవరాయనింగారికి అంకితము.

ప్రారంభము :

శా. శ్రీరామానయనోత్పలంబులు విరాజిల్లన్ దరస్మేర దృ
క్తారశ్యస్ఫుట చంద్రికల్ మెఱయ నందంబౌ ప్రసన్నానన
స్ఫారేందుద్యుతి బొల్చు వెన్నుడు జగత్ప్రఖ్యాత చారిత్రునిన్
ధీరస్వాంతుని రావు మాధవ ధరిత్రీకాంతునిన్ బ్రోవుతన్.

అంత్యము :

వ. తదీయ సౌవర్ణ ఛాయాదాయాదంబులై అంబరంబున నిలిచి తన్మహోత్సవ దీక్షాదక్షులై వచ్చి వియచ్చరు లిచ్చమెచ్చి విచ్చలవిడిం గురియించిన కాంచన కుసుమ వర్షంబున డంబు విడంబిం పుచునుండ అప్పుడా విభుండు పురాభ్యంతరంబునం జను నవసరంబున.

గద్య :

ఇది శ్రీ వక్కలంక చంద్రశేఖర మహాకవి పౌత్ర భాస్కర సుకవి పుత్ర విద్వజ్జన విధేయ వీరభద్ర నామధేయ విరచితంబైన వాసవదత్తా పరిణయంబను మహాప్రబంధంబునందు చతుర్థాశ్వాసము.

87

7267 - విక్రమార్కుని కథలు

కథాకావ్యము (ద్విపద). విక్రమార్కుని సింహాసనమునందలి ముప్పది రెండు సాల భంజికలు భోజునకు చెప్పిన కథలు ఇందైదాశ్వాసములలో రచింపబడినవి. కవియగు కొండయ దీనిని దేవయామాత్యుని కుమారుడగు పెద్దయమంత్రి ప్రేరణమున తిరుపతి వేంకటేశ్వరస్వామికి అంకితము గావించెను.

ప్రారంభము :

శ్రీ నిత్యవక్షు నా - శ్రితలోకరక్షు
భాను శశాంకాక్షు - పాదాంతరిక్షు
బ్రహ్మ విద్యా వేద్యు - పరమతత్త్వాద్యు
బ్రహ్మరుద్రా [ధీ] శు - భవరోగవైద్యు
కంసవంశధ్వంసు - కౌస్తుభోత్తంసు
హంసమానస హంసు - నమరప్రకాశు
నుదయాస్త బహులోకు - నురుదయాలోకు
విదిత గుణశ్లోకు - విశద సుశ్లోకు

అంత్యము :

సాలభంజిక భోజ - సంవాదమునకు
అలర ముప్పది రెండు .... విక్రమార్కులు (?)
విన్నవించితి నీకు - వేంకటనాథ !
యున్నతోన్నత మహా - యోగీంద్రనాథ
దేవయ పెద్దన - ధీ జనవర్య
భావంబులోపల - బాయని వేల్ప !

గద్య :

ఇది చెన్న మల్లికార్జున - రేంద్రుని (?) పౌత్ర
సదమల చారిత్ర - సత్కవి మిత్ర
చిట్టయ ప్రభు తిమ్మ - శేఖరు పుత్ర
ఘటిత పదబంధ - కావ్య వైచిత్ర
జయవాక్య హరికల్ప - సద్గుణానల్ప
నయ రోహిణేయ కొం - డయనామధేయ
విరచితంబై మహా - విభవ సౌభాగ్య
కర మహోన్నతి కాది - కారణంబైన
అనఘాత్ముడగు విక్ర - మార్కుని కథల
ననువొంద నిది పంచ - మాశ్వాసమయ్యె.

89

7229 - విష్ణుమాయా విలాసము

ప్రబంధము. ఈ రసవత్ప్రబంధమున విష్ణుమూర్తి మాయా విలాసములు ఐదాశ్వాసములలో వర్ణింప బడినవి. ఈ కృతి బిట్రగుంటయందు వెలసియున్న వేంకటేశ్వరస్వామికి సమర్పింపబడినది. గ్రంథారంభమున బిట్రగుంటను గూర్చి అందు వెలసిన వేంకటేశ్వరస్వామిని గూర్చిన చారిత్రక విశేషములు విపులముగా వివరింపబడియున్నవి.

ప్రారంభము :

ఉ. శ్రీ యలమేలుమంగ నెద జెన్నుగ దాల్చి మహానురక్తిచే
బాయక భక్తలోకముఁ గృపారసవీక్షణ సంప్లుతాత్ములం
జేయుచు బిట్రగుంట నివసించిన వేంకటభర్త నవ్యకా
వ్యాయత వాగ్విలాసమహిమాతిశయంబులఁ బ్రోచుఁగావుతన్.

అంత్యము :

చతుష్కందము. శౌరీ వనరుహలోచన
భూరత వినిహత దితి సుత బుధనుత విష్ణో
ధీరా ఘనవర్ణ హరీ
శ్రీరత కనక వసనధర చిరతర కరుణా ॥

గద్య :

ఇతి శ్రీమద్వేంకటేశ్వరవరలబ్ధ కవిత్వరచనాచమత్కార సుజనభజనాచార భారద్వాజ గోత్రపవిత్ర నరసనామాత్యపుత్ర సకలసుకవిజనసఖ్య వేంకటాఖ్యప్రణీతంబైన విష్ణుమాయా విలాసంబను మహాప్రబంధంబునందు సర్వంబును పంచమాశ్వాసము.

90

7206 - వీరభూపాలీయము

లక్షణ గ్రంథము. ఇది అప్పకవీయమును పోలినది. క్రీ. శ. 18వ శతాబ్ది ప్రారంభ కాలమున మైసూరు ప్రభువుల యొద్ద దళవాయిగా నుండిన కళవె వీరరాజు పేరట రచింపబడినది. "వీరన ఛందస్సు" అనునది దీని నామాంతరము.

ప్రారంభము :

కం. శ్రీరామ చరణ సేవక
కారుణ్యపయోధి యాదిగర్వేశ్వర దు
ర్వార విరోధి విభేదన
ధీరాగ్రణి వీరరాజ ! దినకరరాజా !

అంత్యము :

కాళహస్తి మాహాత్మ్యమునందు —

మ. ప్రణతుల్ జేయుదు కాంచె కుంభజుడు లోపాముద్రతోగూడి ద
క్షిణకైలాసము నంబికాహరకృత శ్రీపాదుకాఖ్యాసమున్
మణి మంత్రౌషధ వాసమున్ భవమహా మాయా విపర్యాసమున్
గణనాతీత నటీ విలాసము సమగ్రశ్రీ సముల్లాసమున్.

93

7289 - వేంకటేశ విన్నపములు

పదములు. తంజావూరు మహారాష్ట్ర ప్రభువగు శహాజీ (క్రీ. శ. 1684 - 1712) చే వేంకటేశ్వరునిపై రచింపబడిన కొన్ని శృంగార పదము లిందు గలవు.

ప్రారంభము :

శుద్ధ వరాళి — అటతాళం

ఇది వింత శృంగారము నీదు నే యిపుడు కంటిరా సామి!
మది నాదు చల్లనాయెను మమతతో యిందు వచ్చి చూపినప్పుడె ॥ పల్లవి ॥

కమనీయమైన మోవిపై కాటుకరేఖల సొగసు
కమల నేత్రంచు నడిగొ కర్పూర వీడెపు రసము జూచి స్వామి ॥ ౧ ॥

కన్నుల నిద్ర నెగడిన యందము గతి యందు తత్తరపాటు చందము
తనయందు చెదరియున్న నందము తగవుకు దెచ్చిన వస్త్రము జూచితి సామి! ॥ ౨ ॥

త్యాగ శింగ పెరుమాళ్ళదేవ బాగుగా శాహేంద్ర వినుతా
భోగము మీరి నీకు అందు వేగమె యిందు వచ్చినదె భాగ్యమాయెను ॥ ౩ ॥

అంత్యము :

సారంగ — ఆదితాళం

కోరినప్పుడె కాంతుని కోమలి నమ్మి తెత్తివే
వారిజ నాభుడైన వర వేంకటేశుని
వాలాయముగా తన విడిదికి తేవాలి ॥ పల్లవి ॥

....
....

చలపట్టి మదనుండు శరమువేయకమున్నె
కలికి చిలుకల పలుకుల కలగక మున్నె
కలయ త్యాగేశు చెలికాని వేంకటేశుని
బలిమిని మును గూర్చిన ప్రామాణిక మెఱిగించి ॥

94

7286 - వేంకటేశ్వర విన్నపాలు

పదములు. ఈ ప్రతి 'వేంకటేశ పదములు' అను పేరుతో తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథాలయములోనున్న తాళపత్ర ప్రతికి పుత్రిక. ఇందలి పదములు వేంకటేశ్వరుని నామధేయములతో ముద్రితములై యున్నందున, శైలిని బట్టియు ఇవి తాళ్లపాక వంశ కవుల రచనలని తోచుచున్నది. ఇవి యన్నియు శృంగార పదములు. ఇవి 6609 A (కా.) ప్రతి యందలి శృంగార కీర్తనలను పోలినవై యున్నవి.

ప్రారంభము :

కేదారగౌళ - త్రిపుట తాళము

వనితరో నేవాని మనసెల్లా కనుటకు - కనుసన్నచేసి రమ్మని యుంటినే
మనసీక మొగమిచ్చి నను జూచి నవ్వి - దాని వెనువెంట బోయె నేమన వచ్చునే ॥పల్లవి॥
ఏమి సేతునే వాని యేమని దూఱుదు భామ - నీ మీఁదన మోహము నిలుపవలనె
తలఁపులోనె వాని తలపకుండెదనంటె - అలుక దీర్చి ముచ్చటలాడినట్లాయెనే
అల్ల వాడు చెలులందఱు వచ్చి మాటల
మరపించితేను వొలఁతి [తను] వెల్ల పులకించెనే యేమె భామ ॥

అంత్యము :

ఆహిరి

అయ్యయో విందు నన్నణకించెనే వీని - కొయ్యతనాలణంచక నా కోపమేల తీరును ?
....
కూరిమి వాడిందు రాగా కొంకక నా వాడి గోళ్ల - జీరలుగా నొడలెల్ల .... [కు] మ్ముచుజేరి
ధీరత వేంకటగిరిదేవుడైనవానికి - నా నేరుపల్లాజూపక నా నెగులేల తీరునే ॥ అయ్యయో ॥

95

6694 C - వేదాంత శాస్త్రము

యోగాభ్యాసమునకు సంబంధించిన అంశము లిందు పట్టికా రూపమున నీయబడినవి.

ప్రారంభము :

వేదాంత శాస్త్రం — షణ్ముఖి ముద్ర — రాజ యోగం
జ్ఞానేంద్రియాలు — భూచరి ముద్ర — తారక యోగం
కర్మేంద్రియాలు — ఖేచరి ముద్ర — అఖిల యోగం
గణపతి ముద్ర — శాంభవి ముద్ర — పంచవింశతి తత్త్వం

సూర్య మండలం — నమశ్శివాయ — శ్లేష్మం
చంద్ర మండలం — సూక్ష్మ పంచాక్షరం — మూత్రం
అగ్ని మండలం — శివాయ నమః — పిత్తం
పంచావస్థలు — శ్రీ పంచాక్షరం — శుక్లం
షడ్లింగాలు — ఓం హ్రీం స్త్రీం హంసం రక్తం.

అంత్యము :

ఈ తత్త్వాలు మకుటాగమం, విజయాగమం, భైరవాగమం మొదలైన ఆగమాలయందు లక్ష గ్రంథములోనున్న ౩౬ వేలు పంచిన ప్రకరణం.

96

6694 D - వేదాంతసారము

వేదాంతము. మంజరీచ్ఛందమున రచింపబడిన ఈ కృతిలో శైవసంబంధి వేదాంత విషయము సంక్షేపముగా చెప్పబడియున్నది.

ప్రారంభము :

శ్రీ శోణనాదాయ — శివకరాంగాయ
పాపవినాశాయ — ఫాలేక్షణాయ
నిశిత త్రిశూలాయ — నీలకంఠాయ
కనకాద్రి రూపాయ — గంగాధరాయ
ఉరులింగ రూపాయ — ఉరగ హరాయ
ఫణితల్ప బాణాయ — భవవిదూరాయ

అంత్యము :

కాన యా శివయోగి — గంన మాత్రమున
పరమ గంగా స్నాన — ఫలము సిద్ధించు
మాటలాడిన యంత — మాయయు బాయు
భోజనానావస్త్ర — భోగంబు లొసగు
మునికుల కోటికి — మోక్షంబు గలుగు
గాన తత్త్వజ్ఞాని — గనుట దుర్లభము.

గద్య :

నప్ప వశిష్టామ — నస్తుని పేర
చతురాను బంధ ని — శ్చయదేవి పేర
మానితాధ్యాత్మీయ — మర్మజ్ఞు పేర
వ్యష్టి సమష్టి త — త్వజ్ఞుని పేర
....
....
వేద శాస్త్రాగమ — వేద్యుని పేర
భూరి శివజ్ఞాన — భూషణు పేర
పరగ నిమ్మాల్యుని — బసవేశు పేర
గురుహ స్తజాతుండు — గురుబసవయ్య
వేదాంతసారంబు — విమల వాక్యముల
మంజరి గావించె — మాన్యులు మెచ్చ
ఇది వింన వ్రాసిన — నెలమిం జదివినను
శివభక్తిసాంమ్రాజ్య — సిద్ధి ప్రాపించు
ననుపమ విభవ భా — గ్యంబులు గలుగు
భక్తి ముక్తింగల్గు — పురహరు కృపనూ.

99

7220 - శివకామ సుందరీ శతకము

శతకము. చిదంబర క్షేత్రమున నెలకొని యున్న శివకామ సుందరిని స్తుతించుచు రచించిన నలువది యేడు వృత్తము లిందు గలవు. చివరన శివభక్తి ప్రభావమును తెల్పెడు ఎనిమిది సంస్కృత శ్లోకము లున్నవి.

ప్రారంభము :

ఉ. శ్రీధర పద్మజేంద్ర సురసేవిత పాద సరోజ మేచకాం
భోధర భాసురాంగి హిమభూధర కన్య రచింతు నీ పయిన్
మాధవు సోదరీ గొనుము మన్ననచే శతవృత్త పద్యముల్
వేధలు బాపి బ్రోవు మరవిందముఖీ! శివకామ సుందరీ!

అంత్యము :

ఉ. కంటి చిదంబరంబు పొడగంటిని మంటప గోపురంబులున్
కంటి ధ్వజంబు నంది శివగంగ పతంజలి వ్యాఘ్రపాదులన్
గంటి సభాపతీశ్వరుని గంటి మదంబ పదాంబుజంబులన్
గంటి శుభంబు లిప్పుడును గంటి గదే శివకామ సుందరీ!

100

7014 - శివరహస్య ఖండము

పురాణము. గద్యపద్య మయము. స్కాంద పురాణాంతర్గతమైన శివరహస్య ఖండమునకు ఆంధ్రీకరణము. ఈ ప్రతిలో శివరహస్య ఖండమునందలి ఆరవకాండమగు దక్షకాండమున

నాలుగాశ్వాసములు కలవు. ఇందు దక్షప్రజాపతియొక్క వృత్తాంతము వివరింపబడినది. ఈ బృహద్గ్రంథము ముకువాగళు ప్రభువునకు అంకితమొనరింపబడినది.

ప్రారంభము :

సీ. మాధవు నన్నును మానసంబులయందు
నురుతర మోహంబు నొందజేసె
యాశ్చర్యమలరగ నన్యోన్యముగ మీకు
కలహంబు కల్పించి గగనమందు
పావక జ్వాలికా పటలాంతరస్థుడై
యెవ్వారు గనుపట్ట నెదుట నతడు
సకల జగత్కర్త సర్వేశు డాదేవుఁ
డెక్కుడై వెలయు మాకిర్వురకును

గీ. నప్పుడా దక్షుడిట్లను నలినజునకు
స్వర్గ రక్షాది కర్తలై జగదధీశు
లగుచు మీరుండ లోక సంహారకుండు
శంభు డేరీతి మీకు నీశ్వరుడు చెపుమ.

అంత్యము :

వసంత తిలకము. సారంగ చర్మధర సన్ముని బృంద చేత
సానంగ వారిధర చారు శశాంకభూషా ।
సారంగ హస్త గిరిజా హృదయాంబుజాత
సారంగశీర్షతటసంగ నదీతరంగా ।

గద్య :

ఇతి శ్రీమత్సకల సుకవిజనానుగ్రహపాత్ర కాశ్యపగోత్ర పవిత్ర కోమూరి యల్లనామాత్య పౌత్ర శంకరామాత్య పుత్ర లక్ష్మాంబికా తనయ వినయవిధేయ బాలసరస్వతీ నామాంక వేంకటాచల కవి ప్రణీతంబైన శ్రీమత్ స్కందంబను మహాపురాణంబున శంకర సంహితను శివరహస్య ఖండంబు నందు చతుర్థాశ్వాసము సంపూర్ణం.

గమనిక : పై గద్య యనంతరము వ్రాయసకాని వక్కణగా ఈ క్రింది సీస పద్యము వ్రాయబడి యున్నది.

సీ. శ్రీపాల కొండవర్నెమఠము (వర్మెమఠము) (?)
బసవయ్యగారికి భక్తి నియ్యగా (?)
కేళనకుర్తియు వాసిగా నప్పడ
పొందూరు లోపల పొందుగాను
శివరహస్యము ఖండ మవనిపై దక్షుని
కథయును లిఖియించి ఘనముగాను
యర్పణ జేసితి హరునకు ప్రీతిగా
............దురితంబులును బాయ పిరియురాగ.

101

7268 - శివలీలా విలాసము

ప్రబంధము. గద్యపద్యమయము. శివుడు దక్షుని పుత్రికయగు సతీదేవిని వివాహ మాడుట, త్రిపురాసుర సంహారము, దక్షాధ్వర ధ్వంసము, పార్వతీ పరిణయము మొదలైన శివలీలలు ఇందలి కథావస్తువు. ఈ కవి గ్రంథారంభమున పేర్కొనిన శివలీలలు ముప్పదియాఱింటిలో ప్రకృతము లభించిన ప్రతియందు పదునొకండు మాత్రమే యున్నవి. ఈ కావ్యము రాజమహేంద్రవరపాలకుడగు అల్లయ వీరభద్రారెడ్డికి సోదరుడైన దొడ్డారెడ్డి కంకితము. ఈ రసవత్కావ్యము శివపారమ్య ప్రతి పాదకమైనదే గాక చారిత్రకముగను అమూల్యమైనకృతి.

ప్రారంభము :

వ. అని సంతసిల్లి యమ్మహీ నాయకుం గృతి నాయకుం గావించి తత్ప్రబంధ రచనా భంగి నంగీకరించితి.

గీ. ఒప్పుగల చోట నొప్పిన నొప్పు మిగుల
తప్పు గల చోట దీర్చిన దప్పు గలుగ
దొప్పు దప్పుగ దప్పును నొప్పుగాగ
గొనక కవులార నా కృతి వినగవలయు.

అంత్యము :

పంచచామరము. స్మరాతిశాయి రూప విభ్రమా యరాగత భ్రమా
వరాస్త్రసుప్రయోగ రాజ .... యపాస్త లాఘవా,
నరా వర ప్రదా జనార్దనా యనమ్రమర్దనా
ధరామర ప్రపోషణాంచితాహమత్వ సంచితా !

గద్య :

ఇది శ్రీమదష్టభాషా కవితా ప్రవీణ నయవిబుధస్తుత్య నిశ్శంక కొమ్మనామాత్య ప్రణీతం బైన శివలీలావిలాసంబునందు ద్వితీయాశ్వాసము.

104

7011 - శూద్రధర్మములు

ధర్మశాస్త్రము. వచనము. వివిధ ధర్మశాస్త్ర గ్రంథముల యందలి శూద్రధర్మములకు సంబంధించిన నాలుగువందల యిరువది యొక్క విషయములను క్రోడీకరించి రచించిన గ్రంథమిది. ఇందనేక ధర్మశాస్త్రవిషయములు సమకూర్పబడి యున్నవి. గ్రంథాదిలో ఏయేధర్మశాస్త్రములనుండి విషయములు స్వీకరింపబడినవో తెలిపెడి 124 గ్రంథముల నామసూచిక యున్నది. తెలుగున వెలసిన ధర్మశాస్త్రగ్రంథములలో నిట్టిది అపూర్వము.

ప్రారంభము :

పాలెపు లక్ష్మణరాజుమంత్రిచే కూర్చబడిన నానావిధ ధర్మశాస్త్రములలో నుండెడి శూద్ర ధర్మములు తీసి యందుల వివరించు చున్నాడు.

శూద్రత్వము బ్రాంహ్మణాదులవలె వివాహమాడిన స్వజాతి స్త్రీ యందు తనకు బుట్టిన వారికే యని గ్రహించ వలెను. యిదిగాక సృష్ట్యాదిని బుట్టిన శూద్రులు మొదలగువారి విశేషమును గురించి –

అంత్యము :

ఇంతేగాక ప్రచ్ఛన్నరూపులై స్వకర్మభ్రష్టులైన క్షత్రియులు, వైశ్యులు, క్వచిత్ గ నున్నారని రామకృష్ణభట్టారకుడు చెప్పినయుటుల యాయన కుమారుడగు కమలాకరభట్టు చెప్పిరి. యింతతో సంకరజాతుల నిరూపణము సమాప్తి చేయడమయినది.

106

7302 - శ్రీకృష్ణవిలాసము

చంపూప్రబంధము. ఇందు శ్రీకృష్ణునిలీలలు వర్ణింపబడియున్నవి. బమ్మెరపోతనయొక్క కవితాప్రభావ మిందు గోచరించు చున్నది. ఈ కావ్యము శ్రీవేంకటేశ్వరున కంకితము.

ప్రారంభము :

శా. శ్రీరమ్యంబగు దివ్యవక్షమున రాజీవాక్షినన్నేలుమం
గారామామణిం గామసీయక భక్తిన్ గారామునందాల్చి భ
క్తారామోన్నతి శేషశైల శిఖరాగ్రానర్ఘ మాణిక్య గే
హారూఢస్థితిం బొల్చు వేంకటనగాధక్ష్యం బ్రశంసించెదన్.

అంత్యము :

దోదకము. భోగిశయాన నభోమణి భానా।
రాగవిహీన విరాగి జనీనా।
నాగభయానక నాశవిధానా।
జాగరతానవసాన విధానా।

గద్య :

ఇతి శ్రీమద్వేంకటేశ్వర శాశ్వత కరుణాకటాక్షవీక్షణసంలబ్ధ లబ్ధవర్ణతాచారిత్ర, సుకవి జనమిత్ర, భాస్వరాశ్వలాయన సూత్రపాత్ర, మహనీయ మౌద్గల్యగోత్ర, చల్లాపల్లి సత్కులపవిత్ర, రంగనామాత్య పుత్ర, సకలజన వినుతచర్య వెంకనార్య ప్రణీతంబైన శ్రీకృష్ణవిలాసంబను మహా ప్రబంధరాజంబునందు సర్వంబును చతుర్థాశ్వాసము సంపూర్ణము.

110

693 - శ్రీమద్రామాయణము - ఉత్తరకాండ

టీక. వచనము. వాల్మీకిరామాయణము (ఉత్తరకాండ) యందలి ప్రథమసర్గలోని కొన్ని శ్లోకముల కింద ప్రతిపదార్థతాత్పర్యములు వ్యావహారిక వచనమున వ్రాయబడినవి. శ్లోకము, టీక, తాత్పర్యము - ఈ క్రమమిందు గన్పట్టును.

ప్రారంభము :

శ్లో॥ ప్రాప్తరాజ్యస్య రామస్య రాక్షసానాం వధేకృతే।
అజగ్ము ఋషయస్సర్వే రాఘవం ప్రతినందితుమ్॥

టీక. ప్రాప్త। పొందబడిన। రాజ్యస్య। రాజ్యముకల। రామస్య। శ్రీరాముల వారికి అనగా రాములవారిచేతను అని తృతీయార్థమందు షష్ఠి। రాక్షసానాం। రాక్షసులయొక్క। వధే। సంహారము। కృతేసతి। చాయబడినది అవుకొనుచుండగా। సర్వే। సకలంబులగుచున్న।

ఋషయః। మహర్షులు అందరున్నూ। రాఘవం। శ్రీసీతాలక్ష్మణ హనూమద్భరత శత్రుఘ్నాది సమేతుండై వేంచేశి వున్నటువంటి। రామచంద్రులవారిని। ప్రతినందితుమ్। ప్రత్యుపకారరూపమగు స్తోత్రము చేతను। ఆనందింపచేయుటకొరకు। అజగ్ముః। శ్రీరామచంద్రులవారి దరిశనము చేయడము కొరకు। వచ్చిన వారలు। అయిరి।

తాత్పర్యము. శ్రీరాములవారు తండ్రిగారిని సత్యప్రతిజ్ఞ కలవార్నిగా చేయుట కొరకు పదునాలుగు యేళ్లున్ను వనవాసమును చేశి పిమ్మట వాలిని చంపి సుగ్రీవపట్టాభిషేక మొనర్చి అనంతరము సేతు నిర్మాణ మొనర్చి విభీషణాభయం బొసంగి రావణాది సకలరాక్షస సంహారం బొనరించి .... శ్రీసీతా సమేతులగు శ్రీరామచంద్రులవారి దరిశనమును చేశి తను తపోవిఘాతకులగు రాక్షససంహారరూప మహోపకారమును చేసినందుకు ప్రతిఫలముగా శ్రీరాముల వారిని స్తోత్రమును చేయుట కొరకు ఋషులందరు రామ సందర్శనార్థులై వచ్చుట.

అంత్యము :

శ్లో॥ కౌశికోఽథ హయగ్రీవో గార్గ్యో గాలవ ఏవ చ।
కణ్వో మేధాతిథేః పుత్రో పూర్వస్యాం దిశి సంస్థితాః॥
....
....
దీక్షితాః ప్రతిహారార్థం జ్వలనార్కసమప్రభాః।
వేద వేదాంగ విదుషాః నానాశాస్త్ర విశారదాః॥

టీక. ఆ మహర్షులు యెవ్వరు అనిన॥ కౌశికః। కౌశిక మహర్షియున్ను। అథ। పిమ్మటను। హయగ్రీవః। శ్రీ హయగ్రీవుండను మహర్షి వర్యుడున్ను। గార్గ్యః। గార్గ్యమహర్షి గర్గ మహర్షి యొక్క పుత్రుడు ఆ మహర్షి యున్ను। గాలవ ఏవచ। గాలవుండు అను మహర్షి శ్రేష్ఠుం డున్ను। కణ్వః। కణ్వుండు అనే మహర్షి యున్ను। మేధాతిథేః। ....
....
సశిష్యాః। శిష్య సమేతులు అయి। పశ్చిమాం దిశం। పరమట దిక్కును। యే। యెవ్వారలు। శ్రితాః। ఆశ్రయించి వుండిరో। తే। ఆ మహర్షు లందరున్ను। ఆగతాః। శ్రీరామచంద్ర సందర్శనార్థమై వచ్చిన వారైరి.

గమనిక :— దీనికి తరువాత మరల మొదటి శ్లోకము, టీక, తాత్పర్యము వ్రాయబడియున్నవి.

111

6694 B - షడ్లింగాల వివరం

వీరశైవ సిద్ధాంతమునకు చెందిన ఆఱు లింగముల వివర మిందు వ్యావహారిక వచనమున రచింపబడి యున్నది.

ప్రారంభము :

ఆచారలింగం - గురులింగం - శివలింగం - జంగమ లింగం - ప్రసాదలింగం - మహా లింగం యిందుకు వివరం॥ ఆచారలింగం ముక్కులో నుండును. గురులింగం జిహ్వాయందు వుండును. శివలింగం నేత్ర మందు వుండును. దురగవ జంగమ లింగం ఆంగమందు వుండును. ప్రసాదలింగం చెవులందు వుండును. మహాలింగం హృదయమందు వుండును.

అంత్యము :

చంద్ర మండలం శిరసు నడుమ కోటి చంద్రాదిత్యుల ప్రభగలిగి అమృతకళలై అగ్ని మండలం మీదను జ్వాలాజ్వలితంగా అమృత బిందువులు వర్షిస్తూ వుండును. యిందు మీద పరాశక్తి వాసమై వుండునూ. శ్రీరస్తు. సదాశివాయనమః॥

114

7224 - హనుమచ్ఛందస్సు

గద్య పద్యాత్మకముగ రచింపబడిన ఛందోగ్రంథమిది. ఇందు యతి ప్రకరణము మాత్రము కలదు.

కం॥ శ్రీకాంతాది ప్రియదా
స్త్రీ కాంత జగత్రయైక సేవిత వినుత వి
ద్యాకాంత దివ్య కావ్య స
దేకాంత నితాంత కాంత లీవుత మాకున్.

అంత్యము :

ఆ॥ వె॥ కదియు హల్లు స్వరముకై వడి కాదులు
బుత్వమునకు నెత్వ మెనయు చోట
కృష్ణుడాజి గంసు గెడపెనం ద్రార్యలు
కూర్మ రూప విమల కోమలాంగి.

ఇరువై యేడు యతులకున్ను లక్షణ లక్ష్యలతో వ్రాసిన యతి ప్రకరణం.

116

7297 - క్షేత్రయ్య పదములు

ఇందు వేర్వేరు ముద్రలలో నున్న 86 శృంగారపదములు కలవు. ఇవి విభిన్న కవులచే రచింపబడినట్లు తోచును. వీటిలో అధిక భాగము క్షేత్రయ్య పదములై యున్నవి.

ప్రారంభము :

బిలహరి — ఆదితాళం

నీ కేల భ్రమ తీరదె కంచివరదుఁడా
నెలఁతపై మేలు నాడె
రాకా యిందరిలో నిరాకరించి యుండఁగా
పిలువనంప లేదా నీ తలపేలె వాఁడు
....
....
ఆటపాటల నుండె యాటలాడు కొన్నట్లు
మూటకె పనిలేదు మువ్వగోపాలు వరదుని కోరినావు
నీకేమటె చంచలచిత్తుడ నను గూడి నాతో నాడిన మాటలా
విలిచె నా వనజాక్షి మీద కొంతవల||

అంత్యము :

రాగం — ? తాళం — ?

బలి యెవండు బటువునను వంశమని యడిగేవు
యిల నచ్చట మునిగ వెన్నియ్య బొయ్యావు
బలిమి హిరణ్యాక్షుపైని దండెత్తావు
చెలిమి ప్రహ్లాదుం డెవరో చేరి బిలిచేవు
....
....
వనిత నీకట్టుచీర వదలింప గలిగితే
అన్నీల వస్త్రాపహారుండనుకొందురే
నిన్ను గూడి యురముపైని నిద్రింప గలిగితే
నను శోభనగిరి నాథు డందురే।

117

7976 - హితోపదేశము - సటీకా

1. Author : బెల్లంకొండ రాఘవాచార్యులు (టీకాకర్త)
2. Size in Cms: 30.5 × 20.5 సెం. మీ.
3. Pages : 951 (ముఖపత్రంతో సహా)
4. Lines : 24
5. Letters : 19
6. Extent : సమ.
7. Condition : బాగున్నది
8. Published Yes or No : అవును.
9. Additional Particulars :

విష్ణుశర్మచే సంస్కృతమున సంగ్రహింపబడిన హితోపదేశ మనెడు కథాకావ్యమునకు ఇందు ప్రతిపదటీక శిష్టవ్యావహారికాంధ్రభాషలో రచింపబడినది. ఈ టీకా రచనకు ముఖ్య ప్రేరకుడు, భాషోద్ధారకుడును, సుగృహీత నామధేయుడునైన సి. పి. బ్రౌన్ దొర.

ఈ టీక క్రీ. శ. 1852 డిసెంబరు 11 వ తేదీ నుండి 1853 జూలై 2 వ తేదీ వరకు గల కాలములో రచింపబడినది. ఈ వ్రాతప్రతి ముఖపత్రమున, గ్రంథాంతమునను ఈ ప్రతిపద టీక, సి. పి. బ్రౌన్ దొరగారి ఆనతి ననుసరించి రచింపబడినట్లు, ఇది టీకా కర్త స్వహస్త లిఖిత మనియు అందే పేర్కొన బడియున్నది. మఱియు ఈ గ్రంథమునకు ఈ వ్రాత ప్రతి యొక్కటే యున్నట్లు ముఖ పత్రమున ఆంగ్లములో వ్రాయబడి యుండుట యింకొక విశేషము. మఱియు ఇది అవశ్యము ముద్రింపదగినదనియు అందే కలదు.

ఇది యన్ని విధముల సత్వరము ప్రచురింపదగిన అమూల్య గ్రంథమై యున్నది.

ఈ నీతి కథా కావ్యమునందలి టీక సామాన్యులకును సుబోధముగా నుండుట యొక విశేషము. ఈ టీకాకర్త యగు బెల్లంకొండ రాఘవాచార్యులు సి. పి. బ్రౌన్‌దొర యాదేశాను సారము దీనిని రచించెను.

ప్రారంభము :

౧ సిద్ధి స్సాధ్యే సతామస్తు ప్రసాదాత్తస్య ధూర్జటేః।
జాహ్నవీ ఫేన లేఖేవ యన్మూర్ధ్ని శశినః కలా॥

టీ. యన్మూర్ధ్ని। యత్। ఏ శివుని యొక్క। మూర్ధ్ని। శిరస్సునందు। శశినః। చంద్రుని యొక్క। కలా। రేఖయైనది। జాహ్నవీ ఫేన లేఖేవ। జాహ్నవీ। గంగయొక్క। ఫేన లేఖేవ। నురుగు చాలు వలెను। స్థితా। ఉన్నదో। తస్య। ఆ। ధూర్జటేః। శివుని యొక్క। ప్రసాదాత్। అనుగ్రహము వలన। సతాం। మంచివారలకు। సాధ్యే। సాధనార్హమైన అభిమతము నందు। అభీష్టము నందనుట। సిద్ధిః। చేకూరటము। అస్తు। ఔగాక। అనగా గంగాధరుడున్ను చంద్రశేఖరు డున్నగు యా శివుని యొక్క దయ చేతను సజ్జనుల కభీష్టలాభమవుగాక యని భావము.

అంత్యము :

ఇతి హితోపదేశే నీతిశాస్త్రే సంధిర్నామ చతుర్థః కథా సంగ్రహ స్సమాప్తః।
సమాప్తోఽయం హితోపదేశః॥

టీ. ఇతి। ఇటని। నీతిశాస్త్రే। రాజన్యాయములను బోధించే శాస్త్రమైన। హితోపదేశే। హిత। ఇష్టమును। ఉపదేశే। తెలియజేసుటచేతను। హితోపదేశమను పేరుగల గ్రంథమునందు। సంధిర్నామ। సంధియనే ప్రసిద్ధిగల। చతుర్థః। నాలగవదగు। కథా సంగ్రహః। కథా। వాక్య ప్రబంధము యొక్క। సంగ్రహః। సంక్షేపము। స్వల్పమనుట। సమాప్తః। ముగిసినది। అయం। ఈ। వెనకజెప్పబడిన మిత్రలాభ సుహృద్భేద విగ్రహ సంధులనే చతుస్తంత్ర విశిష్టమైనదనుట। హితోపదేశః। ఇష్టార్థబోధక మగుట వలన హితోపదేశమను సార్థకనామముగల ఈ గ్రంథము। సమాప్తః। సాంగ మైనది॥

॥*॥ మహారాజశ్రీ సీ. పి. బ్రౌన్దొర వారి శలవు ప్రకారము బెల్లంకొండ రాఘవాచార్యులు హితోపదేశమునకు తెలుగు టీక జేయను ౧౮౫౨ సంవ్వత్సరములో దిసంబరు నెల ౧౧ తారీకు నారంభించి - ౫౩ సంవత్సరములో జూలాయి నెల ౨ తారీకు వరకు సంపూర్ణముగా జేసెను.॥

సూచనలు :

1) ఈ గ్రంథము యొక్క ముఖ పత్రమున సి. పి. బ్రౌనుదొర స్వహస్తముతో అంగ్లమున ఈ క్రింది విధముగా వ్రాసి యున్నాడు.

The Hitopadesa

in Sanscrit

with a Commentary explaining

every word in Telugu

హితోపదేశము సటీకా॥

Written under the directions of

C. P. Brown

Madras - 1852

The text is that of Professor Johnson, printed in 1847. But in some places it has been amended and the interpretation also has been corrected.

This Telugu Commentary deserves publication. This volume is the sole existing one. It is the original volume in the learned author's own hand writing.

2. ఈ వ్రాతప్రతి మొదటి అట్ట లోపలి వైపున బ్రౌన్‌దొరగారిచే పెన్సిలుతో నిట్లు వ్రాయ బడి యున్నది.

After the copy of this is finished, the copy is to be sent to me in England.

The original is to be placed in the College Library.

C. P. Brown
April, 1855

118

7971 - దివ్యప్రబంధకోశము

1. Author
2. Size in Cms. 24.5 × 18 సెం. మీ.
3. Pages : 113
4. Lines : 29
5. Letters : 16
6. Extent : అసమ ('అ' నుండి 'త' వరకు)
7. Condition : బాగున్నది.

8. Published Yes or No: అము.
9. Additional Particulars:

పన్నిద్దరాళ్వారులు తమిళములో గానముచేసిన డివ్యప్రబంధమందలి పాశురములలో గల కఠిన పదములకు, సాంకేతిక పదములకు ఈ కోశములో తెనుగున అర్థము లీయబడినవి. ఈ నిఘంటువు అసమగ్రముగా లభించుట శోచనీయము. 'అ' నుండి 'త' వరకు గల అక్షరముల వరకే ఈ కోశము పరిమితమై యున్నది.

ఈ దివ్యప్రబంధకోశము మిక్కిలి సంక్షిప్తముగా, సంగ్రహధోరణిలో రచింపబడిన నిఘంటువని చెప్పవచ్చును.

ఈ శతాబ్ది ఆరంభవత్సరములలో (1912 లో) 'సంప్రదాయ అకారాది' అను నొక నిఘంటువు ప్రచురింపబడినది. ఇందు సంస్కృత పదమునకు తమిళార్థమును సంతరించుచు, వ్యుత్పత్తి, తదితర విశేషములు ఈయబడి యున్నవి. సకల సాంప్రదాయిక జనోపకారకముగా, శ్రీవైష్ణవ సంప్రదాయ గ్రంథముల కఠినపదార్థప్రకాశకముగా ప్రచురింపబడిన "సంప్రదాయ అకారాది" అనెడి ఈ నిఘంటువు పై దివ్యప్రబంధకోశము కంటె భిన్నముగా నున్నది.

1912 లో ప్రచురింపబడిన 'సంప్రదాయ అకారాది' నిఘంటువు శ్రీవైష్ణవ గ్రంథ ముద్రాపక సభవారిచే కాంచీపురము నందలి శ్రీనివాస ముద్రాక్షరశాలలో శ్రీమాన్ వెంకటాచార్యులు, శ్రీమాన్ తిరువేంకటాచార్యులు అను వారలచే పరిశోధింపబడినది. ఇదియు 'అ' నుండి 'క' వరకు మాత్రమే అసమగ్రముగా లభించు చున్నది.

ప్రారంభము:

అ	—	సర్వేశ్వరుడు
అకత్తనన్	—	అంతరంగుడు
అకప్పట్టాన్	—	లోబడినవాడు
అకడు	—	క్రింది కడుపు, ఇంటి మగడు
అకవాయ్	—	మనస్సు
అకన్నన్	—	వెడల్పు
అకణన్	—	కడుపు

అంత్యము :

తవళం	—	తెలుపు
తళంపు	—	తల్లడపాటు
తళప్పడ	—	చంచలముగాను
తళర్న్ద	—	తల్లడవడుట, ఆపన్నులగుట
తళ్లకై	—	తోయుట
తళత్తి	—	తల్లడపాటు, ఆయాసం, వదలున్నా
తళవు	—	మొల్లపుష్పం
తళరావుడల్	—	ఆర్తిగల శరీరం
తళర	—	బాధ వడుట
తళ్ప్పం / తళ్పదం	—	చల్లదనం, సమృద్ధి

119

7970 - పంచతంత్ర కథలు

1. Author:
2. Size in Cms: 23 × 16.5 సెం. మీ.
3. Pages: 96
4. Lines: 23
5. Letters: 21
6. Extenti: అసమ.
7. Condition: బాగున్నది
8. Published Yes or No: అవును.
9. Additional Particulars:

ఇందు పంచతంత్రమునకు సంబంధించిన 23 కథలు కలవు. ప్రతి కథయందు ఎడనెడ సంస్కృత శ్లోకములు, వాటికి సరళ గ్రాంథికమున కథా వివరణము, ఈ విధముగా ఈ రచన

సాగినది. ఇందలి శైలి గ్రాంథికమైనను శిష్టముగా, సుబోధముగా నుండుట విశేషము. రచయితలు ఎవరో తెలియదు. ఈతడు బహుశః క్రిందటి శతాబ్దమునకు చెందిన ప్రసిద్ధ పండితుడై యుండునని రచనాధోరణిని బట్టి, శైలిని బట్టి తెలియును. ఇది ఇంతవరకు ముద్రితమైనట్లు లేదు.

ప్రారంభము :

పంచతంత్ర కథలు — ప్రారంభము

శ్రీ కైలాస పర్వతంబున నొకానొకనాఁడుఁ బ్రమథ గణంబులు గొల్వ, నంది, భృంగి, కుమార, వినాయకులు బరివేష్టించి యుండ, తుంబురు నారదాది ఋషులం గూడి పార్వతీ సమేతుండై కొలువుండెడు నీశ్వరునిం జూచి పార్వతి యిట్లనియె. "ఓ స్వామీ! నేఁడు మిమ్ము నొక పూర్వోత్తర మడుగ వలయునని తలఁచినాను. అది సావధానుండవై యాలకించి నా కోరిక నెరవేర్చ వలయు" నని దీర్ఘదంత (?) నమస్కారంబు గావించిన ప్రియకాంతను జూచి శివుండత్యంతాదరంబునఁ దనకేలుఁదమ్ముల నెత్తి కౌఁగలించి "ఓ సతీ! నీ యిష్టం బేమి? అడుగుము. దానిని నేను నెరవేర్చెదనని వరం బొసంగిన పరమేశ్వరుం గాంచి పునః ప్రణామంబు లాచరించి "దేవా! లోకోపకారకంబును, నా బాలవృద్ధ జనాహ్లాదకరంబును, ముముక్షుజనాపేక్షణీయంబును, నిహపరసాధనంబును గలుగునట్లు నా కొక కథ చెప్ప వలయు" నని వేడుకొన్న. ....

అంత్యము :

కథ — ౨౩

పుళింద దేశమున మహిళాపురి సమీప వనమందు కమలములు, కలువలు మొదలైన వానిచే శృంగారంబగు నొక కొలను గలదు. ఆ కొలనులోఁ దామరలు వికసించి యుండగా రెండు తుమ్మెదలు వచ్చి యా తామరలోని తేనెలు పుచ్చుకొని మదించి వరిమళమును విడిచిపోలేక యుండగా సాయంకాల మయ్యెను. కమలములు ముకుళించిన నందులోఁ జిక్కి వెళ్లఁ గూడక తమ మనస్సునఁ దామరలు రేఁపటి యుదయంబున వికసించును. ఆ వెనుక వెడలి మన యిచ్ఛ వచ్చినట్లు పోవుదమని యొకటిలో నొకటి మాటలాడుకొనుచుఁ దన భార్యను చూచి మొగ తుమ్మెద యిట్లనియె,

శ్లో॥ అసారం ఖలు సంసారం సారం శ్వశుర మందిరమ్।
హిమాలయే హరశ్శేతే హరిశ్శేతే మహోదధౌ॥

తా॥ సంసారము సారములేనిదైనను శ్వశురగృహము సారముగలది గనుకనే శివుండు హిమవత్పర్వతము నందును, విష్ణువు సముద్రము ....

120

8309 - శివరహస్యఖండము

1. Author: కోడూరి వేంకటాచలకవి
2. Size in Cms: 21 × 17.5 సెం. మీ.
3. Pages: 1580 (28 Note Books)
4. Lines: 17
5. Letters: 23
6. Extent: సమ. (7 కాండములు, 28 ఆశ్వాసములు.)
7. Condition: ప్రాతబడినది.
8. Published Yes or No: ఆరుకాండలు ముద్రితము, ఏడవకాండము అముద్రితము.
9. Additional Particulars:

1. ఈ కవి కోడూరి పుర నివాసి. కాశ్యప గోత్రుడు. ఇతని తాత యెల్లనార్యుడు. తండ్రి శంకరామాత్యుడు. తల్లి లక్ష్మాంబ. అభిరామ వాసుదేవాది కావ్యముల రచించిన యెడవల్లి వేంకటకవి ఈతని విద్యాగురువు. నలయాదవ రాఘవ పాండవీయాది మహాప్రబంధ నిర్మాతయై, శ్లేషకవితా పితామహుండని ప్రఖ్యాతి కెక్కిన గునుగుటూరి వేంకటకృష్ణకవి ఈతని మేనమామ. ఈ కవికి 'బాలసరస్వతి' యను బిరుదము కలదు. ఇతడు దక్షిణదేశీయాంధ్ర వాఙ్మయమునకు చెందినకవి.

2. ఈ కృతి ప్రేరకుడు ముళువాగలు ప్రభువు. ఆ ప్రభుని కిష్టదైవమైన అంబికావల్లభునకు (ఈశ్వరునకు) ఈ బృహద్గ్రంథము అంకితము గావింపబడినది. ముళువాగలు ప్రభువు భైరవకూరిలో నివాసముగా నుండి ఆ ప్రాంతమునకు పాలకుడై యుండుటచే ఈతనిని భైరకూరి ముళువాగలు రాజని యందురు. ఈ రాజు నాస్థానములో నుండినందున ఈ కవి కాలము క్రీ. శ. 1650 - 1700 గా నిర్ణయింపబడినది.

3. స్కాందపురాణములో శంకర సంహిత యందు శివరహస్యఖండమున్నది. దీనిలో ఏడు కాండము లున్నవి. ప్రస్తుత వ్రాత ప్రతిలోని ఆశ్వాస గద్య పద్యముల వివరము ఈ క్రిందివిధముగా నున్నవి.

1.	సంభవ కాండము	.... 5 ఆశ్వాసములు	....	1,453 గద్య పద్యములు.
2.	అసుర కాండము	.... 2 ఆశ్వాసములు	....	431 గద్య పద్యములు.
3.	వీరమాహేంద్ర కాండము....	ఏకాశ్వాసము	....	227 గద్య పద్యములు.
4.	యుద్ధ కాండము	.... 4 ఆశ్వాసములు	....	1,184 గద్య పద్యములు.
5.	దేవ కాండము	.... 2 ఆశ్వాసములు	....	429 గద్య పద్యములు.
6.	దక్ష కాండము	.... 4 ఆశ్వాసములు	....	959 గద్య పద్యములు.
7.	ఉపదేశ కాండము	.... 10 ఆశ్వాసములు	....	2,429 గద్య పద్యములు.
	మొత్తము:	28 ఆశ్వాసములు;		7,112 గద్య పద్యములు.

4. ప్రస్తుత వ్రాతప్రతి - విశేష విషయములు :

ఈ శివరహస్య ఖండమున 7 కాండములు, 28 ఆశ్వాసములు గలవని ముందే పేర్కొన బడినది. ప్రస్తుత వ్రాతప్రతిలో 28 ఆశ్వాసములు, 28 నోటు పుస్తకములలో విడివిడిగా వ్రాయ బడి యున్నవి. ఈ ప్రతి లేఖకునిపేరు తెలియుటలేదు. కాని, లేఖన కాలము మాత్రము వ్రాయబడి యున్నది. ఇది క్రీ. శ. 1909 ఫిబ్రవరి, మార్చి నెలలలో ప్రారంభింపబడి క్రీ. శ. 1912 సెప్టెంబరు 26 వ తేదీ వరకు గల మధ్య కాలమున లిఖింపబడినది.

క్రీ. శ. 1912 - 13 ప్రాంతములలో ఉత్తరమల్లూరు, కలియంపూండి వాస్తవ్యుడగు మే॥ వేంకటసుబ్రహ్మణ్యయ్య అనువారు ఈ మొత్తము వ్రాత ప్రతిని ముద్రణార్థమై పరిశోధించినట్లు ఈ ప్రతి యందు అచ్చటచ్చట గోచరించు సవరణలు సూచనలు, మున్నగువానివలన తెలియు చున్నది. కాని, ఈ పరిష్కరణము ముద్రణ భాగ్యము నందినట్లు కానబడదు.

5. ఈ గ్రంథాలయమునగల ఇతర తాళపత్ర ప్రతుల వివరములు :

i) 7687 (తా.) సంభవకాండము నుండి దేవకాండము వరకు.

ii) R 80 (తా.) సంభవకాండము మాత్రము కలదు.

iii) R 459(తా.) సంభవకాండము నుండి యుద్ధకాండము వరకు.

iv) 7014 (తా.) దక్షకాండము మాత్రము కలదు.

v) 7685 (తా.) దక్ష, ఉపదేశకాండములు మాత్రము కలవు.

vi) 7686 (తా.) దక్ష, ఉపదేశకాండములు మాత్రము కలవు.

vii) R 176 (తా.) ఉపదేశకాండములో మొదటి ఆఠాశ్వాసములు మాత్రము కలవు.

మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయమునందలి ప్రతులు :

i) D 322 (తా.) - సంభవకాండము నుండి దేవకాండము వరకు.

ii) D 323 (తా.) - ఆసుర, వీరమాహేంద్రకాండములు సమగ్రముగను, యుద్ధకాండమున ఒక ఆశ్వాసము మాత్రము ఉపదేశకాండము, ఉపదేశకాండము సమగ్రముగాగలవు.

హైదరాబాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలోని తాళపత్ర ప్రతులు :

i)	శివరహస్యఖండము	— కోడూరి వేంకటాచలకవి	— అసమగ్రం	518
ii)	,,	,,	— ,,	4025
iii)	,,	,,	— సమగ్రం	3973

6. శివరహస్యఖండము ముద్రిత ప్రతుల వివరములు :

1. సంభవకాండము, వీరమాహేంద్ర కాండములు (1 & 3 కాండములు) ఈ రెండు కలిపి క్రీ. శ. 1913 లో శ్రీరామలింగేశ్వర శ్రీశివధర్మవర్ధనీ ముద్రాక్షరశాలలో కొడిమెల రాజలింగారాధ్యుల వారిచే వరంగల్లులో ముద్రింపబడినది.

2. సంభవ, ఆసురకాండములు (1 & 2 కాండములు) శ్రీ శుకశ్యామలా రామలింగేశ్వర గ్రంథమాలా తృతీయ ప్రసూనముగా, నిగమాగమ విశారద ముదిగొండ వీరభద్రేశ్వ రాధ్యులచే (నందిగామ, కృష్ణాజిల్లా) 1933 లో ఆంధ్ర గ్రంథాలయ ప్రెస్సు, (బెజవాడ) యందు ముద్రింపబడినది.

3. వీరమాహేంద్ర, యుద్ధ, దేవకాండములు (3, 4, 5 కాండములు) శ్రీ శుకశ్యామలా రామలింగేశ్వర గ్రంథమాలా ద్వితీయ ప్రసూనముగా ముదిగొండ వీరభద్రేశ్వరారాధ్యులచే 1931 లో ఆంధ్ర గ్రంథాలయ ప్రెస్సు, (బెజవాడ) యందు ముద్రింపబడినది.

4. ఆరవ కాండమగు దక్ష కాండమునకు పురాతన ముద్రిత ప్రతి యొకటి లభించినది. అందు 'ముఖపత్రము' లేనందున తదితర వివరములు తెలియ రాలేదు. పై ముద్రిత

ప్రతులకును, ప్రస్తుత కాగితపు ప్రతికిని ప్రతి ఆశ్వాసమునను పద్య సంఖ్యలో వైవిధ్యము గోచరించుచున్నది. ఇంతవరకు ఉపదేశకాండము మాత్రము ఎవ్వరిచేతను ముద్రింప బడలేదు. దీనిపరిమితి మొత్తము గ్రంథములో మూడవ వంతుగా విస్తరిల్లియున్నది.

సూచన: ఆంధ్రసారస్వత ప్రపంచములో శివరహస్యఖండము ననువదించిన కవీశ్వరులు మరికొందరు గోచరించుచున్నారు. వారిలో -

1. పరకాల నివాసియైన రాపాక వేంకటదాసకవి (క్రీ. శ. 1700)
2. రేవూరి అనంతయజ్వ (క్రీ. శ. 18 వ శతాబ్ది మధ్యభాగము)
3. వంకాయలపాటి వీరభద్రకవి (క్రీ. శ. 18 వ శతాబ్ది)
4. ముదిగొండ బ్రహ్మయలింగారాధ్యుడు (క్రీ. శ. 1750 ప్రాంతము)

ఇందు ముదిగొండవారిది వచన రూపమైన అనువాదము. ఇది సంస్కృతమూలమునకు వివరణాత్మకముగా ఎడనెడ పద్యములతో వచనకావ్య రూపముగా సాగినఅనువాదము. కవి ఈ యనువాదమునకు "తత్త్వప్రకాశిని" యని నామకరణ మొనర్చియున్నాడు. ఈ గ్రంథము రెండు పర్యాయములు ముద్రితమైనట్లు తెలియుచున్నది.

i) క్రీ. శ. 1859 లో అలూరు ఏకామ్రదైవజ్ఞచూడామణి గారి జ్యోతిష్కళానిధి ముద్రాశాల (చెన్నపురి) లో ముద్రితము.

ii) ముఖపత్రము లోపించిన మరొక పురాతన ముద్రిత ప్రతి కూడ లభించుచున్నది.

ప్రారంభము (సంభవకాండము):

శా. శ్రీ కంజాస్యనుమాసతి స్గుణమణి న్జెన్నొందఁ బాణిగ్రహం
బై కల్యాణ వితర్దిక నృవన నేత్రానన్దము న్జేయునా
లోకాధ్యక్షుఁడు మాధవుండు గరుణాలోకంబునన్బ్రోచు సు
శ్లోకున్ శ్రీ ముఖవాగలు ప్రభునిఁ దేజోదైర్యధౌతేయునిన్ ॥ ౧ ॥

మ. ప్రమథుల్గొల్వ వివాహవేళ వదనాబ్జంబెత్త సిగ్గై యురః
కమనీయోజ్జ్వల రత్నహారరుచుల గ్గన్పట్టు నాత్మేశ్వరు
న్గామరొప్ప గ్గని మోదమందు నగరాట్కన్యకదండు నెయ్యంపు రా
ణి మహిన్ శ్రీముఖవాగలు ప్రభుమణి న్నిత్యంబు పాలింపుతన్ ॥ ౨ ॥

శా. కొండ ఘ్ఘూర్ణిల నబ్ధికాయి వణకన్గోల్పోవ నక్రాదులు
స్తుండాగ్రంబునఁ బీర్చియంబునిధుల న్దోద్త్తో నభోమండలి
న్నిండ న్ఫూత్కృతు లొప్పఁ జిమ్మ పితృసాన్నిధ్యంబు నందాడు వే
దండాస్యుండు హరించు విఘ్నములు నాదండన్ప్రసన్నాత్మతన్ ॥ ౩ ॥

అంత్యము (ఉపదేశకాండము) :

వ. ఇవ్విధంబున శ్లోకంబు శ్లోకార్థంబేని యీ పురాణంబు వినిన షడంగ పదక్రమంబులతోడ నాలుగు వేదంబులు సదివిన ఫలంబు కోటిగుణితంబుగ శ్రద్ధావంతుండు పొందు. నూఱశ్వమేధ యజ్ఞంబుల ఫలంబు షోడశ మహాదానంబుల ఫలంబు కోటి గుణితంబై లభించు. నిహలోకంబునఁ బుత్ర మిత్ర కళత్రంబులతోడ సకల భోగంబులు పొంది యంతంబున స్కందసాయుజ్యంబు నొందు; నది గావున నభివృద్ధి కొఱకు నహరహంబు వినఁదగినది యని సూతుండు పలికిన మునివర్యులు విని సంతోషవార్ధిలహరీ నిమగ్నచిత్తులగుచు సూతుని సంభావించి యతని వీడ్కొని విప్రులందఱు నిజాశ్రమ పదంబులు సేరి రెంతయు.

మ. ఖగరాజధ్వజ బాణ బాణ దనుజాగార ప్రతీహార భా
వగత స్వైర విహార హార కటక భ్రాజత్పరిష్కారప
న్నగ వారాబ్ధి నిషంగ సంగ రహితాత్యంతాత్మ నిష్ఠాగరి
ష్ఠగుణధ్యేయ పదాబ్జ యబ్జభవ సంస్తవ్య ప్రభావోదయా ! ౧౫౨

కం. తారాధిప మకుటాంచిత
తారాపథ నిమ్నగావృత ప్రకట జటా
తారాద్రి నికేతన భ
క్తారామవసీవసంత యగజాకాంతా ! ౧౫౩

స్వాగత వృత్తము - రాజరాజసఖ రాజిత భూభృ
ద్రాజ మందిర విరాజిత తేజా!
రాజచూడ వృషరాజ తురంగా!
భ్రాజమాన రతిరాజ విభంగా! ౧౫౪

గద్య - ఇది శ్రీసకల సుకవి జనానుగ్రహపాత్ర కాశ్యపసగోత్ర కోడూరి యెల్లనార్య పౌత్రి శంకరామాత్య లక్ష్మాంబికాతనయ వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి ప్రణీతంబైన శ్రీ స్కాందంబను మహాపురాణంబున శంకర సంహితను శివరహస్యఖండంబునం దుపదేశ కాండము సర్వంబు దశమాశ్వాసము.

గమనిక: గ్రంథాంతమున నీ క్రింది సీసపద్యము కలదు,

సీ. సంభవంబైదు నాశ్వాసముల్సర్వంబు
నాసురకాండ రెం డభినుతింప
నాశ్వాస మొక్కటి యలరు వీర మహేంద్ర
కాండకు మఱి యుద్ధకాండ నాలు
గాశ్వాసములు రెండు నమరును దేవకాం
డకు నాల్గు దక్ష కాండకును దగును
నొనరఁగఁ బదియొప్పు నుపదేశ కాండకు
నిరువది యెనిమిదౌ నివియు నిట్లు.

తే. గీ. సప్తకాండంబులకును నాశ్వాస నిర్ణ
యంబుగాఁగను శివరహస్యాఖ్యఖండ
స్కాందమున నాంధ్రభాషచే సకలసుకవి
నుతుఁడు బాలసరస్వతి కృతి యొనర్చె

121

692 - సదసత్తత్త్వావలోకనప్రకాశిక (తెలుఁగు తాత్పర్య సహితము)

1. Author : శ్రీ మద్వేంకటరంగార్యుడు
2. Size in Cms. 32 × 21 సెం. మీ.
3. Pages : 89
4. Lines : 38
5. Letters : 25
6. Extent : సమ.
7. Condition : ప్రాతబడినది.
8. Published Yes or No : అవును.
9. Additional Particulars :

ఈ ప్రతియందలి మొదటి రెండు పుటలలో లక్ష్మీనారాయణస్తోత్రము (సంస్కృతము) కలదు. ఈ గ్రంధమున విశిష్టాద్వైత మతాచార విషయములు సంస్కృత శ్లోకములలోను, వాటికి వివరణాత్మకముగా తెనుగున శిష్టవ్యావహారిక వచన రూపమునను సప్రమాణముగా ప్రతిపాదింపబడి యున్నవి. రచయిత మూల శ్లోకములను పలువిధములగు ఆకరముల నుండి సేకరించి యిట్లు తెనుగులో వ్యాఖ్యానమును రచించెనని తెలియుచున్నది.

ప్రారంభము :

శ్రీ మద్వేంకటనారాయణదేశికేంద్ర శ్రీ పదలమేలుమంగాంబా తాతపాద గురు చరణారవిందాభ్యాం నమః

సదసత్త్త్వస్వరూప యాథార్థ్యవివేకానుసంధానము

శ్లో॥ శ్రీవాసరమ్యవర యోగి కృపోపలబ్ధ
వేదాంతయుగ్మ మురుకౌశిక వంశజాతమ్।
నారాయణార్య పద పంకజ సక్త చిత్తం
శ్రీ రంగ వర్య మనఘం సతతం భజామి॥

శా॥ శ్రీ మత్కౌశిక వంశవారిధి విధుం శ్రీరంగ వర్యాత్మజం
సంప్రాప్త శ్రుతి శీర్షయుగ్మ మనఘా చ్ఛ్రీరంగ వర్యానుజం।
శ్రీ నారాయణ దేశికేంద్ర విలసత్పద్పద్మ భృంగాధిపం
శ్రీ నారాయణ దేశికేంద్ర మనఘం సేవే నతాభీష్టదమ్॥

శ్లో॥ శ్రీ మద్వేంకట రంగార్య నామ్నా తస్యాగ్ర సూనునా ।
సదసత్త త్త్వ సందర్శం క్రియతే చిత్తశుద్ధయే ॥

శ్లో॥ రజస్తమ సమృద్ధానాం శుద్ధానాం ప్రకృతే ర్బలాత్ ।
చిత్త సంశుద్ధయే భూయో తత్త్వాలోకం సహృద్వరమ్ ॥

శ్లో॥ శ్రీ భూనీలాసమేతాయ శేషపర్యంకశాయినే ।
కావేరీ మధ్యవాసాయ రంగేశాయ నమోనమః ॥

శ్లో॥ సుభద్రా బలదేవాభ్యాం భక్తాభీష్ట ప్రదాయినే ।
నమోనీలాద్రినాథోఽయం జగన్నాథాయ చక్రిణే ॥

హరి ఓం : ————

తెనుగు భాషతో సకల బాలస్త్రీ ప్రభృతుల కందరకు ఆంధ్ర దేశియ్యులకు సుగమముగా జ్ఞాన లాభా వమర్శనమును కోరి వ్రాయుచున్నారము గాన ధర్మార్థ కామమోక్ష పురుషార్థ పరులగు సకల జనులు ఇంద్రియవిషయాయత్త చిత్తులు గాని వారలగుచు నిర్మల హృదయాంతః కరణ సహాయులై సార గ్రహణంబు లభించి యానందించ వేడెదము. అయ్యా! యీప్రపంచమునందు మనుజులమైన మనకు మాత్రమే మనము స్వయముగా సుఖించి సకల భూత జాలంబులను సుఖింపజేయుటకు ఉపయోగకర మైన జ్ఞానవిశేష లాభమును భగవంతుడు దయచేశియున్నాడు. పిమ్మటను ఒక పురుషుడు చెప్పియు న్నాడు. దానివలన దీనియందు వాని మనస్సునందు కలిగివుండెడు మనోవికారముల వలన జనించెడు కొందరి యందు దయయు, మరి కొందరి పట్లను ద్వేషమును, మరికొందరి యెడల రాగమున్ను కలిగి వుండుట లోక సామాన్య ధర్మమై సకల మనుజులకు కలిగి వున్నందున అట్టి సమయంబులందు వచిం చెడు విషయ ధర్మములయున్ను చెప్పెడు వానియొక్క మనస్సును ఆశ్రయించి యుండెడు రాగద్వే షాది దోషములు వాడు రచించిన గ్రంథములో కూడా అంతర్భవించి వుండును.

అంత్యము :

సంధ్యావందన సమయమందు, స్వాధ్యాయమును, పురాణాదులను చదివేటప్పుడు, జపసమయమందు అగ్నిహోత్ర సమారాధన, భగవదారాధన చేశేటప్పుడు, పితృతర్పణమును చేశేటప్పుడున్ను, పితృమాత్రాది శ్రార్ధకర్మల యందున్ను. యజ్ఞములను, దానములను చేయు సమయంబుల యందును, ద్వాదశోర్ధ్వ పుండ్ర ధారణమును చేశి చెయ్యవలెను. శూన్యలలాటముతోగాని, తిలక భస్మ తిర్యక్పుండ్రధారణాదులతోగాని చేయరాదనియును అట్లు చేసిన కర్మలు నిష్ఫలంబులనియును శ్రుతి స్మృత్యాదులు ఘోషింపుచున్నవి.

పట్టిక - 1

ఈ క్రింది వ్రాత ప్రతులు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థ యందు సహాయాంధ్ర పరిశోధకులుగా ఉద్యోగించిన శ్రీమాన్ ఎ. వి. శ్రీనివాసాచార్యులు, ఎ. పి. వెంకటశేషాచార్యులు గారలచే శిథిలప్రాయములైన వ్రాత ప్రతులనుండి ఎత్తి వ్రాయబడినవి. ఇట్లు ఎత్తి వ్రాయబడిన కాగితపు ప్రతిసంఖ్య ప్రక్కన '/T' అను గుర్తుంచబడినది.

ఇవిగాక, జిరాక్స్ చేయబడిన కాగితపు వ్రాతప్రతులుకూడా యిందు పేర్కొనబడి యున్నవి. ఈ జిరాక్స్ ప్రతులు 'XE' అను సంకేతముతో గుర్తింపబడి యుండుటను గమనింపదగును.

క్రమ సంఖ్య	కాగితపు ప్రతి సంఖ్య	గ్రంథము	గ్రంథకర్త	మూల ప్రతి సంఖ్య
1	8268/T	అంకమ్మ దండకము. ఇందులో—		D 1972
	"	అండపిండ బ్రహ్మాండ వివరము		R 509 d
	"	అంతరవేది నరసింహ శతకము		D 1467
	"	అంబా శతకము	బసవన	R 2364
2	XE	అంగద రాయబారము	చిదంబర కవి	667
3	8253/T	అగుమంచి చరిత్రము		R 1599
4	8272/T	అచలాత్మజా పరిణయము	తి. బు. వేంకటాచార్యులు	R 41
5	8250/T	అతికాయ యుద్ధము		D 2922
6	8247/T	అనర్ఘ రాఘవము	బిజ్జల తిమ్మభూపాలుడు	R 629
7	XE	అన్నమాచార్య చరిత్రము	తాళ్లపాక తిరువెంగళనాథుడు	6515
8	8262/T	అలమేలు మంగావిలాసము		D 1386
9	8240/T	అశ్వచికిత్సా యోగములు		R 1190
10	XE	అష్టాంగ హృదయము (నిదాన స్థానము)	చుండి లింగనార్యుడు	6699

క్రమ సంఖ్య	కాగితపు ప్రతి సంఖ్య	గ్రంథము	గ్రంథకర్త	మూల ప్రతి సంఖ్య
11	XE	అష్టాంగ హృదయము (శారీర స్థానము)	చుండి లింగనార్యుడు	6704
12	8270/T	అహల్యా సంక్రందన విలాసము	వేమనారాధ్యుల సంగమేశ్వర కవి	D 385
13	8231/T	ఆదిలక్ష్మీ విలాసము	అక్కినేపల్లి నరసింహకవి	D 389
14	XE	ఆంధ్రప్రయోగరత్నాకరము	గణపవరపు వేంకటకవి	7284
15	8263/T	ఆంధ్ర పాండవగీత	మంత్రవాది వేంకటపతి కుమారుడు	R 326
16	8245/T	ఆనందసుందరీ చాతుర్య లీలావిలాసము	బసవరాజు నాగేంద్ర కవి	D 391
17	8292/T	ఉత్తర నైషధము	సిరిప్రగడ ధర్మపురి (ధర్మన)	R 1409
18	8296/T	ఉషాపరిణయము	దామర్ల అంక భూపాలుడు	7228
19	XE	కవి చింతామణి	వెల్లంకి తాతంభట్టు	7205
20	XE	కటియావుల కాటమరాజు చరిత్రము	గుట్టముకొండ భక్తవత్సలుడు	6702
21	8264/T	కళాధరోపాఖ్యానము	మడియము వేంకటరమణకవి	D 434
22	XE	కాలజ్ఞాన తత్త్వములు		
23	XE	కువలాశ్వ విజయము	బుక్కపట్టణము రాఘవాచార్యుడు	7238

క్రమ సంఖ్య	కాగితపు ప్రతి సంఖ్య	గ్రంథము	గ్రంథకర్త	మూల ప్రతి సంఖ్య
24	XE	కృష్ణాభ్యుదయము	గోటేటి సూరనార్యుడు	6806
25	XE	కేదారోపాఖ్యానము	క్రిష్టిపాటి వెంకయకవి	347
26	8290/T	గోపాలకృష్ణ విలాసము	వేంకట నృసింహకవి	R 1324
27	8295/T	చతుర్వాటికామాహాత్మ్యము	లింగముగుంట రామయామాత్యుడు	D 336
28	XE	చతుర్వాటికామాహాత్మ్యము	లింగమగుంట రామకవి	7240
29	XE	చంద్రరేఖాపరిణయము	చేజెర్ల గురవరాజు	6692
30	XE	చంద్రహాస విలాసము	యాదవామాత్యుడు	7241
31	8251/T	చంద్రికాపరిణయము	ఎలకూచి బాలసరస్వతి	7222
32	XE	చారు చంద్రోదయము	చెన్నమరాజు చెన్నమరాజు	7225
33	8233/T	చికిత్సాసార సంగ్రహము		D 2444
34	XE	చిత్ర కవిత్వ దర్పణము	రావు కొండలరాయకవి	3232
35	8238/T	చొక్కనాథ చరిత్రము	పచ్చకప్పురపు తిరువెంగళకవి	D 1052
36	XE	జగన్మోహినీ విలాసము	కేశవరాజు పట్టాభిరామకవి	6701
37	XE	జానకీ రాఘవము	బేతపూడి కృష్ణయామాత్యుడు	7242
38	XE	తత్త్వసంగ్రహరామాయణము	ఆకుండి వేంకటకవి	7016
39	XE	తత్త్వార్థ దర్పణము	ఆచ్చి రామానుజాచార్యుడు	6956
40	XE	తారకబ్రహ్మరాజీయము	చింతలపూడి ఎల్లనార్యుడు	7253

క్రమ సంఖ్య	కాగితపు ప్రతి సంఖ్య	గ్రంథము	గ్రంథకర్త	మూల ప్రతి సంఖ్య
41	XE	తారకబ్రహ్మరాజీయము	చింతలపూడి ఎల్లనార్యుడు	7207
42	XE	తాళ్లపాక సంకీర్తనలు	తాళ్లపాక అన్నమాచార్యాది కవులు	6609
43	XE	తిరుప్పావు తనియన్	పరాశర భట్టర్ పిళ్లె లోకాచార్యులు	694
44	8283/T	దశకోటి (సంస్కృతమూలం —తెలుగు సంగ్రహానువాదం)	శేషం అణ్ణంగరాచార్యుడు	7975
45	8248/T	దశరథ రాజనందన చరిత్రము	మరింగంటి పింగరాచార్యుడు	R 46
46	8256/T	దాశరథి విలాసము - I	కొత్తపల్లి లచ్చయ	R 99
47	8257/T	దాశరథి విలాసము - II	కొత్తపల్లి లచ్చయ	R 99
48	XE	దివ్యప్రబంధకోశము		7971
49	8239/T	ద్రౌపదీ కల్యాణము	నరసయ్య	D 2996
50	XE	ద్రౌపదీ పరిణయము	తిరుమలరాజు సూరపరాజు	7251
51	8236/T	ధనాభిరామము	నూతనకవి సూరయ	D 534
52	XE	ధర్మగుప్తాభ్యుదయము	కాశీనాథుని వీరదేశికుడు	7260
53	XE	నరపింగళి శకునశాస్త్రము	తిప్పన సిద్ధాంతి	309
54	XE	నలచరిత్ర		7301
55	XE	నృసింహపురాణము	కొటికలపూడి కోదండరామకవి	R 555

క్రమ సంఖ్య	కాగితపు ప్రతి సంఖ్య	గ్రంథము	గ్రంథకర్త	మూల ప్రతి సంఖ్య
56	XE	పరమభాగవత చరిత్రము	కట్టా వరదరాజు	7294
57	XE	పల్నాటి వీర చరిత్రము	శ్రీనాథుడు	7211-A
58	XE	పల్నాటి వీర చరిత్రము	శ్రీనాథుడు	7211-B
59	XE	భాగవతము (షష్ఠస్కంధము)	హరిభట్టారకుడు	7270
60	XE	భాగవతము (11, 12 స్కంధాలు)	హరిభట్టారకుడు	7250
61	8235/T	భానుమతీ పరిణయము	రేటూరి రంగరాజు	D 603
62	XE	భేతాళ పంచవింశతి		7252
63	XE	మంకుజీవ శతకము		268
64	XE	మదనసాయకా విలాసము	చదువుల సోమలింగకవి	7013
65	XE	మధురవాణీ విలాసము	చింతలపల్లి వీరరాఘవకవి	7265
66	XE	మార్కండేయోపాఖ్యానము	శివానందయోగి	6700
67	8241/T	ముకుంద విలాసము (భద్రాపరిణయము)	కాణాదము పెద్దనార్యుడు	R 46
68	8254/T	మోహినీ దండకము		D 786
69	XE	యోగీశ్వర విలాసము	సిద్ధయోగీంద్రుడు	6694
	—	ఇందుతో	"	
		షడ్లింగాల వివరం	"	
		వేదాంత శాస్త్రము	"	

క్రమ సంఖ్య	కాగితపు ప్రతి సంఖ్య	గ్రంథము	గ్రంథకర్త	మూల ప్రతి సంఖ్య
	XE	వేదాంత సారము	అను యితర	
	”	పంచాక్షరం	లఘుకృతులు గలవు	
	”	యోగషడస్థలం		
70	XE	రఘువంశము	అవుదూరి కిచ్చయ	7239
71	8258/T	రాఘవ వాసుదేవీయము	కొత్తపల్లి 'చిత్రకవి' సింగరార్యుడు	D 689
72	8266/T	రాజయోగామృతసారము	తరిగొండ వెంగమాంబ	D 786
73	8246/T	రామకథా సుధార్ణవము - I	తుమురాడ పాపయకవి	R 475
74	8255/T	రామకథా సుధార్ణవము - II	తుమురాడ పాపయకవి	R 475
75	XE	లక్ష్మణ దీపిక	వార్తాకవి రఘునాథయ్య(?)	7234
76	XE	లక్ష్మీసహస్రము - ప్రతిపద ఆంధ్ర టీక.	వేంకటాధ్వరి	695
77	8291/T	వల్లభాభ్యుదయము	భట్ల పెనుమర్తి కోదండ రామ కవి	R 496
78	8260/T	వల్లవీ పల్లవోల్లాసము	మాడభూషి నరసింహాచార్యుడు	R 33
79	8252/T	వామన పురాణము	రాగ భూనాథుడు	7722
80	XE	విక్రమార్కుని కథలు	కొండయ్య	7726

క్రమ సంఖ్య	కాగితపు ప్రతి సంఖ్య	గ్రంథము	గ్రంథకర్త	మూల ప్రతి సంఖ్య
81	8269/T	(అల్లాడ)విజయ భూపతి సింహవిలాసము	సౌందరి	D 786
82	8244/T	విడి పద్యములు		D 744
83	XE	విష్ణుమాయా విలాసము	ఎలగుడిపాటి వెంకటకవి	7229
84	8237/T	వేంకటాచల విహారశతకము		D 1710
85	8232/T	వేంకటేశ శతకము (ఇందులో దాదాపు 45 లఘురచనలు గలవు)	తాళ్లపాక పెద తిరుమలాచార్యుడు	D 132
86	XE	వేంకటేశ్వర విన్నపాలు	తాళ్లపాక కవులు (?)	7286
87	XE	వేదాంతసారము	గురు బసవయ్య	7219
88	8271/T	వైద్యగ్రంథము		6758
89	XE	శంకర విజయము (ఆచార్య విజయము)	ఆలూరి కుప్పనకవి	7226
90	XE	శకుంతలా పరిణయము	రేవణూరి వెంకటార్యుడు	R 520
91	8265/T	శాలిహోత్రీయము (హయలక్షణ విలాసము)		D 2479
92	XE	శివకామ సుందరీ శతకము		7220
93	XE	శివరహస్య ఖండము	కోడూరి వెంకటాచలపతి	7014
94	XE	శివలీలా విలాసము	నిశ్శంక కొమ్మనామాత్యుడు	7268
95	XE	శ్రీకృష్ణ విలాసము	చల్లా (చల్ల?) పల్లి వేంకనార్యుడు	7302

క్రమ సంఖ్య	కాగితపు ప్రతి సంఖ్య	గ్రంథము	గ్రంథకర్త		మూల ప్రతి సంఖ్య
96	8234/T	శ్రీనివాస విలాససేవధి	శేషప్పలూరి వేంకటార్యుడు	R	760
97	XE	శ్రీమద్రామాయణము— (ఉత్తరకాండము) ప్రతిపదటీక.			693
98	8249/T	సకల రక్షణ సారసంగ్రహ చింతామణి	ఉప్పలూరి వెంకటరెడ్డి	R	466
99	XE	సదసత్తత్త్వావలోక ప్రదర్శిని (తెలుగుటీక తాత్పర్యములు)			692
100	8242/T	సర్పపురక్షేత్ర మాహాత్మ్యము	కూచిమంచి తిమ్మకవి	D	369
101	8293/T	సర్వేశ్వర సహస్రము	నిడుదవోలు సుందరం పంతులు	R	1327
102	8267/T	సాత్త్విక బ్రహ్మవిద్యా విలాసము		D	3049
103	8261/T	సిరివాణీ సంవాదము	రామానుజదాసుడు		
104	8243/T	సీతావిజయము	పెనుమళ్ల పాపయామాత్యుడు	R	468
105	8294/T	సుకవి మనోరంజనము	కూచిమంచి వెంకట్రాయకవి	R	1007
106	XE	హనుమచ్ఛందస్సు			7224
107	XE	హితోపదేశము - సటీకా	సంస్కృతమూలం - నారాయణకవి ఆంధ్ర ప్రతిపదటీక - బెల్లంకొండ రాఘవాచార్యులు		7976
108	XE	క్షేత్రయ పదములు	క్షేత్రయ్య		7297

పట్టిక - 2

చిత్తూరు చావడివీధిలో నుండిన కీ॥ శే॥ ఆసూరి శ్రీనివాసాచార్యులుగారి కాగితపు వ్రాతప్రతుల పట్టిక

సూచన :— ఈ వ్రాతప్రతులన్నియు బ్రహ్మర్షి చిరంజీవి అశ్వత్థామ యొక్క తాత్త్వికసంప్రదాయమునకు చెందినవిగా తెలియును. ఈ వ్రాతప్రతులు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థ గ్రంథాలయమునకుచితముగా నొసంగబడినవి.

క్రమ సంఖ్య	గ్రంథము పేరు	సంపుటముల సంఖ్యలు
1	అస్త్రపాఠము	11, 13
2	అశ్వత్థామ పాఠములు	1, కవర్
3	ఆత్మపాఠము	6, 16
4	ఋషుల సంభాషణ	17
5	కడప పత్రిక	—
6	చిల్లర విషయములు	24
7	జీవేశ్వర సంవాదము	26
8	తత్త్వధర్మ సంహిత	21, 1, 2, 3
9	తపోపాఠము	4, 5
10	దృష్టి విద్యలు	15
11	దేశపాఠము	7
12	ధనుర్వేదము	12, 25
13	ధనుర్వేద యాగము	14
14	నోటు పుస్తకము	32
15	పాఠముల పుస్తకములు (*Index*)	29
16	బీజ నిఘంటువు	9
17	బీజ నిరూపణము	18

క్రమ సంఖ్య	గ్రంథము పేరు	సంపుటములసంఖ్యలు
18	బ్రహ్మ విద్యా శిష్యులు	34
19	మంత్ర ప్రయోగ చంద్రిక	19
20	యోగ విద్య	10
21	రోజు పాఠముల పట్టీ	23
22	లేఖలు (*Letters*)	30, 35
23	లోక హితము	22
24	సంభాషణలు	20
25	*Self - Trance (Tamil Book)*	—
26	సృష్టి సూత్ర మంత్రములు	8

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థ ప్రచురణలు

i	సంస్కృతము, తెలుగు, తమిళ తాళపత్రి, కాగితపు ప్రతుల అకారాది సూచిక	1956	15-00
ii	శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ఓరియంటల్ జర్నల్		
	సంపుటం - I	1958	10-00
	సంపుటం - II నుండి vii వరకు ప్రతులులేవు.		
	సంపుటం - viii	1965	10-00
	సంపుటం - ix	1966	10-00
	సంపుటం - x	1967	10-00
	సంపుటం - xi	1968	10-00
	సంపుటం - xii	1969	10-00
	సంపుటం - xiii	1970	10-00
	సంపుటం - xiv	1971	15-00
	సంపుటం - xv	1972	15-00
	సంపుటం - xvi	1973	15-00
	సంపుటం - xvii	1974	15-00
	సంపుటం - xviii	1975	15-00
	సంపుటం - xix	1976	15-00
	సంపుటం - xx	1977	15-00
(సిల్వర్ జూబిలీ నంబర్)	సంపుటాలు xxi - xxii	1978 - 79	
(సిల్వర్ జూబిలీ సప్లిమెంట్	సంపుటం xxiii	1980	
	సంపుటం xxiv	1981	
	సంపుటం xxv	1982	
	సంపుటం xxvi ప్రెస్సులో వున్నది.		

iii ఎస్. వి. యు. ఓరియంటల్ జర్నల్ - టెక్స్ట్స్ అండ్ స్టడీస్

1)	గజగ్రహణ ప్రకారః - నారాయణదీక్షిత సంపా. ఆచార్య ఇ. ఆర్. శ్రీకృష్ణశర్మ	1968	7-50
2)	అపాణినీయ ప్రామాణ్యసాధనమ్ - నారాయణ భట్టపాద సంపా. ఆచార్య ఇ. ఆర్. శ్రీకృష్ణశర్మ	1968	2-25
3)	కమలావిలాసభాణః - నారాయణకవి సంపా. డా॥ కె. యస్. రామమూర్తి	1971	1-50
4)	విజయ విక్రమ వ్యాయోగః - ఆర్యసూర్య సంపా. డా॥ కె. యస్. రామమూర్తి	1972	3-00
5)	గజశిక్ష - నారదముని (ఉమాపత్యాచార్యుని వ్యాఖ్యాతీకతో) సంపా. ఆచార్య ఇ. ఆర్. శ్రీకృష్ణశర్మ	1975	10-00

iv యస్. వి. యూనివర్సిటీ ఓరియంటల్ సీరీస్

1)	కావ్యామృతమ్ - శ్రీవత్సలాంఛన భట్టాచార్య సంపా. డా॥ కె. యస్. రామమూర్తి	1971	9-75
2)	ప్రద్యుమ్నచరిత్రము - ముప్పిరాల సుబ్బరాయకవి సంపా. ఆచార్య డా॥ జె. చెన్నారెడ్డి	1974	18-75
3)	వేదాంతసార చింతామణిః - సీతారామ శాస్త్రి సంపా. డా॥ యం. యస్. నారాయణమూర్తి	1973	6-00
4)	పాదుకాపట్టాభిషేకమ్ - నారాయణకవి సంపా. డా॥ కె. యస్. రామమూర్తి	1973	7.50
5)	కృష్ణవిలాస కావ్యమ్ - పుణ్యకోటి సంపా. డా॥ కె. యస్. రామమూర్తి	1976	35-00
6)	శ్రీమద్భగవద్గీత - (తొలి తెలుగు భావానువాదం) తాళ్లపాక పెదతిరుమలాచార్యులు సంపా. ఆచార్య డా॥ జి. యన్. రెడ్డి.	1978	40-00

7)	గురుశిష్య సంబంధాలు - పూర్వాదర్శాలు ప్రస్తుత పరిస్థితులు దక్షిణామ్నాయ శృంగేరీ శారదాపీఠము శ్రీ శ్రీ మహాసన్నిధానము, శ్రీ సన్నిధానము వారి ఉపన్యాసాలు	1978	3-00
8)	ఋగ్వేదము - ఆనందతీర్థభాష్యము దాని వ్యాఖ్యలపై ఆధారపడిన ప్రథమాంధ్రవివృతి సంపా. డా॥ ఎస్. బి. రఘునాథాచార్యులు	1978	54-00
9)	తిరుప్పాణాళ్వారుల అమలనాదిపిరాన్‌కు వేదాంతదేశికుల మునివాహన భోగమనే వ్యాఖ్య అను. శ్రీ ఎ. వి. శ్రీనివాసాచార్యులు	1979	16-00
10)	బాల భారతమ్ - అగస్త్యపండితః సంపా. డా॥ కె. యస్. రామమూర్తి	1983	
11)	శ్రీమద్భగవద్గీత - అభినవ గుప్తపాదుల గీతార్థసంగ్రహ వ్యాఖ్య సంస్కృతమూలం-సంపా. ఆచార్య డా॥ యస్. శంకరనారాయణన్	1985	60-00
12)	శ్రీమద్భగవద్గీత - అభినవగుప్తపాదుల గీతార్థసంగ్రహ వ్యాఖ్య ఆంగ్లానువాదం-సం॥ ఆచార్య డా॥ ఎస్. శంకరనారాయణన్	1985	84-00
13)	జలక్రీడా విలాసము - తరిగొండ వెంగమాంబ యక్షగాననాటకము పరిష్కర్త: డా॥ కె. జె. కృష్ణమూర్తి	1985	24-00
14)	కపోతవాక్యము - బలభద్రదాసి సంపా. శ్రీ కె. ఆనందన్	1986	
15)	విరోధ వరూధిని - వెల్లాల ఉమామహేశ్వరః సంపా. శ్రీ వి. వెంకటరమణారెడ్డి	1986	
16)	సర్వాంధ్రసారసంగ్రహము - అమలాపురపు సన్న్యాసికవి పరి: డా॥ కె. జె. కృష్ణమూర్తి		

17) శ్రీరంగమాహాత్మ్యము - విజయరంగ చొక్కనాథనాయకుడు
సంపా. శ్రీ యమ్. ప్రభాకరరావు

18) యతిరాజశేఖర వచనములు - ఇల్లిందల పరవస్తు రామానుజాచార్యులు
సంపా. డా॥ కె. జె. కృష్ణమూర్తి

19) తెలుగు కాగితపు వ్రాతప్రతుల వివరణ సూచిక
సంపా. డా॥ కె. జె. కృష్ణమూర్తి, శ్రీ ఎమ్. ప్రభాకరరావు 1988

20) దాసచరితమ్ - శ్రీశైల అసూరి
సంపా. శ్రీ టి. అనంతనారాయణ

21) A Monograph on Hayagriva - the Horse - headed Deity
— Dr. D. Sridhara Babu

22) జయదేవకృత గీతగోవిందమ్ - లక్ష్మణసూరి కృత శ్రుతిరంజనీ వ్యాఖ్య
సంపా. డా॥ కె. యస్. రామమూర్తి

23) A Descriptive Catalogue of
Sanskrit Manuscripts
(Kavya, Alamkara)
Eds. Dr. K. S. Ramamurti
Dr. S. R. Matha